## ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 13 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 256 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎలక్షన్ కోడ్ తోనే స్వేచ్ఛాయుత ఎన్నికలు

**పాలనకు ఎలక్షన్ కోడ్ ఆటంకం అనడం తప్పు**

**కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన**

ఎన్నికల కోడ్‌పై అభ్యంతరం తెలుపుతూ జమిలి ఎన్నికల రాజ్యాంగ సవరణ బిల్లులో చేసిన పలు ప్రతిపాదనలను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తిరస్కరించింది. ఎన్నికల కోడ్ అమలైతేనే స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల

మిగతా1 2లో..

## భార్య భరణానికి అర్హురాలే

కోర్ట్ ఆదేశాలు ధిక్కరించినా అర్హురాలే
భర్తతో కలిసి ఉండకపోయినా ఒకే
సుప్రీం కోర్టు కీలక తీర్పు

భర్తతో కాపురం చేయాలన్న కోర్టు ఆదేశాలను భార్య ధిక్కరించినప్పటికీ, ఆమె భరణాన్ని పొందటానికి అర్హురాలేనని సుప్రీం కోర్టు కీలక తీర్పును

మిగతా 2లో..



## నేటినుంచే మహాకుంభ మేళా

**మహా కుంభమేళాకు సర్వం సిద్ధం**

**ఆధ్యాత్మిక వేడుక ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్**

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సంగమం మహాకుంభ మేళాకు సమయం ఆసన్నమైంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు జరిగే ఆ ఆధ్యాత్మిక వేడుక ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో సోమవారం నుంచి మొదలుకానుంది. భూమండలం మీద అత్యంత భారీగా భక్తులు హాజరయ్యే గొప్ప ఆధ్యాత్మిక వేడుక ఇది. సోమవారం పుష్య పౌర్ణమి రోజు తొలి షాహీ స్నాన్ సందర్భంగా పవిత్ర స్నానాలు ఆచరించేందుకు లక్షలాది మంది ప్రయాగ్‌రాజ్‌కు తరలివస్తున్నారు. గంగ, యమునలతోపాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే త్రివేణీ సంగమంలో సాగే ఈ మహా

మిగతా 12లో..

## రణరంగంగా మారిన భువనగిరి

- భువనగిరి ని అష్టదిగ్బంధనం చేయించిన కాంగ్రెస్
- మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అరెస్ట్
- ఎక్కడికక్కడ బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్
- ఖండించిన మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు,జగదీశ్ రెడ్డి

దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవు

అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యేలు



భువనగిరి,జనవరి 12(ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం పై ఎన్ ఎస్ యు ఐ,యువజన కాంగ్రెస్ నాయకులు ముకుమ్మడిగా దాడి చేసి పోలీసుల సమక్షంలోనే ఫర్నిచర్ ధ్వంసం చేయగా నిరసనగా,ఆదివారం భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, పట్టణం లో ఆదివారం తన పార్టీ కి చెందిన నాయకులతో కార్యకర్తలతో కలిసి నిరసన తెలుపు తుండగా భారీ గా

మిగతా 12లో..

## క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల పరిశీలన

- 21 నుంచి అర్హులైన వారి డేటా ఎంట్రీ
- స్థలం ఉండి, ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత
- హైదరాబాద్‌లో వారికే తొలి ప్రాధాన్యం
- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్




రేషన్ కార్డుల జారీకి సంబంధించిన ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, తెలంగాణలోని అన్ని జిల్లాలోని అధికారులతో సమావేశమైనట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వరకు క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల పరిశీలన జరుగుతుందని చెప్పారు. 21 నుంచి అర్హులైన వారి డేటా ఎంట్రీ చేస్తామన్నారు. 26 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ఉంటుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ఇందిరమ్మ గృహ కల్పన పథకంలో హైదరాబాద్ లో స్థలం ఉండి, ఇల్లు లేని వారికి తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇల్లు లేని వారందరికీ మంజూరు చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉ ందని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి వలస వచ్చిన వారికి కూడా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. వీటి పంపిణీలో ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ న్యాయం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమన్న ఆయన, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తింపజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. అసంపూర్తిగా ఉన్న 2 పడక గదుల ఇళ్లను పూర్తి చేయడానికి గుత్తేదారులతో మాట్లాడతామని తెలిపారు. పూర్తయిన ఇళ్లను లాటరీ వేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్పష్టం చేశారు.

## కేటీఆర్ కు తాను క్లీన్ చిట్ ఇవ్వలేదు

నేనేం మాట్లాడినా సెన్సేషనే అవుతోంది
కార్ రేస్ తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందన్న
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

ఫార్ములా ఈ కార్ రేస్ తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందనే వ్యాఖ్యలకు తాను కట్టుబడి ఉన్నట్లు ఖైరతాబాద్ ఎమ్మెల్యే

మిగతా 12లో..

# గోదావరి జలాల వినియోగం పూర్తి కాలేదు

తక్కువ ఖర్చుతో గోదావరి జలాలను వినియోగించుకోవాలి

మహారాష్ట్రలో ముంపు భూమిని ఇప్పించండి

మహారాష్ట్ర సీఎంతో విద్యాసాగర్ రావు చొరవ తీసుకోవాలి




- విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన భావజాలం లేదు
- దాని వల్లే రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు
- పార్టీతో సంబంధం లేదు
- ఎవరి సలహాలనైనా స్వీకరిస్తా
- "ఉనిక" పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్
- నాడు అద్వానీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారు
- మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు
- విద్యాసాగర్‌రావు స్వీయ చరిత్ర పుస్తకావిష్కరణ

మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు రచించిన "ఉ నిక" పుస్తకావిష్కరణ సభలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్యార్థి దశలో సిద్ధాంతపరమైన భావజాలం లేకపోవడం వల్లే రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయన్నారు. విద్యార్థి జీవితంలో చైతన్యం లేకపోవడం వల్లే ప్రజాజీవితంలోకి వచ్చే వాళ్లు ఏదో ఒక పదవి కావాలని ఆశించి పార్టీలు మారుతున్నారని కామెంట్ చేశారు. అధికార, ప్రతిపక్షాలు కలిస్తేనే ప్రభుత్వమని అన్నారు సీఎం రేవంత్.

మిగతా 12లో..

## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి ఫ్యామిలీకి రూ.5 లక్షలు

**శబరిమల భక్తులకు ఫ్రీ ఇన్సూరెన్స్ స్కీమ్**

**ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు నిర్ణయం**

కేరళలోని శబరిమల ఆలయాన్ని పర్యవేక్షించే ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు యాత్రికుల కోసం ఉచిత ప్రమాద బీమా పథకాన్ని తీసుకొచ్చింది. ఇటీవల జరిగిన వివిధ రోడ్డు ప్రమాదాల్లో దురదృష్టవశాత్తు పలువురు అయ్యప్ప భక్తులు మరణించడం వల్ల



## గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలు

అనర్హుల నుంచే భారీగా దరఖాస్తులు

సొంతిళ్లు ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు

నారాయణపేట జిల్లా ధన్వాడలో ఇందిరమ్మ ఇళ్లను శిక్షణ కలెక్టర్ పరిశీలించారు. ఈ పట్టణంలో మొత్తం 3,043 ఇళ్లు ఉన్నాయి. ఇందులో ఆస్తి పన్ను చెల్లించేవి 2,053 మాత్రమే. అంటే 990 ఇళ్లు పడిపోయినవి లేదా పునాదికే పరిమితమైనవే ఉన్నాయని తెలుస్తుంది. అయితే ఇందిరమ్మ ఇళ్లకు మాత్రం 2486 దరఖాస్తులు వచ్చాయి. అంటే కొందరు సొంతిళ్లు ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేశారని తెలుస్తుంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తుంది. అనర్హులే ఎక్కువగా

మిగతా 12లో..




**గతేడాది నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారిలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. గ్రామాలు, పట్టణాల్లో సొంతిల్లు ఉ న్నప్పటికీ లేవని పలువురు దరఖాస్తులు చేసుకున్నట్లు సర్వేలో బయటపడుతోంది. సర్వేయర్లు కొళ్ల ఇళ్లను మంజూరు చేసేందుకు గత నెల నుంచి దరఖాస్తులు చేసుకున్న వారి దగ్గరకు వెళ్లి పరిశీలించగా సొంతిళ్లు ఉన్నా దరఖాస్తులు చేసుకున్నట్లు గుర్తించారు.**

## మంత్రుల సమక్షంలోనే రచ్చరచ్చ..

ఎమ్మెల్యేలు సంజయ్, కౌశిక్‌రెడ్డిల మధ్య తోపులాట

కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాలపై చర్చ జరుగుతున్న సమయంలో.. ఒక్కసారిగా అలజడి రేగింది.. ఆదివారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ప్రణాళికా సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ కుమార్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడేందుకు లేచిన సమయంలో కౌశిక్ రెడ్డి ఆయనకు అడ్డుతగిలే ప్రయత్నం చేశారు. దీంతో వివాదం మొదలైంది. నువ్వు ఏ పార్టీ అంటూ సంజయ్ కుమార్‌ను ప్రశ్నించారు కౌశిక్ రెడ్డి. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం పెరిగింది. ఇద్దరు ఎమ్మెల్యేలు పరస్పరం నెట్టుకున్నారు. గొడవ ముదరడంతో కౌశిక్ రెడ్డిని పక్కనున్న ఎమ్మెల్యేలు వారించారు. అయితే ఆయన ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. దీంతో పోలీసులు కౌశిక్‌ను సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. కౌశిక్ రెడ్డి తీరును మంత్రి శ్రీధర్‌బాబు

మిగతా 12లో..



## భూముల్లో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా భూభారతి

**ఫిబ్రవరిలో భూభారతి చట్టాన్ని అమలు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**

దేశంలోనే అద్భుతమైన ఆర్వోఆర్ 2025 చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేధావులు, అనుభవజ్ఞులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాల మేరకు భూభారతి తీసుకొచ్చామన్నారు. దీనిలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా

మిగతా 12లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**ఐదుగురు మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. మద్దేడు పోలీసు స్టేషన్ పరిధిలోని బందెపార-కోరన్ జోడ్ అటవీ ప్రాంతంలో జిల్లా రిజర్వు గార్డు దళం, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్త కూంబింగ్ ఆపరేషన్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు తారస పడ్డారు. ఈ క్రమంలో

మిగతా 12లో..

## మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి!

నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు మందా జగన్నం కన్నుమూశారు. గత కొద్దిరోజులు అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. నాలుగు సార్లు నాగర్ కర్నూల్ ఎంపీగా మందా జగన్నాథం ప్రాతినిథ్యం వహించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్

మిగతా 12లో..



# సంపాదకీయం

## ఈ కేసు ఊరికే ముగిసేది కాదు

బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు, బంధువుల పార్టీ అన్నది జగమెరిగిన సత్యం. పార్టీ అంతా కెసిఆర్, కెటిఆర్, కవితల ఆధ్వర్యంలో నడుస్తుంది. పైకి హరీష్ రావు కనిపిస్తున్నా..ఆయనది నిమిత్తమైన పాత్ర. ఆయన గగ్గోలు బ్యాచ్‌లో ఉంటారు. అందుకే కేటీఆర్‌పై కేసు నమోదు కాగానే అడ్డదిడ్డమైన వాదనలు, అరుపులతో గగ్గోలు పెట్టాలని చూశారు. మొత్తంగా గతంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపిలుగా పనిచేసి వారంతా వచ్చి తమ సానూభూతి ప్రకటించి, దారాన్ని తాడులా పేనినట్లుగా ఒక్కటి కావాలనే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో భూకంపం వచ్చిందన్న భ్రమలు కలగించే పరిస్థితి ఉన్నట్లుగా చూపిస్తున్నారు. ఈ క్రమంలో కెసిఆర్ ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావడం లేదు. ఒకవేళ కెటిఆర్ అరెస్ట్ అయితే పార్టీని ఎవరు నడిపిస్తారన్న చర్చ సాగుతోంది. ఎందుకంటే నేరుగా హరీష్ రావు చేతిలో పగ్గాలు పెట్టడం ఆ ఇంటి పెద్దలకు ఇష్ట లేదు. కెటిఆర్ పరోక్షంలో బీఆర్ఎస్ పార్టీని ఎవరు నడిపించాలనే దానిపై కేసీఆర్ కూడా చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రభుత్వం వద్ద ఇప్పటికే అనేక బలమైన సాక్ష్యాధారాలు ఉన్నాయి. ఈ కేసు ఊరికే ముగిసేది కాదు. దర్యాప్తు జరుగుతూ పోతుంటే, మరిన్ని కొత్త విషయాలు బయటకు వచ్చేట్లున్నాయి. ఇలాంటి స్థితి కనిపిస్తున్న సందర్భంలో కేటీఆర్ చాలా అసహనానికి గురవుతున్నారని ఆయన ఎదురుదాడి విమర్శను బట్టి అర్థం చేసుకోవచ్చు. పైసా అవినీతి జరగలేదు..ప్రభుత్వ పరంగా జరగాల్సిన విచారణలో అవినీతి ఎక్కడుందని, ఇంకా గట్టిగా వాదిస్తూ.. లొట్టపీసు కేసు అని పదేపదే చెబుతున్నారు. ఇది ఆయనలోని అసహనాన్ని బయటపెడుతున్నాది. ఆయన లాయర్లు ఇది లొట్టపీసు కేసు కదని చెప్పే ఉంటారు. పదేపదే ఇదే పదం వాడుతూ, సిఎం ర ఏవంత్ రెడ్డిని కూడా అనరాని మాటలతో విమర్శలు చేస్తూ.. తనలోని ఇకపోతే÷–స్టేషన్‌ను బయటపెట్టుకుంటున్నారు. వందిమాగధులు చేరి, ఎంతగా ఎదురుదాడికి పూనుకున్నా ఈ లొట్టపీసు గట్టి కేసు అని మున్ముందు రుజువు కాబోతున్నదనడంలో సందేహం అక్కర్లేదు. కపోతే ఈ లొట్టపీసు కేసులో 'విదేశీ కంపెనీకి పురపాలకశాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయిన కేటీఆర్‌కు తెలియంది కాదు. కెటిఆర్ కూడా మళ్లీ తామే అధికారంలోకి వచ్చేది కనుక ఏమీ కాదన్న ధోరణిలో అతి విశ్వాసంతో ,,,అంతా తాను చూసుకుంటానని ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు భరోసా ఇచ్చి వుంటారు. ప్రజాధనం దుర్వినియోగమవుతుంటే కాపాడలేకపోవడం వాస్తవమే అన్న నిజాన్ని ఈ లొట్టపీసు కేసులో ఏ2గా ఉన్న నాటి పురపాలకశాఖ ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ గుర్తించి వుంటారు. ఎసిబి విచారణలో ఆయన తప్పకుండా నిజాలు చెప్పేవుంటారు. కేబినెట్ ఆమోదం లేకపోవడం, ఆర్థికశాఖ అనుమతి తీసుకోకపోవడం వంటివి కెటిఆర్ మంత్రిగా తెలుసుకోకుండా చేసిన పనులు. అయితే ఏమీ కాదులే ..అంత మనదే రాజ్యం అన్న ధీమాలో కెటిఆర్ ఉండివుంటారు. అంతేనా అంటే ఇక కాబోయే సిఎంను నేనే అని కూడా భావించి ఉంటారు. అందుకే ఈ బరితెగింపు నిర్ణయం తీసుకుని ఉంటారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో ఎక్కువగా డాక్యుమెంట్లు, ఇతర ఆధారాల అనుగుణంగానే విచారణ జరుగుతుంది. ఇలాంటి విషయాలు ఏవైనా అరవింద్ కుమార్ ఎసిబికి అందించివుంటే .. కేటీఆర్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయినట్లేనని భావించాలి. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినతర్వాత ఎలాంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి లేదు. అలాంటిది ఓ విదేశీ కంపెనీకు డబ్బు చెల్లింపులు చేయడం మరీ నేరం. ఇకపోతే ఫార్ములా– ఈ కార్ రేసింగ్ స్కాంలో ప్రాథమిక ఆధారాలున్నట్టు హైకోర్టు స్పష్టం చేయడం బీఆర్ఎస్‌ను వణికిస్తోంది. గత వారం రోజులుగా కేటీఆర్ ప్రదర్శిస్తున్న అసహనం ఆయన తప్పును బయటకు వెల్లడిస్తోంది. తనతోపాటు తన అడ్వకేట్లను అనుమతిస్తేనే విచారణకు హాజరవుతానని మొండికేయడం, విచారణకు రాకుండా వెనక్కి వెళ్లిపోవడం ద్వారా ఆయన తన దురుసుతనాన్ని ప్రదర్శించారు. ఈ కేసు మొదలయినప్పటి నుంచి గమనిస్తే...చట్టాలకు తాము అతీతులమనే అహంభావం ఆయన ప్రవర్తనలో కనిపిస్తున్నది. అంతేకాదు.. ఈ వ్యవహారంలో ఏసీబీ, ఈడీ కేసులు నమోదుచేసిన నాటి నుంచి కేటీఆర్ మీడియా ముందు దురుసుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ కేసు ను ఓ లొట్టపీసు కేసుగా అభివర్ణించారు. ఆయనో లొట్టపీసు ముఖ్యమంత్రి అంటే ఇంకా పలురకాలుగా నోరుపారేసుకుంటూనే ఉన్నారు. ఎసిబి విచారణ నుంచి బయటకు వస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడ వద్దన్నందుకు కూడా నోరుపారేసుకున్న తీరును చూశాం. కేసులకు, జైళ్లకు భయపడేది లేదని అంటూ వీరావేశం ఎత్తుతున్నారు.కానీ, ఆయన హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిరుగుతుండటం చూస్తే.. కేసులో దమ్ముందని, తనకు చుట్టుకుంటోందని గమనించి ఉంటారు. అందుకే కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు బయలుదేరుతూ, ఎసిబి విచారణ నుంచి వచ్చిన తరవాత కూడ మీడియా ముందుకువచ్చి, ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని విచక్షణా రహితంగా దూషించిన తీరు సభ్యసమాజం సిగ్గుతో తలదించు కునేలా చేసింది. కేసును రాజకీయ ప్రేరేపిత కుట్రగా చూపే ప్రయత్నంలో భాగంగా అసభ్యకర వ్యాఖ్యలను, అసంబద్ధ సవాళ్లను చేస్తున్నారు. నిజానికి నిబంధనలు పాటించకుండా పెద్ద మొత్తంలో నిధులు బదిలీ చేయడంతో హెచ్ఎండీఏ ఆదాయపన్ను శాఖకు రూ.8 కోట్లకు పైగా జరిమానా చెల్లించాల్సి వచ్చింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇక కెటిఆర్ స్థానంలో ఎవరుండి పార్టీని నడపాలన్నది వారి ముందున్న సమస్య. బహుశా కవిత ఈ భారన్ని భుజాన వేసుకునే అవకాశం లేకపోలేదు.

## గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలు





మొదటిపేజీ తరువాయి..

దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మూడు మున్సిపాలిటీలు, 11 మండలాల నుంచి మొత్తం 1,48,780 దరఖాస్తులు వచ్చాయి. కానీ ఇక్కడ 1,24,877 కుటుంబాలు, అలాగే 1,38,111 రేషన్ కార్డులు ఉన్నాయి. వీటి కన్నా ఎక్కువ ఇళ్ల కోసం దరఖాస్తులు వచ్చాయి. కుటుంబాలు, రేషన్ కార్డుల వివరాలు పాతవి, ప్రస్తుత కుటుంబాల సంఖ్య, రేషన్ కార్డుల అర్హులను పరిగణలోకి తీసుకుంటే మరికొంత మంది పెరగవచ్చు. సొంత ఇళ్లు ఉన్నావారు కూడా దరఖాస్తు చేసుకున్నట్లు సర్వేయర్లు గుర్తించారు. పలు చోట్ల భవనాల ఫోటోలు తీసేందుకు దరఖాస్తులు నిరాకరించడంతో ఎలాగో సర్దిచెప్పి 3 రకాల ఫోటోలు తీసి వివరాలు నమోదు చేసుకున్నారు. మరికొంత మంది అద్దె ఇళ్లు అని లేదా అన్నదమ్ములకు సంబంధించిందని చెబుతూ ఫోటోలు దిగారు. నర్హులు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకోవడంతో అర్హులు ఆందోళన చెందుతున్నారు. కొందరు అధికార పార్టీ నాయకుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తు విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మొదట ఇల్లు లేనివారికే ప్రాధాన్యం ఇస్తామని చెబుతుండటంలతో వీరికి కొంత ఉపశమనం లభిస్తోంది.

## నేటినుంచే మహాకుంభ మేళా

మొదటిపేజీ తరువాయి..

కుంభమేళా భూమండలంపై జరిగే మహత్తర వేడుక. ఈసారి మహా కుంభమేళాకు 35 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. మహా కుంభమేళాకు రెండు రోజుల ముందు శనివారం రోజు 25 లక్షల మంది పుణ్య స్నానాలు ఆచరించారు. ఆదివారం కూడా లక్షలాది మందితో ఘాట్లన్నీ కిటకిటలాడాయి. మహాకుంభమేళా కోసం ప్రయాగ్ రాజ్‌ను అందంగా తీర్చిదిద్దారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాధువులు, సాధ్వీలు, నాగా సాధువులు, కల్పవాసీలు, భక్తులకు స్వాగతం పలికేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే చాలా మంది ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. 10 వేల ఎకరాల పరిధిలో ఈ ఆధ్యాత్మిక నగరాన్ని ఏర్పాటు చేశారు. యాత్రికులకు ఇబ్బంది లేకుండా 1.6 లక్షల టెంట్లను, 1.5 లక్షల మరుగు దొడ్లను నిర్మించారు. 1,250 కిలోమీటర్ల పైపులైన్లతో 50 వేల నీటి కనెక్షన్లు ఇచ్చారు. 400 కిలోమీటర్ల తాత్కాలిక రోడ్లను, 30 బల్లకట్టు వంతెనలను నిర్మించారు. పారిశుద్ధ్య నిర్వహణకు 15 వేల మంది శానిటేషన్ సిబ్బందిని నియమించారు. వారి పిల్లల కోసం స్మార్ట్ స్కూల్స్ ఏర్పాటు చేశారు. కృత్రిమ మేధ సహా అత్యాధునిక సాంకేతికతలను వినియోగిస్తున్నారు. మహా కుంభమేళా కేవలం మతపరమైన కార్యక్రమం మాత్రమే కాదని ఇది సామాజిక, ఆధ్యాత్మిక ఐక్యతకు ఇది నిదర్శనమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. మహా కుంభ్‌నగర్ ప్రపంచంలోనే అతిపెద్ద తాత్కాలిక నగరంగా నిలుస్తోంది. ఏ సమయంలోనైనా 50 లక్షల నుంచి కోటి మంది వరకు వసతి కల్పించే సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. భక్తుల భద్రతకు యూపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. పటిష్ఠ నిఘా కోసం డ్రోన్లను వినియోగిస్తోంది. ఏఐ సహకారంతో కెమెరాల ద్వారా నిఘాకు చర్యలు చేపట్టింది. 55 పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశారు. 45 వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సామాజిక మాధ్యమాలపై కూడా నిరంతరం నిఘా ఉంచనున్నారు. 56 మంది సైబర్ సెక్యూరిటీ నిపుణులను మోహరించారు. నీటిలో మునిగి నిఘా ఉంచే డ్రోన్లు, కంట్రోల్ సెంటర్‌తో పర్యవేక్షణ వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. 13 అఖాడాలకు చెందిన సాధువులు మహా కుంభమేళాలో పాల్గొననున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న వివిధ కార్యాలయాల గోడలపై దేవతామూర్తుల చిత్రాలను వేశారు. రద్దీ నిర్వహణ కోసం వివిధ క్రాస్‌రోడ్స్, ట్రై జంక్షన్స్ వద్ద బారికేడ్లను ఏర్పాటు చేశారు. ప్రవేశద్వారాల వద్ద భారీ గేట్లను ఏర్పాటు చేశారు. అయోధ్యలో బాలరాముడు కొలువుదీరిన తర్వాత జరుగుతున్న తొలి కుంభమేళా కావడంతో దీనికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. జనవరి 13న పుష్యపౌర్ణమి,



14న మకర సంక్రాంతి, 29న మౌని అమావాస్య, ఫిబ్రవరి 3న వసంత పంచమి, ఫిబ్రవరి 12న మాఘ పౌర్ణమి, 26న మహా శివరాత్రి సందర్భంగా కుంభమేళాకు భారీగా భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. మహా కుంభమేళాకు తరలివచ్చే కోట్ల మంది భక్తుల కోసం రైల్వేశాఖ 3వేల ప్రత్యేక రైళ్లతోపాటు మొత్తంగా 13 వేల రైళ్లను నడుపుతోంది. సుమారు 2 కోట్ల మంది రైళ్ల ద్వారా వచ్చే అవకాశముందని అంచనా వేస్తున్నారు. 9 కీలకమైన రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను ఏర్పాటు చేశారు.

## గోదావరి జలాల వినియోగం పూర్తి కాలేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో లోపాలు ఉంటే ప్రతిపక్షాలు ఎత్తిచూపాలన్నారు. అందుకే విపక్షానికి కూడా ఓ ఫ్లోర్ లీడర్ ఉన్నారని చెప్పారు. కానీ కాలక్రమంలో ఆ స్ఫూర్తిని కోల్పోయామన్నారు. శాసనసభలో అన్ని అంశాలపై చర్చ జరగాలన్నది తమ విధానమని చెప్పారు. అందుకే తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఎప్పుడూ విపక్షాలను సభ నుంచి సస్పెండ్ చేయలేదన్నారు. తమిళనాడులో పార్టీ మధ్య విభేదాలు ఉన్నా.. రాష్ట్రం కోసం అంతా ఒక్కటవుతారన్నారు సీఎం రేవంత్. మనం కూడా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం ఒక్కటిగా పని చేయాలని సూచించారు. కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ నేతలు ఇందుకు సహకరించాలని కోరారు. ఉనిక పుస్తకావిష్కరణకు హాజరై.. ఒకే వేదికపైన పెద్దలందరిని కలవడం ఆనందంగా ఉందన్నారు. విద్యాసాగర్ రావుని తామంతా.. సాగర్ జీ అని పిలుచుకుంటామని సీఎం అన్నారు. ఆదర్శభావాలు ఉన్న వ్యక్తి.. తన స్వీయ చరిత్ర రాసుకోవడం భావి తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. తమిళనాడు, మహారాష్ట్రాలకు ఒకేసారి గవర్నర్ గా బాధ్యతలు నిర్వహించారంటే.. ఆయన సామర్థ్యం ఏంటో ప్రదానీ మోదీ కూడా గుర్తించారన్నారు. తెలంగాణ ఖ్యాతిని పెంచి తాను నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడిన వ్యక్తి విద్యాసాగర్ రావు అని పేర్కొన్నారు. పాలక పక్షం కలిస్తేనే ప్రభుత్వం అని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తాము ప్రతిపక్ష సభ్యులను సభ నుంచి భహిష్కరించలేదని.. గత 13 నెలల కాలంలో ఇదే చూస్తున్నానని సీఎం అన్నారు. విద్యాసాగర్ రావు మొదలు పెట్టిన గోదావరి జలాల వినియోగం ఆలోచన సంపూర్ణంగా పూర్తి కాలేదన్నారు. మహారాష్ట్రలో ముంపునకు గురవుతున్న భూమిని మనకు ఇప్పిస్తే.. తక్కువ ఖర్చుతో గోదావరి జలాలను వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. అందుకు విద్యాసాగర్ రావు అనుభవం మనకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ విషయంలో మహారాష్ట్ర సీఎంతో విద్యాసాగర్ రావు చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్ సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డుతో మాత్రమే కాకుండా రీజనల్ రింగ్ లైన్ గురించి కూడా తాము ప్రధాని మోదీతో చర్చించామన్నారు. ఇక ఆటో మొబైల్ ఇండస్ట్రీని తెలంగాణకు తీసుకురావాలని అనుకుంటున్నామన్నారు. దీంతోపాటు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు అన్నీ వేగవంతం చేయాలని మోదీని కోరినట్లుగా సీఎం పేర్కొన్నారు. పుస్తకావిష్కరణలో సభలో విద్యాసాగర్ రావు ఆసక్తికర ప్రసంగం చేశారు. తాను గవర్నర్ గా వ్యవహరించిన కాలంలో 'ఉనిక' పుస్తకం రాశానని వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ నుంచి గవర్నర్ వరకు తన ప్రస్థానం ఈ పుస్తకంలో పొందుపరిచానని వివరించారు. పాలక పక్షం, విపక్షం రాజకీయాలకు పోకుండా ఎప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని స్పష్టం చేశారు. నేతల్లో సాంస్కృతిక జాతీయ వాదం ఉండాలని అభిలషించారు. నాడు బీజేపీ అగ్రనేత అద్వానీ రథయాత్ర వేళ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారని, అశ్వమేథ యాగం చేస్తున్నారంటూ అద్వానీని మెచ్చుకున్నారని వివరించారు. ఎన్టీఆర్ తన సినిమాల ద్వారా కూడా బీసీ వాదాన్ని సమర్థంగా వినిపించారని కొనియాడారు. ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద బుద్ధ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. అధికార, విపక్షాలు జాతీయ ప్రయోజనాల కోసం అయినా కొన్ని సందర్భాల్లో కలిసిపోవాలని సూచించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఓ ప్రైవేటు బిల్లు పెడితే, విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఆయన మద్దతిచ్చారని, ఆ బిల్లు పాస్ అయిందని విద్యాసాగర్ రావు గుర్తుచేసుకున్నారు.




## మాజీ ఎంపీ మందా జగన్నాథం కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు. పెద్ద కుమార్తె %–% మంద పల్లవి. మెడికల్ కోర్సు %వీ.ూ% ప్రసూతి, గైనకాలజీ (లేడీస్ స్పెషలిస్ట్) లో ప్రభుత్వంలో పని చేస్తున్నారు. పెద్ద కొడుకు మంద శ్రీనాథ్ బీటెక్ (మెకానికల్ ఇంజనీర్) చదివా.రు సోషల్ వర్కర్ గా వున్నారు. చిన్న కొడుకు మంద విశ్వనాథ్ %వీదీదీూ% చదివి తన వృత్తిలో కొనసాగుతున్నారు. తండ్రి మంద పుల్లయ్య, తల్లి మంద సవరమ్మ. తండ్రి పుల్లయ్య నాగార్జున సాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా పనిచేసినారు. తల్లి సవరమ్మ నాగార్జున సాగర్‌లోని హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పనిచేశారు. నాగార్జున సాగర్‌లోని హిల్‌కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో 2వ తరగతి నుంచి 4వ తరగతి వరకు చదివారు. 6 నుంచి 8వ తరగతి వరకు నాగార్జున సాగర్‌లోని హిల్‌కాలనీలోని హైస్కూల్‌లో చదివారు. 9, 10వ తరగతులను వరంగల్ జిల్లా సంగంలోని %గ్రానూ%లో కొనసాగించారు. వికారాబాద్‌లోని జెడ్‌పి హైస్కూల్‌లో %నూజ% పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్ నిజాం కళాశాలలో %ూఖజ% చదివారు. ఆ తర్వాత %వీదీదీూ% కోర్సులో హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీలో చేరారు. తర్వాత ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎంఎస్‌డిఎల్‌ఓ, ఇఎన్‌టి స్పెషలిస్ట్ సర్జన్ కోర్సు చేశారు. సూర్యాపేటలోని సివిల్ హాస్పిటల్‌లో అసిస్టెంట్ సర్జన్‌గా ప్రాక్టీస్ ప్రారంభించారు. 8వ %దీచీ ూూూ%లో పోలీస్ మెడికల్ ఆఫీసర్‌గా పనిచేశారు. సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో, హైదరాబాద్‌లోని ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఈఎన్‌టీ సర్జన్‌గా పనిచేశారు. పాఠశాలలో చదువుతున్న రోజుల్లో ప్రతిరోజూ సాయంత్రం క్లబ్ హిల్ కాలనీలో టెన్నిస్ బాల్ పికప్ బాయ్‌గా పనిచేశారు మంద జగన్నాథం. పేద కుటుంబానికి చెందిన జగన్నాథం పాఠశాల ఖర్చులకు వేసవి సెలవుల్లో నాగార్జున సాగర్ డ్యామ్‌లోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో వాటర్ బాయ్‌గా పనిచేశారు. కొన్నిసార్లు వేసవి సెలవుల్లో రోజుకు 0.50 పైసల స్వల్ప రోజువారీ కూలీకి నాగార్జున సాగర్ నిర్మాణ స్థలంలో కూలీగా పని చేశారు. కానీ చదువులకు, తరగతిలో ర్యాంకింగ్‌లకు ఆటంకం కలిగించలేదు మంద జగన్నాథం. తరగతిలో ఎల్లప్పుడూ టాప్ స్కోరర్‌గా నిలిచారు.

1996లో నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీలో చేరిన మంద జగన్నాథం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ (లోక్‌సభ) సభ్యునిగా పోటీ చేసి తొలిసారిగా ఎన్నికయ్యారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి వరుసగా 4 సార్లు ఎంపీగా (లోక్‌సభ) ఎన్నికయ్యారు. 1996 %–% 11వ లోక్‌సభకు (టిడిపి) ఎన్నికయ్యారు. 1999 %–% 13వ లోక్‌సభకు తిరిగి ఎన్నికయ్యారు (2వ పర్యాయం) (%ఃణూ) 2004 –% 14వ లోక్‌సభకు (3వసారి) తిరిగి ఎన్నికయ్యారు (%ఃణూ) 2009 –% 15వ లోక్‌సభకు (4వ పర్యాయం) తిరిగి ఎన్నికయ్యారు (కాంగ్రెస్) 2014 %– ు=ూ% పార్టీ నుండి పోటీ చేసి కార్ గుర్తు లో పోలిక ఉన్నటువంటి స్వతంత్ర అభ్యర్థి వల్ల సల్ప మెజారిటీతో ఓడిపోయారు.. 2018 %–% న్యూఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధిగా కేబినెట్ హోదాలో నామినేట్ అయ్యారు.

## భార్య భరణానికి అర్హురాలే

మొదటిపేజీ తరువాయి..

వెలువరించింది. అయితే, కోర్టు ఆదేశాల ఉల్లంఘనకు సహేతుకమైన కారణాలు ఉండాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ద్విసభ్య ధర్మాసనం పేర్కొంది. దాంపత్య హక్కును భర్తకు పునరుద్ధరిస్తూ న్యాయస్థానం ఉత్తర్వు జారీచేసిన తర్వాత కూడా భార్య అత్తగారింటికి తిరిగి రాకపోతే, మనోవర్తిని కోరే హక్కును ఆమె కోల్పోతారని పలు హైకోర్టులు తీర్పునిచ్చిన విషయాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. నేర శిక్షాస్మృతిలోని సెక్షన్ 125(4) ప్రకారం అటువంటి తీర్పులు సమంజసమేనని స్పష్టం చేసింది. కలిసి జీవించాలన్న కోర్టు ఆదేశాలను సహేతుకమైన, ప్రత్యేకమైన పరిస్థితుల్లో భార్య తిరస్కరించినప్పటికీ ఆమె మనోవర్తి హక్కుకు నేరశిక్షా స్మృతిలోని సెక్షన్ 125 భద్రత కల్పిస్తోందని సుప్రీం కోర్ట్ తన తీర్పులో వివరించింది. ఝూర ఒడ్‌కు చెందిన దంపతులకు సంబంధించిన కేసులో ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఝూర ఒడ్‌కు చెందిన ఓ మహిళ, అత్తవారింటిలో తనకు ఎదురవుతున్న ఇబ్బందులను ఏకరవుపెడుతూ కుటుంబ న్యాయస్థానానికి లేఖ రాసి భరణం చెల్లించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. ప్రతి నెలా ఆమెకు రూ.10,000 ఇవ్వాలన్న న్యాయస్థానం ఆదేశాలను భర్త హైకోర్టులో సవాల్ చేయగా అతనికి అనుకూలమైన తీర్పు వచ్చింది. దీంతో భార్య సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిని విచారించిన అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక తీర్పు వెలువరించింది.

## ఎలక్షన్ కోడ్ తోనే స్వేచ్ఛాయుత ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

ప్రక్రియ జరుగుతుందని పేర్కొంది. ఎన్నికల నియమావళి వల్ల ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రభుత్వ పాలనాపరమైన స్తబ్ధత ఏర్పడుతుందని రాజ్యాంగ సవరణ బిల్లులో ప్రతిపాదించడాన్ని తప్పుపట్టింది. ఈమేరకు తమ స్పందనను 2023 మార్చిలోనే లా కమిషన్‌కు ఈసీ సమర్పించింది.

ఈ అంశంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని జమిలి ఎన్నికల కమిటీకి కూడా ఎన్నికల సంఘం అప్పట్లో ఒక నివేదికను అందించింది. పదేపదే ఎన్నికలు జరిగితే పదేపదే ఎన్నికల కోడ్ అమలవుతుంది. అలాంటి సమయాల్లో ప్రభుత్వ విధానాల అమలు తాత్కాలికంగా నిలిచిపోతుంటుంది. ఈ పరిస్థితి తలెత్తకుండా ఏం చేయొచ్చు అనే దానిపై కేంద్ర ఎన్నికల సంఘం అభిప్రాయాన్ని లా కమిషన్ సేకరించినట్లు తెలిసింది. జమిలి ఎన్నికల విధానంతో ముడిపడిన రెండు రాజ్యాంగ సవరణ బిల్లులపై ప్రస్తుతం సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) సమగ్ర అధ్యయనం చేస్తోంది. ఈ తరుణంలో ఎన్నికల కోడ్ అంశంపై కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) గతంలో స్పందించిన వివరాలు తెరపైకి రావడం గమనార్హం. జమిలి ఎన్నికలకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులో ఎన్నికల కోడ్ గురించి ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. "ఎన్నికలు జరగనున్న ప్రాంతాల్లో ఎలక్షన్ కోడ్‌ను అమలు చేస్తే అభివృద్ధి కార్యక్రమాలు, రోజువారీ జరగాల్సిన ప్రభుత్వ కార్యకలాపాలకు ఆటంకం కలుగుతుంది. ఎన్నికల కోడ్ అమలు వల్ల ఇతరత్రా విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బందికి ఎన్నికల విధుల కేటాయింపునకు సంబంధించిన నిర్ణయాలు క్లిష్టతరంగా మారుతాయి. అవసరమైన సందర్భాల్లో ఎన్నికల సిబ్బంది విధులను నిర్వర్తించాల్సి వ్యవధిని పొడిగించడం సాధ్యపడదు" అని ఒక జమిలి ఎన్నికల బిల్లులో పొందుపరిచారు.

## రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి ఫ్యామిలీకి రూ.5 లక్షలు

మొదటిపేజీ తరువాయి..

ఆ నిర్ణయం తీసుకుంది. తద్వారా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందించనుంది. మండల– మకరవిళక్కు సీజన్ మరికొద్ది రోజుల్లో ముగియనున్న వేళ ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు ఆ ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించింది. పథనంతిట్ట, కొల్లాం, అలప్పుజ, ఇడుక్కి జిల్లాల్లో ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయిన యాత్రికుల కుటుంబసభ్యులకు రూ.5 లక్షల పరిహారం అందించనుంది. అందుకు గాను యాత్రికుల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయడం లేదు. వర్చువల్ క్యూ పద్ధతి లేదా స్పాట్ బుకింగ్ ద్వారా బుక్ చేసుకున్న అందరి యాత్రికులకు ప్రమాద బీమా పథకం వర్తిస్తుంది. అందుకు గాను ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుంది. అదనపు జిల్లాలకు కూడా బీమా పథక కవరేజీని విస్తరించే అంశంపై చర్చలు జరుపుతున్నట్లు దేవస్వం బోర్డు అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు. శబరిమలలో పనిచేసే కార్మికుల కోసం మరో బీమా పథకాన్ని ప్రారంభించింది దేవస్వం బోర్డు. శబరిమలను శుభ్రపరిచే 'విశుధి' కార్మికులు, పంపా నుంచి సన్నిధానం వరకు భక్తులను తీసుకుని వెళ్లే డోలీ కార్మికులకు కూడా ఆ పథకం వర్తిస్తుంది. ప్రమాదవశాత్తు మరణించినప్పుడు లేదా పూర్తిగా వైకల్యం సంభవించినప్పుడు రూ.10 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ. 5 లక్షలు పరిహారాన్ని ఇండియా పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ సహకారంతో అందించనుంది.బీమా కోసం కార్మికులు రూ.499ను ప్రీమియం రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఆ పథకంలో చేరిన వారి పిల్లలకు ఉచిత వైద్య బీమా, విద్యతోపాటు మరిన్ని ప్రయోజనాలను అందించడానికి చర్చలు కొనసాగుతున్నాయి. యాత్రికులు, కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించే ప్రయత్నంలో భాగంగా ట్రావెన్ కోర్ దేవస్వం బోర్డు ఈ బీమా పథకాలను ప్రారంభించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదాలకంటే-అన్నదానం గొప్పది

బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి)

మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజేక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో...ఆకలి తీరుస్తూ బండి నర్సయ్య -లసుంబాయి జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు కొడుకు -కోడలు బండి అశోక్ -లక్ష్మి (బెల్లంపల్లి తాళ్ళగురిజాల హెడ్



కానిస్టేబుల్) మనుమడు-మనుమరాలు అమరేందర్-శ్రావణి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు,బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 308వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు బండి అశోక్,తాళ్ళగురిజాల హెడ్ కానిస్టేబుల్ దేవి రాజం, ఊదరి సమ్మయ్య అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య, గన్నెవరం తిరుమల చారి, మేదరి రవి,యం డి యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తి,కామేర శివ పాల్గొన్నారు.

## వివేకానందుని స్ఫూర్తితో బ్లాంకెట్స్ పంపిణీ

యూత్ ఐకాన్ భారతదేశ గొప్ప ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద

అభినవ సంతోష్ కుమార్

బెల్లంపల్లి, జనవరి 12(ప్రజాజ్యోతి)

లేవండి.. మేల్కోండి.. గమ్యం చేరేవరకూ ఆగకండి..' ప్రపంచంలోని యువతకు స్వామి వివేకానంద ఇచ్చిన మహోన్నతమైన సందేశం ఇది అనేక రకాల వైఫల్యాలు వైకల్యాల



నడుమ బందీ అయిన జీవితాన్ని సమున్నతమైన లక్ష్యం ఆశయం దిశగా ముందుకు నడిపించేందుకు యువతకు ఆయన ఒకే ఒక ఆయుధాన్ని అందజేశాడు. అదే ధైర్యం.. సాహసం.. నిస్వార్థంగా.. నిర్భయంగా జీవించడం. భయపడకుండా బతకడమే దైవత్వమని చెప్పారు తమను తాము తెలుసుకోవడం ద్వారా మాత్రమే దైవత్వాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుంది. 'గొర్రెల గుంపులో పెరిగితే సింహమైనా సరే తన సహజ లక్షణమైన ధీరత్వాన్ని కోల్పోతుంది. పిరికితనంతో బతుకుతుంది తమ నిజస్వరూపాన్ని మరిచిపోతే యువత కూడా అలాగే భీరువులా బతకాల్సి వస్తుంది అని స్వామి వివేకానంద మాటల్ని గుర్తు చేసుకుంటూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కిష్టంపేట తంగళ్ళపల్లి తాండూర్ బస్టాండ్ ఏరియా లో 25 కుటుంబాలకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సేవా సంస్థ సభ్యులు ఏమూర్ల ప్రవీణ్ చల్లూరి రాజేందర్ జాడి ప్రశాంత్ జే కిరణ్ మైలారపు మధుసూదన్ కోంకుముట్టి సాహితి మైలారపు అక్షయ జాహ్నవి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.

నిర్మల్ అర్బన్ జనవరి 12 ( ప్రజాజ్యోతి )

జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక వివేక్ చౌక్ లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, స్వామి వివేకానంద తన బోధనలతో యువతను సాధ్మార్గంలో నడిపించారాని తెలిపారు. యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, పెటా అధ్యక్షులు భోజన్న, యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు మున్నూరు కాపులు సత్తాచాటాలి

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- నస్పూర్‌లో మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం క్యాలెండర్ ఆవిష్కరణ
- మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారాం

నస్పూర్, జనవరి 12 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయితీ, మున్సిపాలిటీ, కార్పొరేట్ ఎన్నికల్లో తెలంగాణా వ్యాప్తంగా బీసీలు, మున్నూరు కాపులు ఐక్యత చాటి సత్తాచాటాలని తెలంగాణా మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు.

ఆదివారం నస్పూర్ కాలనీలోని ప్రెస్‌క్లబ్ లో మున్నూరు కాపు సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపతి సురేష్ అధ్యక్షతన మున్నూరు కాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం, సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి మున్నూరు కాపు సంఘం 2025 క్యాలెండర్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తోట శ్రీనివాస్‌లతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణాలో అత్యధికంగా ఉన్న మున్నూరు కాపులున్నారని చెప్పారు. బీసీలు రాష్ట్రంలో 56 శాతం ఉన్నారని, అందులో 18 శాతం మున్నూరు కాపులున్నారని పేర్కొన్నారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మంచిర్యాల నియోజక వర్గంలో 70 వేల ఓటర్లున్నారని చెప్పారు. దేశ వ్యాప్తంగా చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులు ఐఖ్యతోనే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. రానున్న మున్సిపాలిటీ, గ్రామాల స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మంది కాపు ప్రజాప్రతినిదులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాపులను ఐఖ్యం చేయడంలో క్యాలెండర్ ఎంతగానో ఊతమిస్తుందన్నారు. సంఘం బలోపేతానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా మున్నూరు కాపు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీపతి బాపురావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరెండ్ల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిది భాస్కర్ల రాజేశం, పట్టణ సమన్వయ కమిటి సభ్యులు మైదం రామకృష్ణ, పెంచాల వేణు, గుడాల మల్లేషం, ధర్ని మధూకర్, నాయకులు పడాల రవిందర్, వార్డు కన్వీనర్లు గాండ్ల ఆంజయ్య, పానగంటి సత్తయ్య, ఆకుల నరేందర్, ఆకుల లక్ష్మన్, రాళ్లబండి రాజన్న, గుమ్మడి తిరుపతి, అడె మధూకర్, సీపతి సదయ్య, అగ్గు సాగర్, పొగాకు రమేశ్, పెద్దపల్లి రామయ్య, రుకుం తిరుమల్, ఆకుల నరేందర్ పాల్గొన్నారు.







## నేటి తల్లులు రాజా మాత జిజాయి ధైర్యాన్ని అంది పుచ్చుకోవాలి

427 వ జయంతి కార్యక్రమం

బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు : అశోక్ మహుల్కర్

జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి

వాంకిడి, జనవరి 12 ( ప్రజా జ్యోతి )

వాంకిడి మండల కేంద్రంలోని నేటి ఆధునిక సమాజంలో ని ప్రతి తల్లి అలనాటి రాజమాత,ఛత్రపతి శివాజీ తల్లి జిజియా వాతావరణం నెలకొనడంతో జిజియా బాయిను భద్రంగా పూనా దగ్గరలో గల శివనేది కోటలో ఉంచారు. ఈ శివనేది కోట పర్వత శ్రేణుల మధ్య ,కొండల మధ్య, పొలాల మధ్య ఉ



బాయి ధైర్యాన్ని అంది పుచ్చుకోవాలని ,తమ సంతానాన్ని శివాజీ లాగ తయారు చేయాలని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కార్,మండల బిఎస్ఐ అధ్యక్షులు జైరాం ఉప్రే లు అన్నారు.ఆదివారం జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన రాజమాత జిజియా బాయి 427వ జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఆనాడు శివాజీ పుట్టిన తరువాత, శాహాజీ భోస్లేను బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షాహి పూణేకు పంపాడు, దాని కారణంగా శివాజీని పెంచే బాధ్యత పూర్తిగా తల్లి జిజాబాయిపై పడింది.

బీజాపూర్ సుల్తానులు, ఉత్తర భారత మొగలుల మధ్య యుద్ధ న్న గ్రామీణ ప్రాంతంలో శివాజీ పెరిగాడు.రాజమాత జిజియా బాయి శివాజీకు చిన్నప్పటి నుండి వీరోచిత గాథలు చెప్పి కొడుకును వీరునిగా తీర్చిదిద్దేదనీ వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్,ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, దుర్గం శ్యామ్ రావు,సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్ర ప్రసాద్, కొబ్రగడే విలాస్,నాయకులు రోషన్ ఉప్రే,దుర్గం సందీప్, రాంటెకె ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు దీపక్ ముండే,నాగ్ సేన్ ఉప్రే, ప్రసాద్ ఉప్రే,దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశాజ్యోతి.. ప్రజా జ్యోతి

-సమన్యాయం పాటించే పత్రిక ప్రజా జ్యోతి -అవినీతి అంతం-ప్రజా జ్యోతి పంతం

-బోథ్ ప్రాంతంలో దూసుకుపోతున్న పత్రిక -బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్ జనవరి 12 (ప్రజా జ్యోతి)



సమన్యాయం పాటిస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా వా ర్తలు ప్రచురిస్తూ అవినీతి అం తానికి తన వంతు పాత్ర పోషి స్తున్న ఏకైక పత్రిక ప్రజాజ్యోతి అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ కొనియాడారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రం లోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజాజ్యోతి దినపత్రిక నూతన సంవత్సరం(2025)క్యాలెండర్ ను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్ర జాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్ దేగల శంకర్ తో కలిసి ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ అణగా రిన వర్గాల ప్రజల ఆశాజ్యోతి ప్రజాజ్యోతి అని కొనియాడా రు. అవినీతి అంతం ప్రజా జ్యో తి పంతంగా సాగిపోవాలని ఆకాంక్షించారు. అలాగే బోథ్ ప్రాంతంలో అనతి కాలంలోనే శరవేగంగా దూసుకుపోతున్న ఏకైక పత్రిక ప్రజాజ్యోతి అని చెప్పారు. ముఖ్యంగా సమస్య లపై అందరి పట్ల సమన్యా యం పాటిస్తూ కథనాలను వె లుగులోకి తెస్తున్న పత్రిక ప్రజా జ్యోతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గ ప్రజా జ్యోతి ప్రతినిధి షేక్ అలీ, ఇచ్చోడ పాత్రికేయులు ఏనుగు శివారెడ్డి పలువురు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

భయం లేనివారు ఆత్మవిశ్వాసం గలవారు

జీవితంలో గొప్ప విజయాలు సాధిస్తారు స్వామి వివేకానంద

బజార్ హత్నూర్,జనవరి 12, ప్రజా జ్యోతి

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు జరిపి నివాళులు అర్పించారు, కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన యూత్ ఐకాన్ భారత దేశ గొప్ప ఆధ్యాత్మిక గురువులలో ఒకరైన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భారతదేశాన్ని జాగృతము చేయడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉంది గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు భారత దేశాన్ని ప్రేమించి భారతదేశం మళ్లీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు, స్వామి వివేకానంద అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే తూర్పు దేశాల తత్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మాత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్ )లో 1893లో ప్రవేశ పెట్టాడు అక్కడే షి కాగోలోను




అమెరికాలోని ఇతర ప్రాంతాలలోనూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నాడు తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు 39 ఏళ్ల వయసులోనే మరణించాడు అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని (జాతీయ యువజన దినోత్సవంగా) ప్రకటించింది.

## యువత వివేకానందుని స్ఫూర్తితో రాణించాలి

- నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్

నస్పూర్, జనవరి 12 (ప్రజాజ్యోతి)బీ

భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహ నీయుడు స్వామి వివేకానంద అని, వివేకానంద స్ఫూర్తితో యువత రాణించాలని బిజెపి నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం సిసిసి కార్నల్ లోని వివేకానందుని చిత్రపటానికి పూల మాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివేకానందుని స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఆయన ఆశయాలను పీఎం మోదీ ఏడాదికి 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. యువత స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, యువత దేశానికి వెన్నుముకగా వారు సాధించలేనిది ఏదీ లేదు అని స్వామి వివేకానంద మాటలను స్ఫూర్తిగా తీసుకొని లక్ష సాధనలో అంకితభావంతో మనమందరం ముందడుగులు వేయాలని కోరారు. "శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీకు బానిస అవుతుంది" అంటూ అద్భుతమైన సందేశాన్ని ఇచ్చిన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్న యువతీ యువకులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పబ్బతినేని కమలాకర్ రావు, కేశెట్టి నాగేశ్వరరావు, పోన్నవేని సదయ్య, కుర్ర చక్రవర్తి, కాదస్ భీమయ్య, మద్ది సుమన్, రవణవేణి శ్రీనివాస్, భద్రి శ్రీకాంత్, సత్యనారాయణ, నరేందర్, తిరుపతి, సుజిత్, రవి, రత్నం, రాకేష్, శ్రావణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద కప్ కబడ్డీ టోర్నమెంట్

- విజేత అంకత్ పల్లి జట్టు

నస్పూర్' జనవరి 12 (ప్రజాజ్యోతి):

రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద కప్ టోర్నమెంట్ నిన్న బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గారు ప్రారంభించగా మొత్తం టోర్నమెంట్ లో 52 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ లో భాగంగా ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ కు కన్నెపల్లి మరుగు అంకత్ పల్లి గ్రామ జట్లు ఫైనల్ కి చేరాయి. ఫైనల్ మ్యాచ్ కు రఘునాథ్ వెరబెల్లి గారు హాజరై





ఇరు జట్ల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఇరు జట్లు మధ్య హొరాహొరీగా సాగిన మ్యాచ్ లో చివరగా అంకత్ పల్లి జట్టు విజయం సాధించగా కన్నెపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది. విన్నర్ జట్టు కు రఘునాథ్ గారు 10 వేల రూపాయల కాష్ ప్రైజ్ మరియు విన్నర్ ట్రోఫీ అందించారు అదే విధంగా రన్నర్ గా నిలిచిన కన్నెపల్లి జట్టుకు 5 వేల రూపాయలు కాష్ ప్రైజ్ మరియు రన్నర్ ట్రోఫీ అందించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి తో ఆడినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. యువత రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించాలని ఉద్దేశంతో ప్రతి ఏడాది పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మన జిల్లా యువత కోసం మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు హరి గోపాల్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, రజనీష్ జైన్, గుండా ప్రభాకర్, రమేష్ జైన్, బుద్దే లక్ష్మణ్, గురువయ్య, గోపతి రాజన్న, ఎనగందుల కృష్ణ మూర్తి, స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాజాతీయ యువజన దినోత్సవం

బోథ్, జనవరి 12 (ప్రజా జ్యోతి):



బోథ్ మండలంలోని కౌఠ బి గ్రామం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను వివేకానంద యూత్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ దేశానికి ఆదర్శప్రాయులుగా ఎన్నో మేలుకొలుపులతో దేశఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా నలు దిక్కుల చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. అలాగే నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తిసుకొని ముందుకుసాగాలి అని తెలిపారు. ముఖ్యంగా ఆయన యువతకు ఇచ్చిన సందేశం ఎప్పటికీ ప్రేరణగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో విడిసి అధ్యక్షులు బడాల శ్రీకాంత్, స్వామి వివేకానంద యూత్ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మద్దూర్ మండలంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి12: నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.భారతదేశ యువతకు స్ఫూర్తిదాయకుడైన వివేకానంద గారి ఆదర్శాలను గుర్తు చేసుకుంటూ పలు కార్యక్రమాలు నిర్వహించారు.స్వామి వివేకానంద చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించడం ద్వారా ఆయన జీవితం మరియు బోధనలకు గౌరవం తెలిపారు.యువతనుఉద్దేశించి సదస్సులు నిర్వహించి,ఆయన ఆదర్శాలను ప్రచారం చేశారు.వివేకానంద గారి జీవితం ఆధారంగా నాటకాలు, కవితలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ వేడుకల ద్వారా యువత తమలోని శక్తిని గుర్తించుకొని దేశ సేవకు కట్టుబడి ఉండాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ కమిటీ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘన స్వాగతం

నాగర్ కర్నూల్ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఆదివారం తిమ్మాజీపేట్ మండల పరిధిలో మరికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు పుష్పగుచ్ఛం



ఇచ్చి గజమాలతో ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం లికారు. అనంతరం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో 3 కోట్ల 41 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ శాసన మండలి సభ్యులు కూచుకుల్ల దామోదర్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి డీసీసిబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ తో కలిసి అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు.అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం తో పాటు భారీ ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ శ్రీనివాస్ బహదూర్, మల్లయ్య గౌడ్,చిలుక వివేక్ రెడ్డి,షేక్ ముబారక్, దానం బాలరాజు,మధవులు, లక్ష్మీనారాయణ,చిలుక భాస్కర్ రెడ్డి,మహమ్మద్ ఉస్మాన్,అబ్దుల్ రావుఫ్,ముసలి దామోదర్ రెడ్డి,మాలే భాస్కర్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు కాళ్ళ వరుణ్ కుమార్ అబ్దుల్ వాసిఫ్,మహమ్మద్ షేరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి టీచర్ మృతి పట్ల పలువురు సంతాపం

నాగర్ కర్నూల్ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న అంగన్వాడి టీచర్ జోగు పద్మ శనివారం రాత్రి హైదరాబాదు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు.మండల కేంద్రంలో ఆదివారం రోజు స్వగృహంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు బంధువులు పాల్గొని పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేస్తూ సానుభూతి తెలియజేశారు. అనంతరం చనిపోయిన జోగు పద్మ భర్త దేవస్వామీ కు రాజకీయంగా పలుకుబడి ఉన్న క్రమంలో పలువురు పెద్ద ఎత్తున తరలివచ్చి సంతాపం వ్యక్తం చేస్తూ ఆయనను



ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముసలి దామోదర్ రెడ్డి,తూడి హర్షవర్ధన్ రెడ్డి,కొంగలి నాగరాజు,మహమ్మద్ ఫరీదుద్దీన్,పంతులు జోగు బాలయ్య,కావాలి యాదగిరి,వట్టేపు వెంకటయ్య,మహమ్మద్ అల్తఫ్ వెంకటేష్,శివ, తదితరులు ఉన్నారు.

# పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

### పాలమూరు సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు చేస్తుంది
### ఐదు సంవత్సరాలలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి
### 12 లక్షల ఎకరాలకు సాగునీళ్లు అందిస్తాం
### భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 ఇస్తాం
### సంక్రాంతి పండుగ తర్వాత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు అందజేస్తాం
### డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క
### పోతిరెడ్డి పల్లి గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క

నాగర్ కర్నూల్ జనవరి 12( ప్రజా జ్యోతి ప్రతినిధి)
ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వ లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని, తద్వారా పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా తిమ్మాజీపేట మండలం లోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి



నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ,ఎమ్మెల్యే వంశీకృష్ణ తో కలిసి 33 /11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు నాగర్ కర్నూల్ జిల్లా ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పాలమూరు ప్రాజెక్టుల నిర్మాణానికి ఐదు సంవత్సరాల లో లక్ష రూపాయల కోట్లు వెచ్చించి, ప్రతి ఎకరా గుంటకు నీళ్లు అందించి సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం 38వేల కోట్ల రూపాయలతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి గాలికి వదిలేసిన ఘనత గత ప్రభుత్వానికి దక్కిందని ఆయన దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టు పనులను పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. ఈ ఐదు సంవత్సరాల లో పాలమూరు జిల్లాలోని 12 లక్షల ఎకరాల భూమికి సాగునీళ్లు అందించడమే ఏకైక లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో భూమిలేని కటక నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేల రూపాయల పారితోషకం అందజేస్తామని ఈ ప్రక్రియను ఈనెల 26 నుంచి మొదలు కాబోతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు ఇస్తున్న ఉచిత కరెంట్ సబ్సిడీ ద్వారా ప్రభుత్వానికి రైతుల తరఫున ఏడాదికి 12 వేల కోట్ల రూపాయలు విద్యుత్ శాఖకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అతివృష్టి అనావృష్టి ద్వారా నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం రైతులకు పంట



నష్టపరిహారం చెల్లించడంతోపాటు పంట బీమా రైతు బీమా ప్రీమియం డబ్బులు కూడా ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు విద్యుత్ అవసరాలు ఉన్నవారికి ఎలాంటి ఇబ్బందులు పైరవీలు లేకుండా కావలసిన సామాగ్రిని రూపాయి ఖర్చు లేకుండా ట్రాన్స్ఫర్లను అందజేస్తున్న ఘనత ఈ కాంగ్రెస్



ప్రభుత్వానిదని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లాలో చేపట్టుతున్న ప్రాజెక్టుల నేపథ్యంలో నష్టపోతున్న రైతులకు 213 భూ సేకరణ ల్యాండ్ ఆక్వేషన్ యాక్ట్ కింద నష్టపరిహారంతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందజేసి భూములు కోల్పోయిన నిర్వాసితుల పక్షాన ఈ ప్రభుత్వం నిలుస్తుందని ఆయన వివరించారు. గత ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టాన్ని తూట్లు పొడుస్తూ, రైతులకు మోసం చేస్తూ, నిర్వాసితులకు ఎకరానికి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకున్న ఘన చరిత్ర కేసిఆర్ ప్రభుత్వానిదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ అనంతరం ఇండ్ల నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పేదల పక్షాన 5 లక్షల రూపాయలు ఇవ్వబోతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాల్లో మహిళ సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తద్వారా మహిళలకు వడ్డీ లేని



రుణాలతో మహిళలను వ్యాపారవేతలుగా ఎదిగే విధంగా, వేయి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో మహిళలను భాగస్వాములను చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. గతంలో సీఎల్పీ నేతగా పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ గ్రామానికి వచ్చి ఆ గ్రామ ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని గతంలో హామీ ఇవ్వడం ద్వారా ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పేర్కొన్నారు. అదేవిధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేల కోరిక మేరకు ఈ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు పర్యటనలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి కలెక్టర్, ఎస్పీ, మంత్రులు ఎమ్మెల్యేలు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ కొత్వాల్, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, కలెక్టర్ బాధాత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కాంగ్రెస్ నాయకులు రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిరోజు వాకింగ్ చేయడం అలవాటుగా చేసుకోవాలి

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
### -వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాకింగ్ పోటీలు
### -విజేతలను సన్మానించిన ఎమ్మెల్యే

నాగర్ కర్నూల్ జనవరి 12( ప్రజా జ్యోతి ప్రతినిధి)
వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు వ్యాయామం, వాకింగ్, యోగ చేయడం అలవాటుగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట స్టేడియం నందు మార్నింగ్ వాక్ లో భాగంగా వాకింగ్ (నడక) పోటీలను ఏర్పాటు చేశారు. వయస్సుల వారీగా నాలుగు కేటగిరులుగా విభజించి వేర్వేరుగా పోటీలు నిర్వహించారు. 40-50 ఏళ్ల వయస్సు మధ్య వారికి పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి ఎల్. చందునాయక్, ద్వితీయ బహుమతి భాస్కర్, తృతీయ బహుమతి నాగ గెలుపొందారు. 30- 40 ఏళ్ల మధ్య వయస్సు గలవారిలో ప్రథమ బహుమతి నారాయణ, ద్వితీయ బహుమతి హన్మ, తృతీయ బహుమతి స్వామి గెలుపొందారు. 50-60 ఏళ్ల మధ్య వయస్సు గల వారిలో ప్రథమ బహుమతి నిరంజన్, ద్వితీయ బహుమతి స్వామినాథ్, తృతీయ బహుమతి బిచ్చనాయక్ లు గెలుపొందారు. పదిహేను సంవత్సరాల లోపు చిన్నారులకు రన్నింగ్ పోటీ నిర్వహించగా ప్రథమ బహుమతి వరుణ్ చౌహాన్, ద్వితీయ బహుమతి హర్షిత్, తృతీయ బహుమతి రేవంత్ రాథోడ్ లు గెలుపొందారు. గెలుపొందిన వారికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ క్యాంపు కార్యాలయం నందు శాలువతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు కాసేపు వాకింగ్ చేయడం వల్ల ఎముకలు గట్టి పడడం, కండర శక్తి పెరగడం, గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుందన్నారు. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరానికి చెమట పట్టేలా



నడవటం వల్ల బాడీలోని వ్యర్థాలు బయటకు వెళ్లడం, బరువును నియంత్రణలో ఉంచుకోవడం, మధుమేహం, పక్షవాతం, బీపీ లాంటి వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చునని అన్నారు. వాకర్స్ సభ్యులను మరింత ప్రోత్సహించడానికి ఈ నెల 24న టీ షర్ట్స్ అందిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భగీరనాథ్, ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి నాగేశ్వర్ రావు, గౌరవాధ్యక్షుడు చందునాయక్, గౌరవ సలహాదారులు నర్సోజి, ఎంపీడీవో రాఘవులు, బషీర్, ఖదీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి

అడ్డాకుల, జనవరి 12 (ప్రజా జ్యోతి)
అడ్డాకుల మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు



లు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీమన్న యాదవ్, శ్రీనివాసరెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, ఖాజాగోరి, సురేందర్ రెడ్డి, జహంగీర్ గోరి, రవి సాగర్, , సాయి సాగర్, రేవంత్ కుమార్ గౌడ్, ఎరుకలి రమేష్, రాఘవేందర్, స్వామి, రాకేష్, మహేష్, వెంకట్ స్వామి, యాదగిరి, పూర్ణచందర్ గౌడ్, పవన్ కళ్యాణ్, సచిన్ సాగర్, కత్తి శివ, భాస్కర్, నవీన్, శంకర్, కుర్మి, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేస్తాం

### మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి

కల్వకుర్తి, జనవరి 12(ప్రజా జ్యోతి) :
స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేస్తామని మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తలోజ్ ఆచారి అన్నారు.ఆదివారం కల్వకుర్తి పట్టణ బిజెపి కార్యాలయంలో ఎన్నికైనటువంటి జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద కల్వకుర్తి మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ లను మాజీ జాతీయ బిసి కమిషన్



మెంబర్ తల్లోజు ఆచారి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ ఈరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన మీద ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఓటు కూడా పడే అవకాశం లేదు కాబట్టి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో ప్రతి వార్డులో ప్రతి ఊరిలో బిజెపి జెండా ఎగురుతుందని రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకూరల రవిగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర శేఖర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ధన్నోజు నరేష్ చారి, గుండూరు సర్పంచ్ కిష్టారెడ్డి, గుర్రాల రాంభూపాల్ రెడ్డి, బండెల రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి,కిరణ్ రెడ్డి, శివకుమార్, మండల పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్టమర్ల పట్ల ఎల్లప్పుడూ నమ్మకంగా ఉండాలి : కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి

### యువతకు ఉపాధి కల్పించాలి: మున్సిపాలిటీ చైర్మన్ యడ్మ సత్యం
### యువత అవకాశలను సద్వినియోగం చేసుకోవాలి: మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్

కల్వకుర్తి, జనవరి 12 (ప్రజా జ్యోతి):
నేటి సమాజంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎల్లప్పుడూ కస్టమర్ల నమ్మకాన్ని కలిగి ఉండాలని కల్వకుర్తి ఎస్ఐ



మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని జెపి నగర్ సమీపంలోని గ్లోబల్ స్మార్ట్ సిటీ వెంచర్ లో గ్లోబల్ ఇన్ఫ్రా ప్రాజెక్టు వారి మొదటి వార్షికోత్సవ కార్యక్రమం, అలాగే గ్లోబల్ ఇన్ఫ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి,మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ గ్లోబల్ ఇన్ఫ్రా మేనేజ్మెంట్ యువతకు ఆదర్శంగా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అలాగే గ్లోబల్ ఇన్ఫ్రా మొదటి వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గర్వకారణం అన్నారు. గ్లోబల్ ఇన్ఫ్రా వారు ఒక సంవత్సర కాలంలో ఈ ప్రాంత సాధారణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అద్భుతమైన వెంచర్లు చేసి కస్టమర్లకు అందిస్తూ కస్టమర్ నమ్మకాన్ని కలిగి ఉండడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. నేటి పరిస్థితుల్లో బంగారం కంటే భూమి విలువైనది. ప్రతి ఒక్కరూ, భూమిని నమ్ముకొని పెట్టుబడి పెట్టండి అది మీ భవిష్యత్తు తరాలకు భరోసాగా ఉంటుందని



అన్నారు. రాబోయే తరాలకు భూమిపై పెట్టుబడి పెట్టడానికి ఓ నమ్మకాన్ని కలిగించడానికి గ్లోబల్ ఇన్ఫ్రా ఒక సంస్థగా ఏర్పడడం సంతోషకరమన్నారు. గ్లోబల్ ఇన్ఫ్రా వారు నమ్మకంగా పనిచేయండి, కస్టమర్లకు మంచి నమ్మకాన్ని ఇవ్వాలని సూచించారు. యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం అన్నారు.యువత అవకాశాలను సద్వినియోగం చేసుకొని,ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమం గ్లోబల్ ఇన్ఫ్రా చైర్మన్ జగదీశ్వర్, మేనేజింగ్ డైరెక్టర్స్ రమేష్,మహేష్, ఫైనాన్షియల్ ఆఫీసర్ వంశీ కృష్ణ, కౌన్సిలర్స్ శ్రీనివాసులు, బాలు నాయక్, నాయకులు బీజేవైఎం జిల్లా కార్యదర్శి దన్నోజు నరేష్ చారి, చిన్న,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ శేఖర్ నరసింహ,బాలకృష్ణ,శీను, గ్లోబల్ ఇన్ఫ్రా మార్కెటింగ్ లీడర్స్, తదితరులు పాల్గొన్నారు.



## లక్కమారి కాపు మండల అధ్యక్షునిగా పెండ్లి రాజ్ కుమార్



ఆత్మకూరు, జనవరి 12, ప్రజాజ్యోతి: లక్కమారి కాపు ఆత్మకూరు మండల అధ్యక్షునిగా పెండ్లి రాజ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని అక్కంపేట మరియు పెద్దా పురం గ్రామాలకు చెందిన లక్కమారి కాపు కుల సభ్యుల సమా వేశం అగ్రం పాడులోని సమ్మక్క సారక్క గద్దెల వద్ద జరిగింది. ఈ సమా వేశంలో కులపరమైన అభివృద్ధి, రాజకీయ అభివృద్ధి, రిజర్వేషన్ల విధి విధా నాలు, కార్పొరేషన్ ఏర్పాటుకై వినతి, సంఘ భవన నిర్మాణం గురించి విచ్చేసినటువంటి రాష్ట్రస్థాయి నాయకులు మరియు జిల్లా స్థా యి నాయకులు వివరించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని లక్కమారి కాపు కుల సభ్యులు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో గౌరవ అధ్యక్షులుగా చెంచు ప్రభాకర్, అధ్యక్షులుగా పెండ్లి రాజుకుమార్, ఉపాధ్యక్షుడిగా పెండ్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా గోనెరాజు, సహాయ కార్యదర్శిగా ఎరుకల సుమన్, కోశాధికారిగా కడుదల రాజేందర్ మరియు సభ్యులుగా పెంతల రవి, ఎరుకల రమేష్, ఎరుకల విజేందర్, చెంచు అనిల్, మసుకు శ్రీనాథ్, గోనేమధుకర్, కొనకటి రాజకుమార్, ఊరటి కమలాకర్, గోనె హరీష్, కడుదల ప్రశాంత్ లను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన కమిటీ సభ్యులు క్యాలెండర్ ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుమల నర్సిరెడ్డి, రాష్ట్ర కోశాధికారి గోనె రవి, జిల్లా అధ్యక్షులు పెండ్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కూస రవీందర్ రెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



మహాముత్తారం,జనవరి 12. ప్రజాజ్యోతి స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం మరియు ప్రియాంక గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మీనాజీపేట గ్రామంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యం నుండే ఆధ్యాత్మికతను అలవర్చుకున్న మహాయోగి ఎన్నో క్షేత్రాలు తిరిగి మన దేశ ఔన్నత్యాన్ని చాటిన భారతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. ప్రతి మాటను సూక్తిగా పలికించిన భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత, స్వామి వివేకానంద అని వివరించారు.నూతన్ రాజకీయాల్లో లేడీస్ సింగం యువ రాజకీయాన్ని ముందుకు నడుపుతున్న లీడర్ రాజకీయ క్షేత్రంలో నేటితరం ధైర్యం కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు వయినాడు, ఎంపి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ గారు అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు గంట దేవేందర్ రెడ్డి, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరు రవి నాయకులు మల్లారెడ్డి యువజన కాంగ్రెస్ మండల నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, ఓడేటి రాజేందర్ రెడ్డి తిప్పని రాజశేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అధికారుల సమీక్ష



గణపురం ప్రజాజ్యోతి జనవరి 12 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు పథకాలపై ఆదివారం అధికారులు సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గణపురం తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి,స్పెషల్ ఆఫీసర్ జిల్లా వెటర్నరీ అధికారి ఏ. కుమార్ స్వామి ఎంపీడీవో, ఎల్ భాస్కర్ ఏపీవో సిహెచ్ రాజు, వ్యవసాయ అధికారి డి ఐలయ్య ల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని రైతు వేదికలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై ఈ సమావేశంలో చర్చించారు.రైతు భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితా తయారీఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా అర్హులకు వ్యవసాయ కూలీలను లబ్ధిదారులుగా గుర్తించేందుకు ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక మండల స్థాయిలో , గ్రామస్థాయిలో రెవెన్యూ, పంచాయతీ వ్యవసాయ శాఖ అధికారులతో సంబంధిత కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలు పూర్తి సమాచారంతో ఈనెల 16 నుండి 20 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ముసాయిదా జాబితాను తయారు చేసునట్లు అధికారులు తెలిపారు తేదీ 21 నుండి 24 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు ఏర్పాటు చేసి ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా తయారుచేసిన ముసాయిదా జాబితాలను గ్రామసభలు పరిశీలనకు, అభ్యంతరాలు తెలుపేందుకు ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.

# కాలుష్య రహిత వాహనాల వల్ల ప్రయోజనాలు



* ఎడిఏఎంఎస్ బైక్ షోరూంను ప్రారంభించన ప్రభుత్వ విప్, డోర్నకల్
* ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్

మరిపెడ,జనవరి12(ప్రజాజ్యోతి) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా.రాంచంద్రు నాయక్ నూతన ఎడిఏఎంఎస్ షోరూం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే విధంగా పెట్రోల్,డీజిల్ వాహనాలను నివారించే చర్యల్లో భాగంగా ఎడిఎంఎస్ ఎలక్ట్రికల్ వెహికల్స్ షో రూమ్ ప్రారంభించడం ఎంతోసంతోషదాయకమన్నారు. కాలుష్యాని నివారిస్తూ పర్యావరణ పరిరక్షణకు మోటార్ వాహనాల వాడకంలో విప్లవాత్మక మార్పులు అవసరమని, సమకాలిన పరిస్థితుల్లో ఎలక్ట్రికల్, బ్యాటరీ,చార్జింగ్ వాహనాలకు ప్రాముఖ్యత ఉందని అన్నారు. అనంతరం షోరూం నిర్వాహకులు రహీముద్దీన్ మాట్లాడుతూ,మన మరిపెడ మున్సిపల్ కేంద్రంలో నూతన షో రూమ్ ను ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డా. రాంచంద్రు నాయక్ రిబ్బన్ కట్ చేసి షోరూం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ షో రూమ్ నందు 18 రకాల రిజిస్టర్డ్ ఆన్ రిజిస్టర్డ్ వాహనాలు అందుబాటులో ఉంటాయని అన్నారు.పెట్రోల్ అవసరం లేకుండా దాదాపుగా 10 చార్జింగ్ తో 100 కిలోమీటర్లు 120 కిలోమీటర్లు 150 కిలోమీటర్ల ప్రయాణించే సౌకర్యం ఉంటుందని అన్నారు.ఈ షోరూం నందు సాధారణ మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే విధంగా ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, యువ నాయకులు అభినవరెడ్డి, అంబరీష,మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధశిరి అంబరీష, షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ బానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవినాయక్,మహమ్మద్ అప్సర్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, తొమ్మిదవ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ జానీ,పాషా,కారంపుడి ఉపేందర్ ముదిరెడ్డి నరేష్ రెడ్డి,అలవాల ఉపేందర్ మండల యూత్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా,యాకుబ్ పాషా, సాజీద్ ఎండీ,బయ్య లింగయ్య, షేక్ అదాం,తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిప్రధాత స్వామి వివేకానంద



తొర్రూరు, జనవరి 12 ( ప్రజా జ్యోతి ) స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొర్రూరు పట్టణంలో స్థానిక వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త వివేకానంద అని కొనియాడారు.భారత సాంస్కృతిక వైభవాన్ని విశ్వ వ్యాప్తం చేయడంతో ఆయన నిరంతరం కృషి చేశారు అని తెలిపారు.1893 చికాగో లో జరిగిన ప్రపంచ మత సమ్మేళనంలో హిందుత్వాన్ని,భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేస్తూ ఆయన చేసిన ప్రసంగం ప్రపంచ వ్యాప్తంగా గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది అని తెలిపారు.యువత చేతిలోనే ధేశ భవిష్యత్తు ఉందని,యువతే దేశాభివృద్ధికి పునాదులు అంటూ నిరంతరం యువతను ప్రోత్సాహించి స్వాతంత్ర్య సమరం లో యువత ముందుండి పోరాడేలా ప్రేరణ అందించాడని, ఆయనకు గౌరవ సూచకంగా ఆయన జన్మదినాన్ని(జనవరి 12) జాతీయ యువజన దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ వివేకానందుని బోధనలు స్ఫూర్తిగా తీసుకొని నిరంతరం యువతను ప్రోత్సాహించి వారికోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ వివేకానందుని ఆశయ సాధనకు కృషి చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు కొలుపుల శంకర్,రచ్చ కుమార్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య, గడ్డల శేఖర్, గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ సందీప్, గంధం రాజు, కుమ్మరికుంట్ల శివ, తాటి జగదీష్, ధరావత్ తేజస్,సిహెచ్.శ్రీనివాస్, శివ గణేష్, నిమ్మల సంపత్, కక్కెర్ల సురేష్, శివసాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పనులకు లింకు పెట్టొద్దు

* ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం నాయకులు




ఐనవోలు జనవరి 12 (ప్రజా జ్యోతి ): రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేయాలి కానీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఇస్తామన్నా దానికి 20 రోజులు గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లిన వారిని పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించి, దీనికి లింకు పెట్టడం సరైంది కాదని దీంతోపాటు పట్టణ ప్రాంతానికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలని సిపిఎం పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య మండల కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, నాగరాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వ్యవసాయ భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పి అధికారులలోకి వచ్చిన తర్వాత ఈ స్కీముకు గ్రామీణ ఉపాధి హామీ పనులు 20 రోజులు చేసి ఉంటేనే ఈ స్కీముకు అర్హులని షరతులు పెట్టి మరి పట్టణ ప్రాంతాలలో ఉన్న భూమి లేని వారి పరిస్థితి ఏమిటి? ఈ షరతు వల్ల పట్టణ, గ్రామీణ ప్రాంత నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కాడబోయిన లింగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామీణ ఉపాధి హామీ పనులకు లింకు లేకుండా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో భూమిలేని నిరుపేదలకు అందరికీ షరతులు లేకుండా ఈ స్కీమ్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే భూమిలేని పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు




రాయపర్తి, జనవరి 12 ,ప్రజాజ్యోతి. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్. ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పుట్ట శ్రీకాం త్ కుమార్తె మాన్విత మొదటి పుట్టినరోజు వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు కార్దురి రత్నాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కుమార్,ఇంతల శ్రీనివాస్, కార్దురి కుమార్, రాజు, అనిల్, సునీల్, వెంకట్, ప్రవీణ్, సందీప్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్‌లో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

*పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు

చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు

వరంగల్ సిటీ, జనవరి 12(ప్రజాజ్యోతి): వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42 డివిజన్ రంగశాయిపేట వివేకానంద పరపతి సంఘంలో ఖిలా వరంగల్ బిజెపి మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ నాయకులు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వినీత్ రావు మాట్లాడుతూ వివేకానందుడు చూపిన సన్మార్గంలో మార్గంలో యువకులంతా నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామోజు మోహనాచారి, బక్కి రంజిత్, కర్నె రవీందర్, వాసుదేవ్, అరె కార్తీక్, చాపల నాగరాజు, దుబ్యాల అశోక్, బోయిని రాజు, దారబోయిన అనిల్, విజయ్ చందర్, గాదె రాకెష్, విలాసాగరం విజయ్, కే సురేష్, బి నవీన్, కే వరుణ్, ఆదిత్య, చిన్న, బజ్జూరి విజయ్, మానుపాటి రాజు, చాపల సుదీర్, బక్కి ఇంద్రసేనా, విధూర్,మహిళా నాయకురాలు నిహారిక తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు



గణపురం, ప్రజాజ్యోతి జనవరి 12 కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరా లయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు పంచామృతాలు, కాళేశ్వరం త్రివేణి సంగమ జలంతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలను కోటగుళ్ళు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

## ఘనంగా వివేకానందుని జయంతి



వరంగల్ సిటీ, జనవరి 12 (ప్రజాజ్యోతి): నగరంలోని రంగశాయిపేట పరిధి సాయి నగర్ లో ఆదివారం వివేకానందుని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుల్లోజు కృష్ణమూర్తి, బోళ్ళ అశోక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వ్యవస్థాపక సభ్యులు మెంతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాలనీ ఏర్పడిన తర్వాత కీర్తిశేషులు దాసి సాంబయ్య, బుల్లోజు కృష్ణమూర్తి స్వామి వివేకనంద విగ్రహాన్ని స్థాపించారని అన్నారు. వివేకానందునికి యువతతో చాలా లోతైన అనుబంధం ఉందని, అందుకే తన పుట్టినరోజు యువతకు అంకితం ఇస్తూ యువజన దినోత్సవంగా ఈ రోజున జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు తను ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి వ్యక్తిత్వాలు ఖచ్చితంగా మారుతాయని, ఈ సందర్భంగా వివేకానందుడు యువతకు ప్రేరణనిచ్చే సూక్తులు, స్ఫూర్తివంతమైన సందేశాలు ప్రతి ఒక్కరు ఒకరికితో మరొకరు చర్చించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పొడిశెట్టి శ్రీనివాసులు, అనుమాండ్ల రమేష్, కర్నె రవీందర్, ఎదిలాపురం నరసింహ చారి, పాక రమేష్ బాబు, గజ్జల సత్యనారాయణ, వెలిశాల శివకుమార్, ఎదలాపురం మురళి, కలకొండ శ్రీధర్, వాసం వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద బిజెపి మండల అధ్యక్షులు నవీన్ రావు

గణపురం ప్రజాజ్యోతి జనవరి 12 స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శమని బిజెపి గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా గణపురం మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సోమా దామోదర్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ మిట్ట కుమార్ , బూత్ అధ్యక్షులు వడ్డెం రాజశేఖర్, సాయి కుమార్ బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నిండ్ల సమ్మయ్య, కర్రే కొమురయ్య,డాకూరి కృష్ణా రెడ్డి, జెట్టి శివ, రాణి,మేకల సమ్మయ్య, రాజ శేకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్లగూడెం కేంద్రంగా మండలాన్ని ఏర్పాటు చేయాలి



మహాముత్తారం,జనవరి 12. ప్రజాజ్యోతి బోర్లగూడెం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని 12 గ్రామ పంచాయితీల ప్రజలు ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బొర్లగుడెం కేంద్రంగా మండలం ఏర్పాటు చేయాలని ప్రయత్నించినప్పటికీ సాధ్యం కాలేదని తెలిపారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా మండలాన్ని చేయలేక పోయిందని వాపోయారు.పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నూతన మండలాలను ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే.ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని శాసన సభ్యులు ఐటి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకునిప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బోర్లగూడేం కేంద్రంగా మండలం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీర్చాలని వారు కోరారు. మండలానికి కావలసిన అన్ని అర్హతలు బోర్లగూడెముకు ఉన్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఇదే విషయం గురించి ములుగు ఎమ్మెల్యే పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసూరి సీతక్కను కలువనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో నవరామ్ నాయక్ అందే భాస్కర్ చారి మాదరి సమ్మయ్య ముదురుకోళ్ళ రవి యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గులు మన సంస్కృతికి ప్రతీక



మరిపెడ,జనవరి12(ప్రజాజ్యోతి) ముగ్గులు మన సంస్కృతికి ప్రతీక అని మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అన్నా రు.ఆదివారంమున్సిపల్ కేంద్రంలో ఎంపీడీవోఆఫీస్ఆవరణలోనిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతల పేర్లను ప్రకటించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతిని అందించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు అభినవరెడ్డి,మాజీ ఎంపిటిసి అంబరీష,మైనార్టీ నాయకులు అప్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,బోర గంగయ్య,రాకేష్,సయ్యద్ సర్వర్,యాకూబ్ పాషా, సాజిద్,బయ్య లింగయ్య,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంద లో వివేకానంద జయంతి వేడుకలు



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు దికొండ ఉపేందర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. వివేకానంద 162 వ జయంతి నీ పురస్కరించుకొని ఈసందర్భంగా మాట్లాడుతూ... మహాత్ముడు హైందవ ధర్మం , మూఢనమ్మకాలను ఎదుర్కోవడంలో ప్రజలు జాగ్రత్త పరిచిన స్వర్గీయ భారత మాత ముద్దుబిడ్డ శ్రీ వివేకానంద పుట్టినరోజును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దీకొండ ఉపేందర్, మహమ్మద్ మక్సూద్, కొంగ వంశీ కృష్ణ, పోశాల విజయేందర్, ఆబర్ల సాయిలు గడ్డల ఉమేష్, పోశాల మధుకర్ , నాంపల్లి యాదగిరి, బొమ్మిడి సోమయ్య, బొమ్మిడి సత్యనారాయణ, కనకాచారి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అనురాధ కిషన్ రావు ను సన్మానించిన ఎన్ఎస్ యు ఐ నాయకులు

తుంగతుర్తి, జనవరి 12,(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవ సారి నియామకమైన తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు తో పాటు మేకర్స్ ఆఫ్ మిల్క్ షేక్స్ అధినేత తిరుమలప్రగడ రాహుల్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఆదివారం వారి నివాసంలో



మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలోనే అత్యధిక మహిళా కాంగ్రెస్ సభ్యత్వాలు చేయించడం తోపాటు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి ముందుండే అనురాధ ను రెండవసారి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలీగా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రంజిత్,మేడుదుల సతీష్,చింతకుంట్ల మధు, మల్లెపాక అవిలేను, నకిరేకంటి చంటి తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ప్రింటర్ బహుకరణ

నాగారం జనవరి 12 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామపంచాయతీకి అదే గ్రామానికిచెందిన పెరబోయిన బిక్షం కుటుంబ సభ్యులు పేరబోయిన వీరేష్, నరేష్



ఆదివారం నాడు గ్రామపంచాయతీకి 32 వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్అందించినారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 32 వేల విలువైన కంప్యూటర్ మరియు ప్రింటర్ గ్రామ అభివృద్ధి కోసం గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం వాటిని సత్వరమే పరిష్కరించడం కోసం తమ వంతు గా అందజేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సాతునూరి వెంకటేశ్వర్లు చేయూత

మిర్యాలగూడ, జనవరి 12,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రముఖ రైస్ మిల్లర్, చిల్లాపురం గ్రామ రామాలయ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సాతునూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారులకు డ్రెస్సుల ను అందజేసి చేయూత నందిం చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను



ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని, చిల్లాపురం కు చెందిన వివిధ రకాల ఆటలు ఆడే క్రీడాకారులకు అండగా ఉంటానన్నారు.యువత అన్ని రకాల క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలలో రాణించాలని గ్రామానికి పేరు తీసుకురావా లని కోరారు. గ్రామస్తులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు మల్లికంటి అనూష రేణు బాబు, కంచనపల్లి రమణశ్రీనివాస్,, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జాజుల నాగయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లికంటి అంజయ్య, బొడ్డుపల్లి లక్ష్మీనారాయణ, రాయవరపు రాంబాబు, మోత్కూరి సైదాచారి, అనుముల సతీష్ మరియు గ్రామస్తులు కోట్ల శ్రీనివాస్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మోదాల చిన్న వెంకన్న, మాలోతు రవి, మల్లికంటి సైదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా భూక్య శంకర్ నాయక్ నియామకం

మోతె జనవరి 12 ( ప్రజా జ్యోతి ): బిజెపి మోతె మండల అధ్యక్షుడిగా ఆదివారం రాయకుంట తండాకు చెందిన భుక్యా శంకర్ నాయక్ ను నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు బోబ్బా భాగ్యరెడ్డి ఆదివారం ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల బిజెపి నాయకులు సన్మానం చేసి పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలని కోరారు..అధ్యక్షుడిగా ఎన్నిక



కాబడిన శంకర్ నాయక్ మాట్లాడుతూ.... ఈ పెద్ద అవకాశం ఇచ్చిన జిల్లా అధ్యక్షుడికి పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు..ఈ కార్యక్రమంలో నాయకులు కొత్త ధర్మారెడ్డి, బానోతు శ్రీను నాయక్, పెరుగు మధు, గుగులోతు సైదా నాయక్, ఉప్పల రామచంద్రయ్య, నాగం వెంకటేశ్వర్లు, పాలకూరి శ్రీకాంత్, బానోతు శ్రీకాంత్, కాంపాటి నాగయ్య, కాంపాటి వెంకన్న, మైనంపాటి శ్రీనివాస్ రెడ్డి, మైనం పాటి వెంకట్ రెడ్డి, ఉప్పుల రమేష్, హలవత్ మల్సూర్ నాయక్, రంగ, బొంత వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాటాకు చప్పులకు అదిరేది లేదు.. బెదిరేది లేదు

### బిఆర్ఎస్ నాయకుల ముందస్తు ఆరెస్టులను ఖండిస్తున్నాం

### ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, జనవరి 12, (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అమలు చేసే సత్తా లేక ప్రశ్నించే వారిపై హౌస్ అరెస్టులు అక్రమ అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసే తుంగతుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా స్టేషన్ లో తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...రాష్ట్రం లో శాంతి భద్రతలు క్షినించ్చాయనీ,ప్రతి పక్ష పార్టీ నాయకులకు రక్షణ లేకుండా పోయిందనీ మండిపడ్డారు.పార్టీ కార్యాలయాల మీద దాడులు పెరిగాయనీ ఏసందర్బం వచ్చిన ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటి గా మారిందన్నారు. పోలీసుల బలం ఉపయోగించి ప్రతిపక్షాలను అణిచివేయాలని చూడడం అప్రజాస్వామికమని తాటాకు చప్పులకు అదిరేది.. బెదిరేది లేదని హెచ్చరించారు.బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో వారిలో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, బీఆర్ఎస్వి నియోజక వర్గ




అధ్యక్షుడు గునిగంటి సంతోష్, తడకమల్ల రవికుమార్, బొంకురి మల్లేష్, ఉప్పల నాగమల్లు, అంజయ్య, శ్రీకాంత్, మల్లికార్జున్, మధు,మేకల శాంతయ్య ఉన్నారు.

## యువశక్తిని చైతన్య పరచడంలో వివేకానందుని కృషి అమూల్యం

### యువ చైతన్య స్ఫూర్తి ప్రదాత వివేకానంద స్వామి

### వివేకానంద చిత్ర పటానికి పూలమాలలతో నివాళి


నాంపల్లి, జనవరి,12(ప్రజా జ్యోతి): స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు పురస్కరించుకొని బీజేపీ




నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండలం కేంద్రంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా మాట్లాడు తూ భారతీయ ఆధ్యాత్మికతను పునరుజ్జీవింపచేయడంలో, యువశక్తిని చైతన్యపరచడం లో వివేకానందుని కృషి అమూల్యం,అనితరసాధ్యమని, ఆయన ప్రవచనాలు నిత్యం ఎంతోమందిలో స్ఫూర్తి భవిష్యత్తులోనూ నింపుతాయని అన్నారు. వివేకానందుని స్ఫూర్తి బాటలో నడుస్తూ ఈ దేశ ఔన్నత్యాన్ని, గౌరవాన్ని కాపాడడం కోసం, యువత, విద్యార్థి శక్తిని జాగృతం చేస్తూందని అన్నారు. భారతీయ తత్వం, మన సనాతన ధర్మం మరోసారి దేదీప్యమానంగా వెలిగేలా,వివేకానంద స్ఫూర్తి మంత్రం ప్రపంచానికి కొత్త దారిని చూపేలా యువత, విద్యార్థులు పని చేయాలని, అదే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సీనియర్ నాయకులు చిరుమామిళ్ళ గిరిబాబు బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ఓబిసి మోర్చ అధ్యక్షులు పంగ ఈశ్వర్, పొలగోని శ్రీకాంత్, మారుపాకుల శివ గౌడ్,తిప్పని శ్రీధర్ రెడ్డి, పొలగొని నాగరాజు, సీతారాం నాయక్, ఓం ప్రకాశ్, జడ ఏసు తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

చండూరు జనవరి 12 (ప్రజా జ్యోతి) చండూరు విద్యార్థులకు క్రీడలు ఆత్మస్థైర్యాన్ని నింపుతాయని, క్రీడల వల్ల విద్యార్థులలో స్నేహభావం పెరుగుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు



మరియు గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గారు అన్నారు, చండూరు మండల కేంద్రంలోని గాంధీజీ హైస్కూల్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల,మత బేధాలు లేకుండా విద్యార్థులు స్నేహభావంతో మెలగాలని, ఇలాంటి క్రీడల పోటీలలో తరచూ పాల్గొనాలని అన్నారు, విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి డివైఎఫ్ఐ మంచి కృషి చేస్తుందని కొనియాడారు, అనంతరం డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు, భవిష్యత్తులో డివైఎఫ్ఐ నిర్వహించే కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, విద్యార్థులు మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తేవాలని



కోరారు. అనంతరం పోటీలలో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, కార్యక్రమము నిర్వహణకు అనుమతి ఇచ్చిన గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును, డైరెక్టర్ సరికొండ వెంకన్నను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు పగిళ్ల మధు, పగిళ్ల పరమేష్, మండల ఉ పాధ్యక్షులు కట్ట వెంకన్న, కట్ట లింగస్వామి, మండల నాయకులు పగిళ్ల సాయి తేజ, గాంధీజీ హై స్కూల్ ప్రిన్సిపల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సమాధానం లేకనే ఉన్మాదపు దాడులు

- భావప్రకటన స్వేచ్ఛ పై దాడి రాజ్యాంగం పై దాడే
- మతపరమైన దాడులను కఠినంగా అణిచివేయాలి
- లౌకిక భావజాలాన్ని వ్యాప్తి చేస్తాం
- దాడులను సంఘటితంగా ఎదుర్కొంధాం
- ప్రముఖ న్యాయవాది దర్శనం నర్సింహ్మా

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: ప్రజాస్వామ్య శక్తులు విసిరే ప్రశ్నలకు సమాధానం లేకనే ఉన్మాదపు దాడులకు తెగిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారతదేశం లో మతం పేరుతో మానవ హననం జరుగుతుంది. అందులో భాగంగానే వీక్షణం వేణుగోపాల్ పై, మెర్సి మార్గరేట్, ఉపాధ్యాయుడైన రాములు పై జరిగిన దాడులేనని ప్రముఖ న్యాయవాది దర్శనం నర్సింహ్మా ఆరోపించారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని స్వాతంత్ర్య సమరయోధుల భవన్ లో భావ ప్రకటన స్వేచ్ఛ, విద్వేషపు దాడులు అంశం పై ప్రజా సంఘాల ఐక్యవేదిక నల్లగొండ జిల్లా అధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దర్శనం నర్సింహ్మా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన శాస్త్రీయమైన హక్కులను, స్వేచ్ఛను, భావప్రకటనను విస్మరించి మతతత్వం తో ఊగిపోతూ రచయితల పై, కవుల పై, మేధావుల పై దాడులు పెచ్చు మీరుతున్నాయని ఆవేధన వ్యక్తం చెశారు.ప్రజాస్వామిక విలువలను విస్మరించి అశాస్త్రీయమైన ఆలోచనలతో, మూస ధోరణి లో కొన్ని మూకలు భౌతిక దాడులకు బరితెగిస్తున్నాయని వారన్నారు. దాడులతో ప్రజాస్వామిక భావజాలాన్ని, సమానత్వ ఆలోచనలు చంపలేరని వారన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 75 ఏండ్ల కాలలంలో ఈ దేశ ప్రజలందరు తమ తమ జీవన గమనంలో అనేక రకాల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను హక్కులను అనుభవించారని అన్నారు.ఇంత కాలంలో రాజ్యాంగం ఏమి ఇచ్చింది.? ఇంకా ఈ దేశ ప్రజలు ఏమి కోరుకుంటున్నారు.? ఈదేశంలో పేదరికం, నిరుద్యోగాన్ని ఏలా అధిగమించాలో అధ్యయనం చేయకుండా బిజెపి, సంఘ్ ఫరివార్ శక్తులు మతం పేరుతో అధికారానికి దగ్గర కావాలని దాడులకు తెగబడుతుందన్నారు.ఈ దేశంలో ప్రమాదంలో ఉన్నది మనిషి అని గ్రహించకుండా, హిందు మతం ప్రమాదం లో ఉందని దుష్ప్రచారం



చేస్తున్నారని అన్నారు. మతపరమైన దాడులు ఏ రూపంలో ఉన్నా పౌర సమాజం సహించదన్నారు. హింసను ఏ మతం ప్రేరేపించినా పాలక ప్రభుత్వాలు అణిచివేయాలన్నారు. రాజ్యాంగం కల్పించిన లౌకిక భావజాలాన్ని కాపాడుకుంటామని, వ్యాప్తి చేస్తామని పేర్కొన్నారు. మతోన్మాద దాడులను సంఘటితంగా ఎదుర్కొంధామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ జె యస్ నాయకులు సిహెచ్ సుధాకర్ రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు పందుల సైదులు, బహుజన కమ్యూనిస్టు పార్టీ నాయకులు కే. పర్వతాలు, రైతు సంఘం నాయకులు కే. అనంతరెడ్డి, మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి నాయకులు దశరథ, చింతమల్ల గురవయ్య, రాములు, ప్రగతిశీల యు వజన సంఘం నాయకులు ఇందూరి సాగర్, పి.వెంకులు, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, బాస్కర్ రెడ్డి, అలగ్జెండర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద..!

హాలియా,జనవరి12(ప్రజా జ్యోతి) : హాలియా పట్టణంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద జయంతిని వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు వివేకానంద యూత్ సభ్యులు మాట్లాడుతూ వివేకానందుడు భారతదేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని కొనియాడారు.నిరంతరం వెలిగే సూర్యుడిని చూసి చీకటి భయపడుతుందని..అలాగే నిరంతరం శ్రమించే వాడికి ఓటమి భయపడుతుంది... అంటూ యావత్ యువతకి స్ఫూర్తిని నింపిన మహానుభావుడు మేధావి స్వామి వివేకానందా పేర్కొన్నారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు గుర్రం ప్రభాకర్ రెడ్డి,రాయప్రోలు మురళీ శర్మ, నోముల నరేష్,సాయి చందు,మణి, రామంజి రెడ్డి,అఖిల్,సందీప్, మహేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## 25 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు

### ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### పాల్గొన్న కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్

కోదాడ టౌన్ ,జనవరి 12 (ప్రజా జ్యోతి): పట్టణంలోని ప్రతిభ పాఠశాలలో 1999- 2000 సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన ఆనాటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నాగుబండి లక్ష్మయ్య తోటలో నిర్వహించారు. ఆనాటి విద్యార్థులంతా ఒకేచోట కలుసుకుని, నాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పదో తరగతి పూర్తి అయ్యి 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ వేడుక అట్టహాసంగా నిర్వహించారు.నాడు



గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఎవరు ఏ హోదా లో ఉన్నారు అని తెలుపుతూ వారి కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. చిన్నారులతో నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు అందరి నీ అలరించాయి. ముఖ్య అతిథులుగా కొడంగల్ మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పలువురిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్టియు ల విలీన సభను జయప్రదం చేయాలి

ఆలేరు, జనవరి 12 (ప్రజాజ్యోతి): ఈనెల 18న కొత్తగూడెం క్లబ్ లో జరిగే భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టి యు) ల తెలంగాణ రాష్ట్ర విలీన సభను జయప్రదం చెయ్యాలని ఆ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని సమాఖ్య రెండు జిల్లా కమిటీల సంయుక్త సమావేశం సందర్భంగా విలీన సభ గోడపత్రికను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఐ ఎఫ్ టి యు కార్మిక వర్గ ప్రయోజనాల కోసం నిరంతర కృషి చేస్తూ పోరాడుతుందని అన్నారు. దేశంలో 45 కోట్ల పైగా ఉన్న అసంఘటిత రంగ కార్మికుల శ్రమ మూలంగానే ఆయా పరిశ్రమలలో కోట్లాది రూపాయల విలువైన వస్తువులు, ఉత్పత్తులు సాధిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న కార్మికుల



సంక్షేమానికి నిధులు మాత్రం ఇవ్వడం లేదని అన్నారు. కనీస వేతనం, సౌకర్యాలు కల్పించే పరిస్థితిలో లేని ఈ వ్యవస్థ దోపిడీ మనస్తత్వం, మోసపూరిత విధానాలు కలిగిన పాలకులు కార్మిక వర్గాన్ని, ప్రజలను జలగల్లాగా పీల్చి పిప్పి చేయడమే వీళ్ళ ఆలోచనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రెండు ఐఎఫ్టియులు వేరువేరుగా నిర్మాణ కలిగి ఉండడం కార్మికులకు నష్టమని, పాలకవర్గాలు, ఆయా రంగాల పరిశ్రమల యాజమాన్యం కార్మిక వర్గాన్ని అనేక విధాలుగా దోపిడీ చేస్తున్నాయని, కార్మికులకు కాపాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్నాము విప్లవకర ట్రేడ్ యూనియన్లు ఒకే కార్మిక సంఘంగా ఏర్పడాలని వేరువేరుగా పనిచేస్తున్న రెండు ఐఎఫ్టీలు ఒకే ఐ ఎఫ్ టి వై ఏర్పడాలని భావించి ఈనెల 18న కొత్తగూడెంలో రాష్ట్రస్థాయి విలీన సభను ఏర్పాటు చేశామని, సభను పెద్ద ఎత్తున విజయవంతం చేసేందుకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని అన్నారు. ఈ సందర్భంగా రెండు ఐఎఫ్టియు జిల్లా కమిటీల నాయకుల ఆధ్వర్యంలో ఒకే జిల్లా ఎన్నిక. నూతన కమిటీ జిల్లా అధ్యక్షుడిగా పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా కళ్ళెపు చంద్రయ్య, రేగు శ్రీశైలం, జిల్లా సహాయ కార్యదర్శిలు ఉరడి రామచంద్రు, పంజాల మురళి, జిల్లా కోశాధికారిగా కొంగర సాయిరాం, కమిటీ సభ్యులుగా ఎలగందుల సిద్దులు, ఇక్కిరి బీరయ్య, పుర్మా చంద్రయ్య ఇక గ్రీన్ గా ఎన్నికయ్యారు.

## మహిళల సృజనాత్మకత వెలికి తీయడం కోసమే ముగ్గుల పోటీలు

నల్గొండ, జనవరి 12 (ప్రజా జ్యోతి) మహిళలు అన్ని రంగాలలో ముందుకొస్తున్న తరుణంలో వారిలో ఉన్న సృజనాత్మకత వెలికితీయడం కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాశం అన్నారు. ఆదివారం పద్మా నగర్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాశం మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా సామాజికంగా అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు. ప్రభుత్వాలు హామీలు ఇచ్చి అమలు చేయకుండా



నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. మహిళా సాధికారత అని గొప్పలు చెప్పుకోవడం మినహా వారికోసం చేసింది ఏమి లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మహిళల హక్కులు హరిస్తున్నారని రోజురోజుకు హత్యలు అత్యాచారాలు పెరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. పద్మానగర్ లో జీవనోపాధి కోసం వలస వచ్చి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ ఇబ్బందులు పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు, బహుమతి దాత పొట్ట బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఐక్యత భావంతో ముందుకు వెళ్లడం సంతోషకరమని అన్నారు. పద్మా నగర్ మహిళలు కోలాటాలు నేర్చుకున్నారని అదేవిధంగా బాలికలు మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకున్నందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ముగ్గులు వేసిన మహిళలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా చీరలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేసారు. పద్మ నగర్ సిపిఎం శాఖ కార్యదర్శి గంజి నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పుట్ట బత్తుల అండాలు,.ఉదయ్ కిరణ్, సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పెండెం రాములు, జిల్లా ప్రచార కార్యదర్శి పసునూరి యోగానందం, కార్యదర్శి సూరపల్లి భద్రయ్య, మహిళా అధ్యక్షురాలు మూడ చంద్రకళ, కార్యదర్శి మిర్యాల శ్రీవాణి, సభ్యులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల డబ్బులు హామ్ ఫట్...?

* కొందరు మహిళలతో కుటుంబాలు రోడ్డు పలు..?
* డబ్బుల కోసం నిరీక్షిస్తున్న మహిళలు..?
* పట్టింపు లేని అధికారులు, పాలకులు..?



**నాగిరెడ్డిపేట్,జనవరి12(ప్రజాజ్యోతి):** కాయ కష్టం చేసి రూపాయి రూపాయి దాచుకొని తమ పిల్లల భవిష్యత్తు కోసం మహిళా పొదుపు సంఘంలో పొదుపు చేసుకుంటే ఆ డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా ఇందిరా క్రాంతి పథకంలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు ,వాటిని మింగేసి దర్జాగా తిరుగుతుంటే, పొదుపు చేసుకున్న డబ్బులు చేతికి రాక బాధిత మహిళలు అధికారుల చుట్టూ, పాలకుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో ఏకంగా నిధులు స్వాహ చేసిన వారి ఇండ్లను ముట్టడించి ఇళ్ళ ముందు ధర్నాలు చేయగా, మరికొన్ని చోట్ల ఏకంగా కోఆర్డినేటర్ ఇంటికి తాళం వేసి మహిళా పొదుపు సంఘాల సభ్యులు స్వాధీనం చేసుకున్నారు. చివరికి ఇంటి యజమాని న్యాయస్థానానికి వెళ్లి తన ఇంటిని తాను స్వాధీనం చేసుకున్న బాధిత మహిళలకు మాత్రం ఒక్క రూపాయి కూడా అందకుండా పోయింది. మరి కొన్నిచోట్ల ఏకంగా డబ్బులను దిగమింగి ఒకటి కాదు రెండు కాదు వడ్డీతో కలుపుకొని కోటి 50 లక్షల రూపాయలు మింగేసి నా సి ఏ కనిపించకుండా పోవడంతో 40 సంఘాల సభ్యులు తిరిగి బ్యాంకులకు డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది..? జిల్లా ఉన్నత అధికారులు గానీ, పాలకులు గాని బాధితులకు సహాయం చేద్దాం అనే ఆలోచన రాకపోవడంతో మహిళా పొదుపు సంఘాల లో చేరడానికి మహిళలు ఆసక్తి చూపడం లేదు. 2012-2015 మధ్యకాలంలో బాల్కొండ మండల కేంద్రంలో 40 మహిళా సంఘాల బాధ్యత సి ఏ సునీతకు అప్పగించారు. సునీత 40 సంఘాల నుంచి ప్రతినెల బ్యాంకులో వారు తీసుకున్న రుణం దీంతోపాటు పొదుపు డబ్బులు సి.ఏ కు అప్పగించారు. ఆమె ఆ డబ్బులు బ్యాంకులో జమ చేయకుండా కొద్ది మొత్తంలో జమ చేసి మిగతా డబ్బులను స్వాహచేసింది.? తాము ఏదో విధంగా ప్రతి నెల డబ్బులు చెల్లిస్తున్నాము అంటూ ధీమాగా ఉన్న మహిళా పొదుపు సంఘాల సభ్యులకు గుండెపోటు వచ్చే వార్త చెవి మీద పడ్డంత పని అయింది. మహిళా పొదుపు సంఘాల సభ్యులు కట్టిన 70 లక్షల రూపాయలు సీఏ సునీత చెల్లించకుండా పొదుపు సంఘాల మహిళలకు ఇవ్వకుండా ఎక్కడికో పారిపోయింది అని విశ్వసనీయ సమాచారం?. ఆమె కోసం గాలించి చివరికి పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదు చేశారు. 70 లక్షలకు కలిపి బ్యాంక్ అధికారులు వడ్డీ చూపగా కోటి 50 లక్షల రూపాయలు 40 సంఘాల సభ్యులు చెల్లించాలని ఇండియన్ బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో కంగుతిన్న మహిళా సంఘాల సభ్యులు ఏపీఎం వద్ద మొరపెట్టుకోక తాము ఏమిచేయలేమని, ఆమెకు ఎందుకు డబ్బులు ఇచ్చారని ఎదురు ప్రశ్న వేశారు. సి ఎ సునీత ఆచూకీ దొరక పోవడంతో ఏమి చేయలేని పరిస్థితిలో బాల్కొండ మహిళా పొదుపు సంఘాల సభ్యులు తప్పని పరిస్థితుల్లో బ్యాంకులో మళ్లీ డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది.ఇది ఇలా ఉండగా కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం నందివాడ గ్రామ పరిధిలోని 20 మహిళా పొదుపు సంఘాలు సభ్యులు ప్రతి నెల సి ఏ బాబా గౌడ్ కు పొదుపు డబ్బులు చెల్లించారు. సి ఎ బాలా గౌడ్ మహిళల నుంచి తీసుకున్న పొదుపు డబ్బులు బ్యాంకులో జమ చేయకుండా ప్రతినెల కాజేశారు. ప్రతినెల తమ పొదుపు డబ్బులు, రుణం తీసుకున్న డబ్బులు చెల్లిస్తున్నామని ధీమగ ఉన్నారు. మొత్తం 36 లక్షల రూపాయలను సిఏ స్వాహ్ చేశారు. ఐకెపి అధికారులు సర్వే సందర్భంగా 20 మహిళా పొదుపు సంఘాల నుంచి డబ్బులు చెల్లించడం లేదంటూ మహిళా సంఘాలకు విన్నవించగా వారు ఒకేసారి షాక్‌కు గురయ్యారు. తాము ప్రతినెల సి ఏ బాబా గౌడ్ కు డబ్బులు చెల్లిస్తున్నామని అధికారులకు విన్నవించగా అధికారులు దీనిపై సమగ్రంగా విచారణ జరపగా సిఏ బాబా గౌడ్ డబ్బులు కాజేశారని తేలింది. ఈ విషయమై 20 మహిళా సంఘాల సభ్యులు నేరుగా సిఏ బాబా గౌడ్ ఇంటికి వెళ్లి ఇంటికి తాళం వేసి, ఇంటి ముందు కూర్చుండి నిరసన వ్యక్తం చేశారు. తమకు డబ్బులు చెల్లించే వరకు ఇల్లు తమ అధీనంలోనే ఉంటుందని మహిళలు మొండి పట్టుకుని కూర్చున్నారు. మహిళల దురదృష్ట మో, సిఏ బాబా గౌడ్ అదృష్టము ఆ ఇల్లు ఆయన పేరు మీద లేకపోవడం వల్ల పొదుపు మహిళ సభ్యులకు తీవ్ర అన్యాయం జరిగింది. ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా నెలరోజుల క్రితం సి ఎ బాబా గౌడ్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.ఈ కథ ఇలా ఉంటే కామారెడ్డి జిల్లా మమ్మద్ నగర్ మండలం ఆసంపల్లి మహిళా పొదుపు సంఘాల బాధ మరొక రకంగా ఉంది. 2018 వరకు అసంపల్లి సర్వీస్ సెంటర్ నిర్వాహకురాలు కల్పన, సిసి విగ్నేశ్వర్ గౌడ్, వి ఏ సప్న కు 18 సంఘాల మహిళా పొదుపు సభ్యులు ప్రతినెల డబ్బులు చెల్లించారు. ఈ డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా డబ్బులను స్వాహ్ చేశారు. అసంపల్లి మహిళా పొదుపు సంఘాల డబ్బులు బ్యాంకులో చెల్లించడం లేదంటూ బ్యాంక్ అధికారులు ఐకెపి అధికారులకు సూచించగా ఈ విషయంపై ఐకెపి అధికారులు విచారణ జరపగా మహిళా పొదుపు సంఘాల డబ్బులు 35 లక్షల రూపాయలు మింగేసినట్లు తెలిసింది. ఈ విషయంలో అధికారులు అతి కష్టం మీద ముగ్గురు వద్ద నుంచి పది లక్షల రూపాయల వరకు డబ్బులు రికవరీ చేశారు. మిగతా 28 లక్షల రూపాయలు ఆరు ఏళ్లుగా చెల్లించకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు అధికారుల చుట్టూ. పాలకుల చుట్టూ తిరిగి అలిసిపోయి దిక్కులేని పరిస్థితిలో డబ్బులు కాజేసిన వారి ఇంటి ముందు కూర్చుండి వంట వార్పు కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలిపారు.అప్పటి డిఆర్డిఏ పి డి సాయన్న మహిళల వద్దకు వచ్చి డబ్బులు రెండు నెలల్లో ఇప్పిస్తానని హామీ ఇచ్చి వెళ్లిపోయారు. అధికారి ఏమో బదిలీ అయ్యారు. అప్పటి ఎమ్మెల్యే హనుమాన్ షిండే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. నూతనంగా జుక్కల్ ఎమ్మెల్యేగా లక్ష్మీకాంత రావు, డిఆర్డిఏ పిడిగా చందర్ నాయక్ వచ్చారు. వీరి దృష్టికి కూడా వెళ్లినప్పటికీ ఇప్పటి వరకు ఆ నిరుపేద మహిళల డబ్బులు ఇప్పించడంలో ఒకవైపు అధికారులు, మరొకవైపు పాలకులు బాధితులకు అండగా ఉండడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాయ కష్టం చేసి పొదుపు చేసుకున్న డబ్బులు అధికారులు మింగేస్తే ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదంటూ మహిళా పొదుపు సంఘాల సభ్యులు అధికారుల పనితీరుపై, పాలకుల పనితీరుపై మండిపడుతున్నారు. నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండలం కల్లూరు గ్రామం సర్వీస్ సెంటర్ నిర్వాహకురాలు కల్పన మహిళ పొదుపు సంఘాల నుంచి వసూలు చేసిన డబ్బులను బ్యాంకులో జమ చేయకుండా, వారి కుటుంబ సభ్యులకు పంపించారు. కల్లూర్ గ్రామానికి చెందిన 24 మహిళా సంఘాల నుంచి డబ్బులు రికవరీ కావడంలేదని అధికారులు ఆరా తీయగా సర్వీస్ సెంటర్ నిర్వాకురాలు కల్పన 50 లక్షల రూపాయలు మింగేసినట్లు తేలింది. ఈ విషయంలో ఆరు నెలల క్రితం గ్రామ పంచయతీలో నిర్బంధించి నిలదీయగా డబ్బులు చెల్లిస్తానని అంగీకరించారు. ఆరు నెలలు గడిచిన డబ్బులు చెల్లించకపోవడంతో డ్వాక్రా సంఘం మహిళా పొదుపు సంఘాల సభ్యులు కల్పనకు చెందిన ఇంటిని 15 లక్షలకు బాకీ కింద వేసుకున్నారు, మొత్తం 50 లక్షల రూపాయలు 24 పొదుపు సంఘాలకు కల్పన డబ్బులు చెల్లించవలసి ఉండగా చెల్లించకపోవడంతో ఆమె ఇంటిని మహిళా పొదుపు సంఘాల సభ్యులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తాజాగా నిజామాబాద్ పట్టణంలోని ఖిల్లా ప్రాంతానికి చెందిన సుశీల అనే మహిళ పొదుపు సంఘం నాయకురాలు సభ్యుల నుంచి వసూలు చేసిన 60 లక్షల రూపాయలను బ్యాంకులో జమ చేయకుండా ఆమె వద్దనే ఉంచుకొని, ఆ డబ్బులను తీసుకొని ఊడయించింది . రూపాయి రూపాయి పొదుపు చేసుకున్న డబ్బులను సుశీల 60 లక్షల రూపాయలు తీసుకొని కనిపించకుండా పోవడంతో మహిళా సంఘాల సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

### నిద్రమత్తులో డిఆర్డిఏ శాఖ ..?

మహిళా పొదుపు సంఘాల సభ్యులు కొన్నిచోట్ల వారు జమ చేసుకున్న పొదుపు డబ్బులతో పాటు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయంతో స్వయం ఉపాధి పథకాలు పెట్టుకొని ఆర్థికంగా ఎదుగుతుంటే..? మరొకవైపు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సర్వీస్ సెంటర్ నిర్వాహకురాలు, సిఏలు, కష్టపడి పొదుపు చేసుకున్న డబ్బులను మాయం చేస్తుంటే డిఆర్డిఏ శాఖ నిద్రమత్తు వదలడం లేదు. తమ డబ్బులు ఇప్పించండి అంటూ నిధులు మింగేసిన వారి ఇంటి ముందు వంట వార్పు కార్యక్రమాలు చేపట్టినప్పటికీ డిఆర్డిఏ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీనివల్ల లక్షల రూపాయల సొమ్ము పొదుపు సంఘాలు అందకుండా పోతున్నాయి. వీటిపై సమగ్రంగా విచారణ జరిపి ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం వారి ఆస్తులను అమ్మి మహిళా పొదుపు సంఘాల సభ్యులకు చెల్లించవలసి ఉండగా. ఈ దిశగా పనిచేయకుండా, నిధులు మింగేసిన వారికి అండగా ఉంటున్నారు అధికారులు. దీనివల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కోట్ల రూపాయల మహిళా పొదుపు డబ్బులు స్వాహా అయ్యాయి. డి ఆర్ డి శాఖ అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి మహిళా పొదుపు సంఘాల డబ్బులు మింగేసిన వారిపై చర్యలు తీసుకొని వారి ఆస్తులను వేలం వేసి మహిళా సంఘాలకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## క్రీడాకారులకు నగదు అందజేత



**రామారెడ్డి జనవరి 12 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో సంక్రాంతి వేడుకల లో భాగంగా వీడిసి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న సందర్భంగా నా రెడ్డి సువర్ణ శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ రామారెడ్డి మండలం మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు క్రీడలకు ప్రోత్సాహకంగా 3000/- రూపాయలు నగదు వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి , వీడిసి అధ్యక్షులు సాయిలు, కార్యవర్గం సభ్యులు, గాండ్ల ప్రవీణ్ ,బండి శ్రీకాంత్, బండి తిరుపతి, బండి పోశయ్య, చిన్న బాబు రెడ్డి, యూత్ పిల్లలు, క్రీడాకారులు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో క్రికెట్ జట్టుకు మండల వాసి ఎంపిక



**రామారెడ్డి జనవరి 12 (ప్రజా జ్యోతి)** జిల్లాలోని రాజంపేట మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ ఆముద సౌమ్య, ఆముద మణికంఠ రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికయ్యారు. గత సంవత్సరం డిసెంబర్ 16 తేదీ నుండి 26 తేదీ వరకు ఉమ్మడి నిజామాబాదు జిల్లా జట్టులో అండర్ 14 లో ఆడి మంచి ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికయిన మణికంఠ ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు మణికంఠ తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. మణికంఠకు మెలకువలు నేర్పుతున్న కోచ్ రియాజ్ యొక్క ఫలితమే అని ఆముద సౌమ్య నాగరాజు పత్రిక సమావేశంలో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన నరేందర్ గౌడ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికంటి నరేందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసారు. ఆదివారం హైదరాబాద్ లోని మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ గౌడ్‌కు స్వీటు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్ గౌడ్ వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్, బింగి శుభం తదితరులున్నారు.

## బొర్రా హనుమాన్ యూత్ అధ్యక్షుడుగా నీలం రవి




**భీమ్ గల్ జనవరి 12 ప్రజాజ్యోతి:** భీంగల్ పట్టణంలోని ఆదివారం బొదిరెగల్లి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని యూత్ సభ్యులు అన్నారు. యూత్ అధ్యక్షులుగా నీలం రవి, ఉపాధ్యక్షుడిగా రావుట్ల హరీష్, క్యాషియర్ గా బోదిరే అరుణ్ నీ యూత్ సభ్యుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరుణ్, చరణ్, బీ.సుమన్, గంగం నరేష్, గంగరపు రఘు, బీ తిరుపతి, బీ నరేష్, గంగరపు చరణ్, రమేష్, పుప్పల రాము, గంగారపు శ్రీకాంత్ , చాగంటి వంశీ , కోటారి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.


## ముదిరాజ్ సంఘం కార్యవర్గం ఏర్పాటు

**భీంగల్ టౌన్, జనవరి 12 ప్రజాజ్యోతి** పట్టణంలోని బోయి గల్లీ ముదిరాజ్ సంఘ భవనంలో ఆదివారం ముదిరాజ్ ఒకటో నంబర్ సంఘం సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా గున్నాల బాల భగత్. అధ్యక్షుడుగా సున్నపు ఓంకార్. ఉపాధ్యక్షుడిగా మెండే క్రాంతి. క్యాషియర్ గా పొన్నాల హరీష్. సర్వ సమాజ్ సభ్యుడు గా బైండ్ల మహేష్. కోళ్ల కాడు మందుల సతీష్. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సున్నపు మధు. డిష్ గంగాధర్. పొన్నాల మోహన్. ఆకుల సురేష్. సున్నపు దశరథ్. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బడుగుల సామాజి కోద్యమకారుడు ఠక్కర్ బాపా..!



* సామాజిక రచయిత వేత్త గుమ్మడి లక్ష్మీనారాయణ

**రామారెడ్డి జనవరి 12 (ప్రజా జ్యోతి)** దేశంలోని గిరిజన ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన వారిలో అమృత్‌లాల్ విఠల్‌దాస్ ఠక్కర్ ముఖ్యమైన వారు. సామాజిక కార్యకర్తగా పేరొందిన ఆయన ఠక్కర్ బాపాగా ప్రసిద్ధి చెందారు. ఠక్కర్ బప్పా 1869, నవంబర్ 29న గుజరాత్ లోని సౌరాష్ట్ర ప్రాంతం భావ్‌నగర్‌లో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు.

### 1886లో అతను భావ్‌నగర్ ఉన్నత పాఠశాల నుండి..!

మెట్రిక్యులేట్ పూర్తి చేసి సర్ జస్వంత్ సింగ్ జీ స్కాలర్‌షిప్ పొందాడు. తండ్రి విఠల్ దాస్ ఠక్కర్ ఆయనకు అమృత్ లాల్ అని పేరు పెట్టారు. అతను మొదట పాఠశాల విద్యతో పాటు మానవాళికి సేవ చేయడం గురించిన నైపుణ్యతను కూడా తన తండ్రి ద్వారా నేర్చుకున్నాడు. అతను 1890లో పూణే ఇంజినీరింగ్ కళాశాల నుండి తన ఎల్ ఈ సి (సివిల్ ఇంజనీరింగ్‌లో లైసెన్స్) పొందాడు. అతను పోరుబందర్‌లో ఇంజనీర్‌గా అంకిత భావంతో పనిచేశాడు. తరువాత ఉగాండా (తూర్పు ఆఫ్రికా)లో మొదటి రైల్వే ట్రాక్‌ను వేయడానికి భారతదేశం నుండి సహకరించాడు. అతను కొంత కాలం సాంగ్లీ స్టేట్‌లో చీఫ్ ఇంజనీర్‌గా, ఆ తర్వాత బొంబాయి మున్సిపాలిటీలో ఇంజనీర్‌గా ఉద్యోగం చేశాడు. బొంబాయి పట్టణంలోని చెత్తను పారవేయాల్సిన స్కావెంజర్ల దయనీయ స్థితిని అతను మొదటిసారి చూడటం ఇక్కడే. స్వీపర్లు నివసించాల్సిన అపరిశుభ్రమైన కాలనీలను చూసి చలించిపోయి, ముంబాయి ప్రజల కష్టాలను తీర్చడానికి తన శేష జీవితాన్ని అంకితం చేయాలని దృఢ సంకల్పంతో వారికి సేవ చేశాడు.

### తమిళనాడులో ఠక్కర్‌ను..!

"ఠక్కర్ బాపా" యొక్క తమిళ వెర్షన్ అయిన "అప్పా ఠక్కర్" అని పిలుస్తారు. బాపా చాలా పరిజ్ఞానం కలిగిన మేధావి. తరచుగా అతనిపై విసిరిన ప్రశ్నలకు తక్షణమే సమాధానమివ్వడం వల్ల, మద్రాస్ బాషా పదంలో "అప్ప టక్కర్" అని పిలవడంలో నిగూఢార్థం అన్నీ తెలిసినవాడు అని సంకేతం. ఆ తరువాత ఠక్కర్ తూర్పు ఆఫ్రికాలోని ఉగాండా (దేశం) రైల్వేలలో పనిచేశాడు. 1914లో ఉద్యోగానికి రాజీనామా చేసి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.

### అతను 1905లో గోపాల్ కృష్ణ గోఖలే..!

స్థాపించిన సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీలో 1914లో సభ్యత్వం తీసుకున్నారు. అంటరానితనం మరియు గిరిజనుల హక్కుల కోసం వాదించారు.1922లో భిల్ సేవా మండల్‌ను స్థాపించాడు. 1930 - 32 లలో అటవీ నివాసులైన గిరిజన ప్రజలను సూచించడానికి ఆదివాసీ అనే పదాన్ని ఠక్కర్ తొలిసారి ఉపయోగించాడు. 1932 హరిజన సేవక్ సంఘ్ ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఠక్కర్ చొరవతోనే భారతీయ ఆదిమజాతి సేవక్ సంఘ్ (1948) స్థాపించబడింది. ఒక సందర్భంలో మహాత్మా గాంధీ బాపాను హరిజనుల తండ్రి అని పిలిచారు. అస్సాంలోని అడవులు, గ్రామీణ బెంగాల్, ఒరిస్సాలోని కరువు పీడిత ప్రాంతాలు, గుజరాత్‌లోని భిల్ అడవులు మరియు సౌరాష్ట్రలోని హరిజన్ ప్రాంతాలు, మహారాష్ట్రలోని మహర్ ప్రాంతాలు, మద్రాస్‌లోని అంటరానివారు, ఛోటా నాగ్‌పూర్‌లోని కొండ ప్రాంతాలు, థార్‌పార్కర్ ఎడారి, హిమాలయ పర్వత ప్రాంతాలు, తీర ప్రాంతాలను ఠక్కర్‌బాపా సందర్శించారు. ట్రావెన్‌కోర్ తీర ప్రాంతాలలోని హరిజనుల సాధికారత సాధించడం ఠక్కర్ వల్ల సాధ్యమైంది. అనారోగ్యంతో ఠక్కర్ బాపా 1951, జనవరి 20న నిర్యాణం చెందారు. ఠక్కర్ బాపా తన జీవితంలో 35 ఏళ్లను మాత్రం హరిజనుల, గిరిజనుల సాధికారత కోసం అంకితం చేశారు.

### భారత ప్రభుత్వం 1969 లో..!

అతని గౌరవార్థం స్మారక స్టాంపును విడుదల చేసింది. ముంబైలోని బప్పా కాలనీ అనే ప్రసిద్ధ ప్రాంతం అతని పేరు మీద ఉంది. మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద, బాధిత,పూర్తిగా వెనుకబడిన గిరిజన సమాజానికి అంకితమైన సేవలకు అతని గౌరవార్థం ఠక్కర్ బాపా పేరిట అవార్డును ప్రవేశ పెట్టింది. మహారాష్ట్ర ప్రభుత్వం 2007లో ఠక్కర్ బప్పా ఆదివాసీ వస్తీ సుధారణ పేరుతో ఆదివాసీ గ్రామాలు, కాలనీలను మెరుగు పరచడానికి పథకాన్ని రూపొందించింది.

# పట్టణం నడిబొడ్డున ఏటీఎం చోరీ..!

* నిఘా నేత్రాలు నిద్రపోయాయా..?
* పర్యవేక్షణ కరువైందా..?
* పట్టణ కేంద్రంలో కాకుండా పక్కదారి పట్టిన పెట్రోలింగ్..?






**నాగిరెడ్డిపేట్,(పిట్లం) జనవరి12(ప్రజాజ్యోతి):** పిట్లం నడిబొడ్డున ఉన్న మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఏటీఎంలో దొంగలు చోరీ చేసి 17లక్షల 79 వేల రూపాయలు ఎత్తుకు పోవడం కామారెడ్డి జిల్లాలో సంచలనంగా మారింది. దొంగతనం చేసింది ఇక్కడి వారా..? అంతర్రాష్ట్రల నుంచి వచ్చారా అనే కోణంలో పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో ఈ నేరం పై పరిశోధన జరుగుతుంది. కాగా పిట్లం మండల కేంద్రంలో సీసీ కెమెరాలు పెట్టినప్పటికీ పిట్లం మండల కేంద్రం మొత్తం సీసీ కెమెరాలు పెట్టి కంట్రోలింగ్ వ్యవస్థను పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేశారు. ముఖ్య కూడళ్లలో జరిగే నేరాలు,ట్రాఫిక్ వ్యవస్థపై అప్పట్లో పోలీస్ లకు నిఘా ఉండడం మూలంగా కొంతమేరకు అయిన పోలీస్ లకు నియంత్రణ ఉండేది.రాను,రాను ఈ సీసీ కెమెరాల పనితీరు సరిగా లేకపోవడం,అక్కడక్కడ సీసీ కెమెరాలు పనిచేయక పోవడం,ఈ విషయాన్ని పోలీసులు సీరియస్ గా తీసుకోకపోవడంతో నేరాలపై పోలీస్ లకు నియంత్రణ లేకుండా పోయింది.నిత్యం పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు పెట్రోలింగ్ మరిచిపోయి వారికి ఎక్కడ లాభం ఉంటే అక్కడికే పెట్రోలింగ్ చేస్తున్నారు. కొంత కాలం ఇసుక ట్రాక్టర్ ల కోసం వెళ్లి డబ్బులు వసూలు కొరకు పెట్రోలింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఏది ఏమైనా పెట్రోలింగ్ చేయాల్సిన పోలీసులు పెట్రోలింగ్ చేస్తే మండల కేంద్రం నడి బోడ్డున గల ఏటీఎం లో దొంగతనం జరిగే అవకాశం ఉండేది కాదు అని మండల ప్రజలు అంటున్నారు. పెట్రోలింగ్ పై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఇప్పటికైనా వారిపై నిఘా పెంచాలని కోరుతున్నారు.




## ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఎంపి ప్రియాగాంధీ జన్మదిన వేడుకలు

* కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

**రామారెడ్డి జనవరి 12 (ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల ను ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యపరిచి ప్రజలకు చేరువలో సంక్షేమ పథకాలను వివరించి ఎన్నికలలో విజయం సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై ప్రచారం

**నాగిరెడ్డిపేట్,జనవరి12(ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆదివారం నాగిరెడ్డిపేట్ మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరాల కాలంలో చేపట్టినటువంటి ఆరు గ్యారంటీలతో పాటు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎల్ఓసీలు అత్యధికంగా మంజూరు చేయించి వాటికి నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే పంపిణి చేయడం జరిగిందని రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని జనవరి 26 తర్వాత రైతు భరోసా,అలాగే నూతన రేషన్ కార్డుల పథకాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని ఇది ప్రజా ప్రభుత్వం అని గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. మండల కేంద్రంలోఅంబులెన్సు లేక రోగులు అవస్థలు పడ్డారని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నూతన అంబులెన్సు ను మంజూరు చేయించి రోగుల సమస్య తీర్చాడని సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాయగౌడ్ నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రియతమ నాయకులు దివంగత మహమ్మద్ ఫరీదోద్దీన్

**✻ (మాజీ మంత్రి) ప్రేమపూర్వక మెగా జాబ్ మేళా**

**జహీరాబాద్, జనవరి 11( ప్రజాజ్యోతిన్యూస్)** మెగా జాబ్ మేళా 2025 జహీరాబాద్‌లో మొదటి సారి మన ప్రియతమ నాయకులు దివంగత మహమ్మద్ ఫరీద్ ఉద్దీన్ (మాజీ మంత్రి) ప్రేమపూర్వక స్మృతిలో 23 జనవరి 2025 గురువారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 వరకు వీరి సంరక్షకత్వం లో: మహమ్మద్ తన్వీర్ బి.సివిల్ (ఎక్స్ టి ఎస్ ఐ డి సి చైర్మన్) ఈవెంట్ ఆర్గనైజ్డ్ & సపోర్టెడ్: మహ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్ ఏరోనాటికల్ ఇంజనీర్ (ఏఐఎంఐఎం సీనియర్ నాయకుడు) మన్నన్ ఖాన్ (డెక్కన్ బ్లాస్టర్స్ చైర్మన్) సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది ఆసక్తి గలవారు ఫ్రెండ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్, తాండూరు రోడ్, జహీరాబాద్ ఎం ఎన్ సి లు & దేశీయ కంపెనీలు పాల్గొన బోతున్నాయి వివిధ ఉద్యోగ రంగాలు ఐటి ఉద్యోగాలు, నాన్ ఐటి ఉద్యోగాలు, బ్యాంకింగ్, కస్టమర్ సపోర్ట్, ఫార్మా, అగ్రికల్చర్, అకౌంటెంట్, అన్ని రకాల ఇంజనీరింగ్ ఉద్యోగాలు, టీచర్స్ ఉద్యోగాలు, ఫార్మసీ ఉద్యోగాలు, లాజిస్టిక్స్ ఉద్యోగాలు, కార్ డ్రైవర్ల ఉద్యోగాలు, టెక్నీషియన్, పికింగ్ ప్యాకింగ్, ఫీల్డ్ జాబ్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు మరెన్నో . ఈ జాబ్ ఫెయిర్‌లో అవసరమైన విద్య, 7వ, 10వ తరగతి - ఏదైనా డిగ్రీ, బీటెక్ , బిఇ, ఎంటెక్ , బి కామ్, బి ఎస్ సి, ఎం ఎస్ సి, ఐటిఐ డిప్లొమా,డి. ఫార్మ్ , బీఫార్మ్ , ఎం ఫార్మ్. ఏదైనా ఉత్తీర్ణత సాధించిన ఫ్రెషర్లు లేదా అనుభవజ్ఞులైన అభ్యర్థులు. స్పాట్ ఆఫర్ లెటర్‌లతో 100 కంటే ఎక్కువ కంపెనీలు పాల్గొనబోతున్నాయి. సివి యొక్క 10 కాపీలతో భారతదేశం నలుమూలల నుండి ఫ్రెషర్లు లేదా అనుభవం ఉన్న వారందరికీ మేము ఉద్యోగార్థులకు స్వాగతం. పలుకుతున్నాము ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూకు హాజరై, పాల్గొన్నాలని కోరుచున్నారు. మరిన్ని వివరాల కోసం 7993152408, 7799569751, 9346817857 ఈ నెంబర్ గల ఫోన్ నంబర్లను సంప్రదించాలని అన్నారు.

## జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ ఆవిష్కరణ



**జహీరాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )** తాలూకా ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ముదిరాజు ముద్దుబిడ్డ మెదక్ ఎంపీ కండక్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్ మరియు ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు తప్ప కుమార్ కుమార్ ముదిరాజ్ మరియు రాష్ట్ర నాయకులు సపందేవ్ ముదిరాజ్ చేతుల మీదుగా జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంగం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంగం అధ్యక్షులు పెద్దోడి శంకర్ ముదిరాజ్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి షికారి గోపాల్ ముదిరాజ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బోల్గరి సంగప్ప ముదిరాజ్ శ్రీశైలం ముదిరాజ్ గోపాల్ ముదిరాజ్ ప్రభు ముదిరాజ్ ఝరాసంగం మండల్ అధ్యక్షులు కార్యదర్శులు కోహిర్ మండల అధ్యక్షులు కార్యదర్శులు మొగుడంపల్లి మండల్ అధ్యక్షులు కార్యదర్శులు జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు రమేష్ జహీరాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ ఏ. మహేష్ జహీరాబాద్ యూత్ అధ్యక్షులు శివ ముదిరాజ్ తాలూకా సహాయ కార్యదర్శి ఎం.నరేష్ ముదిరాజ్ శాంతి నగర్ జోన్ కార్యదర్శులు జహీరాబాద్ పట్టణ కార్యదర్శులు అలాగే ముదిరాజ్ ముద్దుబిడ్డలు అందరూ పాల్గొనడం జరిగింది.

## హిందూ యోగి స్వామి వివేకానంద

**✻ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ (ప్రజాజ్యోతి ) 12 జనవరి,** స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాల్లో యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద గారి జన్మదినం సందర్భంగా అధికారులు మరియు జిల్లా యువజన నాయకులతో జిల్లా కలెక్టర్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి అందరికీ శుభాకంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. అని ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు అన్నారు. హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. అతిపిన్న వయస్సులోనే రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు నేటి యువతరం వారి భావనలు ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ముందు ఉంటున్నారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూనె మహేష్‌కు పరామర్శ

**✻ ఆర్థిక సహాయం అందజేసిన చందాపూర్ గ్రామ యువకులు**



**తొగుట జనవరి 12( ప్రజా జ్యోతి ):** తొగుట మండలం చందాపూర్ గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు నూనె మహేష్ ఇల్లు దగ్ధమైన విషయం తెలుసుకొని చందాపూర్ గ్రామ యువకులు మహేష్ ను పరామర్శించి,తక్షణ సహాయం కింద 21,000 నగదు అందించి, వారి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

# స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**✻ ఎమ్మెల్యే పట్లోల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ మరియు TPUS తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో శాసనసభ్యులు సంజీవరెడ్డి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారత కీర్తిని చాటిన వివేకానందుడు అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. బలహీనులతో సమాజ నిర్మాణం సాధ్యం కాదని అందరూ మానసిక శారీకా ఆరోగ్యవంతులై దేశ నిర్మాణంలో ముందు ఉండాలన్నారు. నేటి సమాజంలో యువత సామాజిక సేవలో ముందుండాలన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో దేశభక్తి సమాజం పట్ల బాధ్యతను నేర్పాలన్నారు. అందుకోసమే తామందరం 2006లో లైన్స్ క్లబ్ ను స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా తపస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సన్మానించి 2005 సంవత్సరం నూతన డైరీ అందజేశారు. ఇటీవల రాష్ట్రస్థాయిలో గణితంలో నైపుణ ప్రదర్శించి ఉత్తమ బహుమతిని సాధించిన వినయ్ కుమార్ ని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో చంద్ర శేఖర్ ఆచార్య, రాజ్ కుమార్,జైపాల్ రెడ్డి,రమేష్,చంద్రకాంత్, డాక్టర్ రాజయ్య, జగదీష్ ,రతన్ సింగ్, సుదర్శన్,చంద్రశేఖర్, రామ కృష్ణ రెడ్డి, కిషన్, మచందర్, సతీష్, వివిధ యువ జన సంఘాల వాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశ ఔన్నత్యాన్ని పెంపొందించిన మహనీయుడు



**✻ స్వామి వివేకానంద**
**✻ పిఆర్ టియు జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ**

మెదక్ (ప్రజాజ్యోతి ) భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ కొనియాడారు. పి ఆర్ టియు టిఎస్ హవెలి ఘనపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్వామి వివేకా నంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా శాఖ అధ్యక్షులు సుంకరి కృష్ణ మాట్లాడుతూ..స్వామి వివేకనంద యువతకు స్ఫూర్తి ప్రదాత, అని ,దేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద గారి జయంతి సందర్భముగా ఆయనతో విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు .వివేకానందుని జీవితం యువత ఆదర్శంగా తీసుకొని దేశ ఔన్నత్యాన్ని, పెంపొందించాలని మరియు ఆయన చెప్పిన మాటలు ముఖ్యంగా విద్యార్థి దశనుండే అమలు చేయాలని ఆయన కార్యక్రమను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యల్.మల్లారెడ్డి,రాష్ట్ర , జిల్లా బాధ్యులు. తాళ్ళ శ్రీనివాస్, శ్రీహరి, సంగమేశ్వర్, శ్రీనివాస్ రాజు, సంతోష్ కుమార్ తదితరులు. పాల్గొన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయి

**✻ ఝరాసంగం ఎస్ఐ నరేష్**



**జహీరాబాద్, జనవరి 12( ప్రజా జ్యోతి న్యూస్ )** క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ సంబంధాలు పెంపొందుతా యని ఝరాసంగం ఎస్ఐ నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని ఝరాసంగంలో కమల్ పల్లి హనుమన్న పాటిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ తన కుమారలు ఇశ్వర్ పాటిల్, విజయ్ పాటిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంకు ముఖ్యఅతిథు లుగా హాజరై క్రీడాకారులకు విన్నర్ రన్నర్ ప్రైజ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసముతో పాటు శారీర దారుఢ్యం పెరుగుతుందన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు సద్దాం, జావీద్, ఇసాం, కాజా మతిన్, లను అభినందించారు. క్రికెట్ ఫైనల్ పోటీలో పట్లూరు తండా టీమ్ ఝరాసంగం టీమ్ ల మధ్య పోటీ హోరా హోరిగా సాగింది. ఫైనల్ గా ఝరాసంఘం టీం పై పట్లూరు టీం ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, ఝరాసంగం సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు జగదీశ్వర్,పట్టణ అధ్యక్షుడు ఏజాజ్ బాబా యువ నాయకులు షేక్ సోయల్ మాజీ సర్పంచ్ లు కొల్లూర్ బసవరాజ్ పటేల్,ప్యాలవరం రాజ్ కుమార్ చిల మామిడి గోపికృష్ణ, ఈదులపల్లి బసవరాజ్ పాటిల్, భోజ నాయక్ తండా కిషన్ మాజీ ఉప సర్పంచ్ లు ఎంఎ అమిద్ మాణిక్ యాదవ్, శివశంకర్ నాయకులు చి ఎచ్ నాగన్న తీన్మాన్ మల్లన్న టీం కన్వీనర్ బి. నర్సింలు పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సిములు నాయకులు గంగారాం నర్సిములు, ప్రవీణ్ పాటిల్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మోసాలకు మారుపేరు కాంగ్రెస్ ప్రభుత్వం

**✻ ఇందిరమ్మ రాజ్యమంటూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గుండాయిజమా**
**✻ రైతు భరోసా 15000 ఇస్తామనిమాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**✻ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు భరోసా 15000 రూపాయలు ఇస్తామని ఇప్పుడు 12000 రూపాయలు ఇస్తామనడం సరైనది కాదు**
**✻ బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి**



**రాయపోల్ జనవరి12(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో గుండాయిజమా అని బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి దౌల్తాబాద్ మండల సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూయాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసి ఫర్నిచర్ ను ధ్వంసం చేయడం సిగ్గు చేటు అని ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చి తెలంగాణలో గుండారాజ్యం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తల జోలికి వస్తే తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు.తమ పార్టీ నాయకులు వేసిన ప్రశ్నలకు జవాబు చెప్పలేని కాంగ్రెస్ నాయకత్వం దాడులు చేయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. సీఎం రేవంత్ మాటలతో దాడులు చేస్తుంటే ఆ పార్టీ నాయకులు భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వంలో కానీ ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆయన అన్నారు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు ఆత్మహత్యలు మళ్లీ మొదలైనాముఖ్యమంత్రికి మనసు రావడం లేదా అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఆత్మహత్యల పరంపర కొనసాగింద న్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అదే కొనసాగుతుందని మండిపడ్డారు.అధికారం చేతిలో ఉన్నదని గూండాగిరీ ప్రదర్శించడం సిగ్గు చేటు అని చెప్పారు.అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని గెలుపు ఓటమి సహజం అని చెప్పారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.బి అర్ ఎస్ పార్టీ కార్యాలయాల పై దాడి చేయడం కాదుమీరు ఎలక్షన్ మందు ప్రకటించిన ఆరు గ్యారంటీ లు అమలు చేయడం పై దృష్టి పెట్టాలని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఉప్పరి స్వామి డిమాండ్ చేశారు.

# ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల భర్తీకి కృషి చేస్తాం



**✻ఎంపీ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి):** ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల భర్తకి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని జుజాల్ పూర్ గ్రామంలోని ఇదారా ఇమ్దాదుల్ ఉలుమ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అధ్యాత్మిక మహాసభలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హాఫేజే ఖురాన్ పూర్తి చేసుకున్న 21 మంది విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2005లో ప్రారంభమైన జుజాల్ పూర్ మదర్సా 20 సంవత్సరాలు పూర్తి చేసుకొని సామరస్యంగా పిల్లలకు నాణ్యమైన విద్య, భోజనంతోపాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ట్రస్ట్ కు అభినందించారు. గుర్తింపు లేని ఇధారాలకు ప్రభుత్వం గుర్తింపునిచ్చి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఖాళీ ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల పోస్టులు కూడా భర్తీ చేస్తామన్నారు. ఎంపీ నిధుల ద్వారా లైట్లు, ఎమ్మెల్యే నిధుల ద్వారా రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ మౌలానా అబ్దుల్ ఖవి ఎంపీ, ఎమ్మెల్యేలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్, కౌన్సిలర్లు వివేకానంద, హనుమాండ్లు, జుజాల్ పూర్ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు తాహెర్, మాజీ ఎంపీటీసీలు ముంతాజ్, పండరీ రెడ్డి, నాయకులు రహీం, ట్రస్ట్ బాధ్యులు అబ్దుల్ నాయిమ్, ముఫ్తి అనస్, ఖాయుమ్, నజీర్, సయీద్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని దానాలలో కన్నా రక్తదానం చాలా గొప్పది

**✻ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహిద్, ఓం ప్రకాష్**

**నారాయణఖేడ్, (ప్రజా జ్యోతి):** అన్ని దానముల కన్నా రక్తదానం గొప్పదని, రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలు కాపాడవచ్చు అని బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు ముజాహిద్ ఓం ప్రకాష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పల్లవి మోడల్ స్కూల్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 45 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గ దర్శకుడు, భారత దేశ ఖ్యాతిని, సంస్కృతి సాంప్రదాయాల విలువలను ప్రపంచంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఆదర్శవంతుడు స్వామి వివేకానంద అని అన్నారు. రక్తదానం చేసిన యువకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మునీర్, బ్లడ్ డోనర్స్ సభ్యులుసంతోష్ రావు, బంగారాజు, దశరథ్ కురుమ, పుండరికం, వైద్య సిబ్బంది, డాక్టర్ అరుణశ్రీ, విజయ్, సత్యనారాయణ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల నూతన కమిటీ ఎన్నిక



**చిన్నకోడూర్, జనవరి12 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి నూతన కమిటీలు మండల కమిటీ ఎన్నిక మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లమారి రంగరాజు మాదిగ, అధికార ప్రతినిధి కొలమద్ది రంజిత్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జంగంపల్లి రాజు మాదిగ, కార్యదర్శి కొమ్మురాజు మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షులు సైదులు అరుణ మాదిగ , ప్రధాన కార్యదర్శి కొమ్మురాజు మాదిగ,ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ,ఎంఎస్పి అధ్యక్షులు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉండి పదవులు ఇచ్చి నందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి నాయకులు, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతు లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారంలో ప్రజాజ్యోతి ముందంజ



**తొగుట జనవరి12 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రజాజ్యోతి దినపత్రిక ముందు ఉంటుందని మాజీ ఎంపిటిసి కంకణాల నర్సింలు అన్నారు. ఆదివారం తొగుట మండలం వెంకట్రావ్ పేటలో 2025 ప్రజాజ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజా సమస్యలు వెలికితీయడంలో ప్రజా జ్యోతి దినపత్రిక ముందుంటుందని పేర్కొన్నారు తక్కువ సమయంలోనే ప్రజల మందనాలు పొందిన పత్రికగా పేరుగాంచిందని వివరించారు ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి సమస్యల పరిష్కారం కోసం అక్షరాయుధం చేయాలని కోరారు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట సంక్రాంతి

**- కేబీ పౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**
**- పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య**

**జగదేవపూర్:జనవరి12(ప్రజాజ్యోతి)**సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ సంక్రాంతి అని కేబి ఫౌండేషన్ చైర్మన్, పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం కేబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిగుల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు ముగ్గుల పోటీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ప్రతిబింజేలా గంగిరెద్దుల ముగ్గులు, హరిదాసుల కథలు, చెరుకు గడలు, పాలపొంగులు, గాలిపటాలతో కూడిన అందమైన ముగ్గులు వేశారు. ప్రథమ స్థానంలో కల్పన, ద్వితీయ స్థానంలో మానస, తృతీయ స్థానంలో సుహాసిని ప్రతిభ చాటారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవ పండుగ సంక్రాంతి పండుగ అని వివరించారు. చేతికందిన పంటలు ఇంటికి చేరిన వేళ ..సిరి సంపాదాలతో కళ కళలాడే పండుగే మకర సంక్రాంతి అన్నారు. పిల్లల గాలిపటాలు, మహిళల రంగువల్లులు, పశువుల పండగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే యివకులకు సోమవారం క్రికెట్ టోర్నమెంట్, మంగళవారం కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఉపాధ్యాయులు శంకర్, రమాదేవి, నాయకులు మల్లేశం, కిష్టయ్య, కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు, జర్నలిస్టులు పరశురామ్, నరేష్ యూత్ సభ్యులు అశోక్ ప్రకాష్ స్వామి క్రిష్ణ రెడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద : ఎస్సై విఠల్ రెడ్డి

తాండూర్ జనవరి 12:- ప్రజా జ్యోతి :- తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామంలో స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి



హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సై విఠల్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకనంద స్ఫూర్తి ప్రధాత అని పేర్కొన్నారు. స్వామి వివేకానంద సూచనలను ఎంతోమంది యువతకు ఆదర్శనీయమన్నారు. భారత దేశ ఔనాత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అపర మేధావి చైతన్య మూర్తి స్వామి వివేకానంద అని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కరన్ కోట్ మాజీ ఉప సర్పంచ్ హేమంత్, కుమార్, యూత్ నాయకులు బోయ అశోక్ కుమార్, సుధాకర్ గౌడ్, జగదీష్,హన్మంత్ ఉమేష్, పలువురు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఎంపీ పార్టీ పార్టీ ఆధ్వర్యంలో ... స్వామి వివేకానంద, జీజా బాయి 427 వ జయంతి

**- నివాళులు అర్పించిన బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్**

పరిగి, జనవరి 12 (ప్రజాజ్యోతి):
బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ మాతృమూర్తి రాజమాతా తన కొడుకు ఛత్రపతి శివాజీని చక్రవర్తిని చేయడమే కాకుండా, సమస్త భారతదేశ మహిళలకు





బ్రాహ్మణుల ద్వారా రాయబద్ధ మనుస్మృతి గులాంగిరి నుండి విముక్తిని అందించిన సామాజిక, రాజకీయ గురువు రాజమత జీజాబాయి అని బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ అన్నారు.
రాజమత జీజాబాయి 427 వ జయంతి అదేవిధంగా స్వామి వివేకానంద జయంతిని పాత్లావత్ గట్యా నాయక్ పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శూద్ర, అతిశూద్రులకు ఆయుధ నిరకరణ ఉన్న రోజుల్లో కత్తి చేత పట్టించి, బ్రాహ్మణ ధర్మమైన మనుస్మృతిని ఎదిరించి, ఈ దేశం లో సమానత్వం రావాలంటే బ్రాహ్మనిజాన్ని కుక్కటి వేళ్ళతో సహా పికి వెయ్యాలి అప్పుడే సమానత్వం వస్తుంది అని అన్నారు. మహనీయుల జయంతి సందర్భంగా పరిగి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మూల వాసులందరికి హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ యూవత మహనీయుల అడుగుజాడల్లో నడువాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్ నాయక్, బీఎంపీ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, జేఏసీ జిల్లా అధ్యక్షులు ముకుంద నాగేశ్వర్, బీఎంపీ దోమ మండల అధ్యక్షులు కేతావత్ రవీందర్ నాయక్, యువ నాయకులు యం శ్రవణ్ కుమార్, బాలకృష్ణ నాయక్, శ్రీను, యం రవీందర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## యాలాల మండల బిజెపి పార్టీ అధ్యక్షునిగా దేవనూర్ మాజీ సర్పంచ్ శివ కుమార్ ను ఎన్నిక

యాలాల్ జనవరి 12 ప్రజాజ్యోతి:
వికారాబాద్ జిల్లా యాలాల మండలం బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా దేవనూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శివకుమార్ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు యలల మండల ముఖ్య నాయకులకు అందరికీ కార్యకర్తలకు ధన్యవాదాలు మండలంలో ఉన్న పార్టీ కార్యకర్తలను నాయకులను కలుపుకొని బిజెపికి మండలంలో



పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బిజెపి జెండా నీ ఎగుర వేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరించిన కాలె యాదయ్య**

చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):
గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ, బీసీ జనరల్ విద్యార్థులకు 5వ తరగతి నుండి9వ తరగతికి గురుకుల ఎంట్రన్స్ పరీక్ష గురించి ప్రభుత్వం నిర్వహించే కామన్ ప్రవేశపరీక్షకు అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గురుకులాలు పేద విద్యార్థులకు ఉత్తమ విద్య అందించే విద్యా నిలయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వామ్మో ఆ ఊర్లో విషపు నీళ్లు !

-గుట్టు చప్పుడు కాకుండా జిప్సం తయారీ
-కలుషితమవుతున్న భూగర్భ జలాలు -పట్టించుకోని అధికారులు

తాండూర్ జనవరి 12 ప్రజా జ్యోతి :-
వామ్మో ఆ ఊర్లో ఎటు చుసిన మంచినీళ్లు విషపు నీళ్లుగా మారాయి. ఇది నిజం పంపు మోటర్ల (బోరింగ్)ల నుండి వచ్చిన నీటిని పట్టుకొని వాసన చూస్తే అచ్చం ఏదో ఆయిల్ తో కూడిన విషపు వాసన వస్తుంది.



అభం శుభం తెలియని చిన్నారులకు దాహం వేసిన సమయంలో గ్రామపంచాయతీ వద్ద ఉన్న బోరు వద్దకు వెళ్లి అవే విషపు నీళ్లను సేవించడం అలవాటుగా మార్చుకున్నారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గుంత బాస్పల్లి గ్రామంలోని బోరు బావుల నుండి విషపు వాసనతో కూడిన ఏదో ఆయిల్ కలిసిన నీళ్లు వస్తున్నాయి. ఆ గ్రామానికి సరిహద్దు ప్రాంతాలైన కరణ్ కోట్ గ్రామ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ భూములతో పాటు మల్కాపూర్, మిట్టబాస్పల్లి గ్రామ శివారులోని భూములలో గుట్టు చప్పుడు కాకుండా జిప్సం తయారీ కొనసాగిస్తున్నారు నిర్వాహకులు. ఇంత జరిగినా కూడా రాజకీయ ప్రోత్బలంతో ఉన్న జిప్సం తయారీ నిర్వాహకుల వత్తిడి కారణంగా అటువైపు అధికార యంత్రం కన్నెత్తి కూడా చూడని దుస్థితి నెలకొంది. అమృతం లాంటి నీటిని సేవించిన ఆ గ్రామ ప్రజలు ప్రస్తుతం విషపు నీళ్లను సేవించే పరిస్థితి దాపురించిందని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పంపు చెట్ల తో పాటు గ్రామంలో మంచినీటి సరఫరాకు వేసిన బోర్ మోటర్లలో ఎక్కడ చూసినా విషపు నీటినే చిమ్ముతున్నాయి. గ్రామ సరిహద్దులో కొనసాగుతున్న జిప్సం కంపెనీలను మోసివేయాలంటూ నిరసన ధర్నాలు చేపట్టిన ఫలితం లేదని గ్రామ ప్రజలు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో ప్రజలకు మభ్యపేందుకు రాజకీయ నాయకులతోపాటు అధికారి యంత్రాంగం



ఇచ్చిన హామీ అక్కడితోనే ఆగిపోయినట్లు గ్రామ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు దాహం తీర్చుకునేందుకు ఆ నీటినే సేవించే పరిస్థితి ఉంది. కూలీ పనులు చేసుకుని పూట గడిపే ఆ కుటుంబాలలో జరగరానిది ఏదైనా జరిగితే ఏం చేయాలో కూడా తెలియని పరిస్థితి నెలకొందని గ్రామ ప్రజలు చెప్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనుల కోసం వెళ్లిన కూలీలకు సైతం చర్మవ్యాధులు వస్తున్నాయని చెప్తున్నారు. గ్రామం పైన అధికారులు స్పందించకపోతే ఆ ఊరు ప్రజలు మొత్తం విషపు నీళ్లనే వాడుకోవలసిన అంధకార దుస్థితి నెలకొంది. జిప్సం తయారీకి ప్రభుత్వ అనుమతులు రద్దు చేసినప్పటికీ గుట్టుగా జిప్సం తయారీని కొనసాగిస్తున్నారు నిర్వాహకులు. ఇదేంటని ఎవరో ఒకరు అడగడానికి వెళితే ఏం చేసుకుంటారో చేసుకోండని భయాందోళనకు గురి చేస్తున్నారని గ్రామ ప్రజలు చెప్తున్నారు. ఇప్పటికైనా భూగర్భజల అధికారులతో పాటు పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయ్యి గొంతుకల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


జాతీయ మాదిగ కళామండలి అధ్యక్షుడు ఎన్ వై అశోక్

బషీరాబాద్ జనవరి 12 ప్రజా జ్యోతి
హైదరాబాద్ నగరంలో ఫిబ్రవరి 7న జరగబోయే వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ మాదిగ కళామండలి వేదిక అధ్యక్షుడు ఎన్ వై అశోక్ అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొనిగేరి నరసింహులు, ఎమ్మెస్ జిల్లా ఉపాధ్యక్షుడుకృష్ణ మాదిగ,జిల్లా



అధికార ప్రతినిధి ప్రకాష్ మాదిగ, ఆధ్వర్యంలో శనివారం రోజు వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి సంబంధించిన ప్రదర్శన రథం బషీరాబాద్ మండల కేంద్రంలో కి రావడం జరిగింది. భారీగా డబ్బులతో స్వాగతం పలికి జాతీయ మాదిగ మండలి ఎన్ వై అశోక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మండల కేంద్రంలో రథోత్సవంతో ర్యాలీగా జీవన్గి గ్రామానికి చేరుకొని అక్కడ జీవన్గి గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, యువకులు బర్కాల నుంచి గాంధీ బొమ్మ వరకు భారీగా డప్పులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంలో జాతీయ మాదిగ కళామండలి వేదిక అధ్యక్షుడు ఎన్ వై అశోక్ అన్న మాట్లాడుతూ మందకృష్ణ మాదిగన్న 30 సంవత్సరాలు ఏబిసిడి వర్గీకరణ గురించి పోరాటం చేయడం జరిగింది ఎందుకంటే 59 కులాల్లో ఒక్క కులానికి మాత్రమే అన్ని పాలాలు అందుతున్నాయి మిగతా 57 కులాలు నష్టపోతున్నాయని నినాదంతోనే మిగతా కులాలకు కూడా న్యాయం జరగాలని ఒక సిద్ధాంతం తోని న్యాయం జరగాలని వారి పోరాటమని పేర్కొన్నారు. అదేవిధంగా ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఏబిసిడి వర్గీకరణ న్యాయబద్ధమైందని ఏబిసిడి వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చని ధర్మాసనం తీర్పు ఇచ్చింది కానీ ఇక్కడ మన అన్నదమ్ములైనటువంటి మాల కులస్తులు అడ్డు వేయడం జరుగుతుందని కాబట్టి ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు బషీరాబాద్ మండలం నుంచి జీవన్గి, గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని ప్రతి ఒక్కరు డబ్బుతో నగరానికి చేరుకుని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అక్కడనుండి రథం మర్పల్లి గ్రామానికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మాదిగ,ఆనంద్ మాదిగ కిష్టప్ప





మాదిగ, ప్రకాష్ మాదిగ, శివాజీ మాదిగ, మహేందర్ మాదిగ,అంజిలప్ప మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆశన్న మాదిగ, పేర్కాంపల్లి వెంకట్ మాదిగ, సునీల్ మాదిగ, జగదీష్ మాదిగ, పరుశురాం మాదిగ,భీమప్ప మాదిగ, గోపాల్ మాదిగ, శ్రీశైలం మాదిగ, బసప్ప మాది, సుభాష్ మాదిగ, నర్సింలు మాదిగ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంఆర్పీఎస్, ఎం.ఎస్.పి, అనుబంధ సంఘాలు, వివిధ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు, గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలి

- దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయులు వివేకనందుడు
- ముఖ్య అతిథి అయ్యగారి గోపాల్ ఆచార్య
- చేవెళ్లలోని కెజిఆర్ గార్డెన్ లో ఘనంగా వివేకానంద జయంతి, కళాశాల వార్షికోత్సవం

చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):
యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని అయ్యగారి





గోపాల్ ఆచార్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్ లో స్వామి వివేకానంద జయంతి, వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ను కళాశాల ప్రిన్సిపాల్ సి. జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సి. ఇంద్రాసేనా రెడ్డిల అధ్యక్షతన నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గోపాల్ ఆచార్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్కిటెక్ట్ మహేష్ గౌడ్, ఎన్. ఆర్. ఐ వెంకట రమణ రెడ్డి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అనంతరం ముఖ్య అతిథి అయ్యగారి గోపాల్ ఆచార్య మాట్లాడుతూ..... ప్రపంచ యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అన్నారు.అందుకే ఆ మహానుభావుడి పుట్టిన రోజును ఏటా 'జాతీయ యువజన దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నామన్నారు. వివేకానందుని ఆశయ సాధనకు పాటు పడాలని,వివేకానందుని స్ఫూర్తితో మెలగాలన్నారు. మన దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడన్నారు. నేటితరం యువతకు స్ఫూర్తి ప్రదాత, ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడని తెలిపారు. యువత చెడుమార్గాన్ని వదిలి.. మంచి మార్గంలో నడవాలన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. అనంతరం కళాశాల పూర్వ విద్యార్థులు తెలంగాణా ప్రభుత్వం నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల్లో తమ ప్రతిభను కనబరిచి ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరంభ టౌన్షిప్ కాలనీవాసులకు అండగా ఉంటా: రాగం నాగేందర్ యాదవ్

మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా.. కార్పొరేటర్

శేరిలింగంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆరంభ టౌన్షిప్ లో ఇటీవల జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ..అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి నూతనంగా ప్రెసిడెంట్ గా ఎన్నికైన లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ గా సత్యనారాయణ, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఐక్యమత్యంతో ఉంటూ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని,అప్పుడే ఆరంభ టౌన్షిప్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అసోసియేషన్ నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు



తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు పారిశుధ్యం, తదితర డిమాండ్ లను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా వారు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ఆరంభ టౌన్షిప్ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరంభ టౌన్షిప్ ప్రెసిడెంట్ లక్ష్మయ్య, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్,జాయింట్ సెక్రటరీ సుధా, ట్రెజరర్ రాజేంద్ర ప్రసాద్, జాయింట్ ట్రెజరర్ రాజీవ్ కుమార్, కాంచన కృష్ణ, గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**
**- యువత వివేక నంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**
**- చేవెళ్లలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే**

చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):
యువత చేతుల్లోని రేపటి దేశ భవిష్యత్తు ఉందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే



యాదయ్య అన్నారు. ఆదివారం వివేకనంద 162వ జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నేటి యువతతోనే రేపటి దేశ భవిష్యత్తు అని అన్నారు. యువత వివేకానంద మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో ముందుకు సాగాలన్నారు. దేశ సమగ్రతను కాపాడుతూ ఎల్లవేళలా దేశ సేవకు సిద్ధంగా ఉండాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గ యువతీ యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేసారం రమేష్ గౌడ్, పొట్ట దయాకర్, జనార్ధన్, పడాల రాములు, ఏఎంసీ డైరెక్టర్ నరేందర్, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

చేవెళ్ల జనవరి 12(ప్రజా జ్యోతి):
చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు అప్పలనాయుడు స్వరూప్ రెడ్డి నాగరాజు శ్రీనివాస్ వినోద్ సేథ్




బంగారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో గో పూజలు చేసి భోగిమంటలు వేయడంతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. చక్కెర పొంగలి చేసే పోటీలు ఎడ్ల బండ్ల రైడ్స్ విద్యార్థులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలతో అందరిని అల్లరించారు. పాఠశాలలో విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ సందడిగా గడిపారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులకు బోధనీతుల సిబ్బందికి కుటుంబ సభ్యులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పండుగలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతికలనీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్ మోని, స్నేహలత, స్టాఫ్ సెక్రటరీ కూన బెహరా, కే సంగీత సిబ్బంది పాల్గొన్నారు

## స్వామి వివేకనంద జయంతి వేడుకలు

ప్రజా జ్యోతి : రాయికల్ జనవరి 12:
వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా



పూలమాలవేసి మహనీయుని స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ వివేకానంద అడుగుజాడల్లో యువత నడవాలని వివేకానందుని ఆదర్శంగా తీసుకొని యువత చెడు దారి పట్టకుండా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసిన కొమిరెడ్డి లింగారెడ్డి

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 12, ప్రజా జ్యోతి:
ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, న్యాయవాది కొమి రెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కోసి మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ



కార్యక్రమంలో లింగ రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి మరియు పేద వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పక్షాన చేసిన సేవలను కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు కంబ నాగరాజు, పెద్దా పూర్ కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి నాగేశ్వర్ రెడ్డి, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోని బాలయ్య, రైతు జిల్లా నాయకులు సుర కంటి నారాయణరెడ్డి, రాజరాజేశ్వర ఆటో కన్సల్టెంట్ చైర్మన్ కొమ్ముల వెంకటరెడ్డి, రిషిత ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ పుడుకరం ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి కథనానికి స్పందన లభించింది

-తార్ రోడ్డు పనులు ప్రారంభించిన అధికారులు

మల్లాపూర్ డిసెంబర్ 12,ప్రజాజ్యోతి:




ప్రజాజ్యోతి దిన పత్రికలో బుధవారం చీ... చీ.. ఇదేమి రోడ్డు దుమ్మెత్తి పోస్తున్న మోగిలిపేట రోడ్డు అనే శీర్షిక తో ప్రచురితమైన కథనానికి ఆర్ అండ్ బి అధికారుల స్పందన లభించింది. ఆదివారం మల్లాపూర్ మండలం మోగిలిపేట గ్రామంలో తార్ రోడ్డు నిర్మాణానికి అధికారులు పనులను ప్రారంభించారు. తార్ రోడ్డు పనులను ప్రారంభించడంతో మోగిలిపేట గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, ప్రజాజ్యోతి దినపత్రికకు ప్రజలు అభినందనలు తెలిపారు.

## కోరుట్ల తహాశీల్దార్ ఇట్యాల కిషన్ ను పరామర్శించిన డాక్టర్ పేట భాస్కర్

కోరుట్ల జనవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి
కోరుట్ల తహాశీల్దార్,రచయిత ఇట్యాల కిషన్ తండ్రి ఇట్యాల వెంకటయ్య ఈమద్యనే మృతి




చెందగా ఆదివారం తన స్వంత గ్రామమైన ఓదెల మండలం కనగర్తిలో జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ స్థానిక సిపిఐ నాయకులతో కలిసి పరామర్శించారు.
ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మృతి చెందిన ఇట్యాల వెంకటయ్య రైతు సంఘం నేతగా కనగర్తి ప్రాంతంలో సుపరిచితుడని తండ్రి ఆశయాలు పునుకుపుచ్చుకొని ఎదిగిన తహాశీల్దార్ ఇట్యాల కిషన్ రచయిత గా రచించిన 'ధరణి కథలు' లను ఈసందర్భంగా ఆవిష్కరించడం అభినందనీయమని పేట భాస్కర్ కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఐ దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్, సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథం, సుతారి రాములు, రామిల్ల రాంబాబు, సాంబారి మహేష్ ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పతంగులు ఎగిరేసేటప్పుడు పిల్లలపై నిర్లక్ష్యం వద్దు

సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి: డిఎస్పి అడ్లూరి రాములు.

మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 12, ప్రజా జ్యోతి:
మెట్ పల్లి పట్టణంలోని డి ఎస్పి కార్యాలయంలో సంక్రాంతి పండుగ




సందర్భంగా డిఎస్పి అడ్లూరి రాములు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్ ఐ కిరణ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ.... కోరుట్ల, మెట్ పల్లి డివిజన్ ప్రజలకు ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరావేసె క్రమంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహారించాలని పెద్ద భవనాలు, కరెంటు కు దూరంగా ఉండాలని సూచించినారు, ముఖ్యంగా చైనా మాంజను వినియోగించకూడదని దాని వల్ల ప్రజల ప్రాణాలు పోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వం చైనా మాంజను నిషేధించిందని అన్నారు. ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు దొంగతనాలు జరగకుండా ఉండాలంటే ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇచ్చి ప్రజలు సహకరించగలరని తెలిపినారు. కోడిపందాలకు ఇతర వ్యాసనాలకు ప్రజలు దూరంగా ఉండి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

## పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి వేడుకలు

కోరుట్ల జనవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి
కోరుట్ల పట్టణ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం యువత ఆధ్వర్యంలో పద్మశాలి కళ్యాణ భవనం లో పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్, గౌతమ్ హై స్కూల్, సిద్ధార్థ విద్యాలయం, లిటిల్ జీనియస్ హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్, సాయి జీనియస్ స్కూల్, గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేషం , సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ , మరియు న్యాయ నిర్ణేతలుగా తాటికొండ విశాల్, సంకె మహేష్ పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ , యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ , కార్యనిర్వాహక అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ కార్యదర్శి జిల్లా ధనంజయ , జిల్లా నాయకులు ముల్క ప్రసాద్ సంఘ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, కార్యవర్గ సభ్యులు ఎక్కలదేవి రామచందర్,యువత ఉపాధ్యక్షులు బండి సురేష్, సహాయ కార్యదర్శి రాడం మహేందర్, కోశాధికారి రుద్ర విగ్నేష్, కార్యవర్గ సభ్యులు గాజెంగి మనీష్ కుమార్ , కటుకం శివకుమార్, బాసని




రాజు, బైరి ఆనంద్, సంఘ నాయకులు రుద్ర సురేష్, గుంటుక ప్రశాంత్, మ్యాకల గంగా ప్రసాద్, జిగిజర్ల శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హానికరమైన 'కోనో కార్పస్' చెట్లను వెంటనే తొలగించండి.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దయాల ఓంప్రసాద్ డిమాండ్.

కరీంనగర్ టౌన్, జనవరి 12, (ప్రజాజ్యోతి)
నగరంలో రోడ్ డివైడర్ మధ్యన నాటిన 'కోనో కార్పస్' చెట్లను వెంటనే తొలగించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఉ



ద్యమకారులు, న్యాయవాది, సైకాలజిస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాల ఓంప్రసాద్ అధికారులను డిమాండ్ చేశారు. చూడడానికి అందంగా కనిపించే ఈ కోనో కార్పస్ (డెవిల్ ట్రీ) చెట్ల వల్ల ప్రజలకు శ్వాస కోస, ఆస్తమా సమస్యలు ఎదురవుతాయని, పర్యావరనానికి కూడా ముప్పు కలిగించే ఈ చెట్లపై పక్షులు కూడా వాలవని ఓం ప్రసాద్ అన్నారు. సాధారణంగా పచ్చగా, ఏపుగా పెరుగుతాయని, ఈచెట్లు చూడటానికి అందంగా కనిపిస్తున్నా అవి చాలా డేంజర్ అని అన్నారు. ఈ చెట్లను నర్సరీల్లో, రోడ్డు డివైడర్ల మధ్యలో కూడా పెంచుతుంటారని, ఈ మొక్కను నాటిన కొన్ని వారాల్లోనే ఏపుగా పెరుగుతుందని, ఈ చెట్ల వేర్లు భూగర్భంలోకి ఏకంగా 80 మీటర్ల లోతులోకి వెళ్లి నీళ్లు తాగేస్తుందని , తద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోతాయని అన్నారు. గతంలో విశాఖపట్నంలో ఈ చెట్ల వల్ల ఆరోగ్యపరంగా సమస్యలు వస్తాయని స్థానికులు ఫిర్యాదు కూడా చేశారని, కాకినాడలో కూడా ఈ చెట్లను తొలగించాలని ఆంధ్ర ప్రదేశ్ ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారని ఈ సందర్భంగా ఓం ప్రసాద్ గుర్తు చేశారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఈ విషపూరితమైన చెట్లను వెంటనే తొలగించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సంబంధిత అధికారులను ఓం ప్రసాద్ కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

27యేళ్లతరువాత ఒకే వేదికపై కలయిక

సైదాపూర్ మండలం ప్రజా జ్యోతి జనవరి 12:
ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర చాలా కీలకం, ఆటపాటలు, చిలిపి చేష్టలు, కష్టం, సుఖం ఇలా ఏదైనా కానీ మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేది ఒక స్నేహం మాత్రమే.
ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి వెన్నంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హొదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు 40మంది విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 1997–98 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది. రెండున్నర దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు, ఎక్కడెక్కడో స్థిర పడిన కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. అనంతరం గురువులను శాలువాలు, మెమొంట్ లతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు



అలరించాయి. ఈ కార్యక్రమంలో గురువులు విడపు శ్రీనివాస్, వేణుగోపాల్ , రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, రవిందర్, సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి,పూర్వ విద్యార్థులు మొలుగూరి తిరుపతి, దొరికేన కిషన్, నారగోని స్వామి, వర్నే చోక్కరావు, రమాదేవి, మల్లేశ్వరి, స్వరూప, కవిత, సరిత, పద్మ, గట్టయ్య, రమేష్, మల్లారెడ్డి, రాజిరెడ్డి, రవిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత కీర్తిని ప్రపంచానికి తెలియజేసిన యువస్ఫూర్తి వివేకానంద

చొప్పదండి, జనవరి 12 (ప్రజా జ్యోతి):
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ , చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏబీవీపీ స్టూడెంట్ ఫర్ సేవ రాష్ట్ర కోకన్వీనర్ సందనవేని ఓమేష్ మాట్లాడుతూ
ప్రపంచ మహాసభలో వివేకానందుడు చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోయిందని అన్నారు. ఆయన ప్రసంగంతో విశ్వమంతా భారత కీర్తి వ్యాప్తి చెందినదని, అప్పటి నుండి ఇప్పటివరకు యావత్ జాతి గర్వంగా తలెత్తుకునేలా చేసిన ఘనత వివేకనందకు దక్కిందని చెప్పారు. 19వ శతాబ్దపు



భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక నాయకుడు, గొప్ప ఆలోచనాపరుడు, వక్త, కవి, యువతకు మార్గనిర్దేశకుడని కొనియాడారు. ప్రపంచ పునరుత్పాదకతకు యువతను చోదకశక్తిగా ఆయన భావించారని తెలిపారు.. యువతలో నిక్షిప్తమై ఉన్న నిగూఢమైన శక్తిని ఉదాత్తమైన ఆదర్శాల వైపు మళ్లించడం ద్వారా సమాజంలో గొప్ప పరివర్తన తీసుకురావచ్చని నమ్మిన దేశభక్తుడని వివరించారు. వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం వంటివి యువత అభివృద్ధికి అవసరమనే విషయాన్ని బలంగా ప్రచారం చేసిన దార్శనికుడన్నారు. ఆధునిక విద్య, ఆధ్యాత్మిక జ్ఞానాల చక్కటి సమ్మేళనాన్ని పెంపొందించు కోవాలని యువతను ప్రోత్సహించారని అభిప్రాయపడ్డారు. విద్యావ్యవస్థ జ్ఞానాన్ని అందించడంతోపాటూ సామాజిక బాధ్యతనూ, స్వావలంబననూ పెంపొందించాలని వాదించిన ధీశాలిగా అభివర్ణించారు. వివేకానందను ఆదర్శంగా తీసుకొని దేశంకోసం పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఫ్ డి కన్వీనర్ మునగంటి రాజు, టౌన్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ మునిగంటి వెంకటేష్ , టౌన్ వైస్ ప్రసిడెంట్ పిట్టల శ్రీను,మణికంఠ, శేఖర్,కైఫ్, సాయి, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు .

## స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు

రాయికల్,జనవరి 12 , ప్రజాజ్యోతి
నేడు స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని రాయికల్ మండల్ , అల్లీపూర్ గ్రామంలో వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు%ొ% క్లబ్ మిత్రులు మాట్లాడుతూ %ొ% వివేకానందుడు నాటి తరాల నుండి వస్తున్న యువతకు ఆదర్శంగా నిలిచారు..అందుకే మా అల్లీపూర్ గ్రామంలో ఉన్న స్పోర్ట్స్ క్లబ్ కి వారి పేరు పెట్టి నేటి తరానికి వారు చేసిన కృషిని తెలియజేస్తున్నాము%ొ% ఇప్పటికీ చాలా



తరాల నుండి ఉన్న ఈ స్పోర్ట్స్ క్లబ్ వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ గా మార్చి ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలుస్తుంది%ొ% వారి జయంతి ని మేము ఎన్నటికీ మరవము.. వారు యువతకు చేసిన కృషి ని గౌరవిస్తూ.. నేటి తరానికి తెలియజేయడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది%ొ%అయితే నేడు ఈ జయంతి ఉత్సవాలలో భాగంగా స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు పాల్గొని వారికి ఘనంగా నివాళులు అర్పించారు%ొ%అల్లీపూర్ స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు చాలా రోజుల నుండి ఎన్నో క్రీడలకు అందుబాటులో ఉండి చాలా గ్రామాలకి స్ఫూర్తిని అందించారు%ొ%ఇలాంటి క్రీడాకారులు అల్లీపూర్ వివేకానంద స్పోర్ట్స్ క్లబ్ వారు అన్నింటికి ముందుకు వస్తాము అని అల్లీపూర్ స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు తెలియజేశారు%ొ%ఈ సందర్భంగా అల్లీపూర్ స్పోర్ట్స్ క్లబ్ మిత్రులు పాల్గొన్నారు.

## జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

కొడిమ్యాల,జనవరి 12,(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగ నేపథ్యంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో



ప్రథమ,ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి నగదు బహుమతి,పాల్గొన్న సభ్యులకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై సందీప్,నిర్వాహకులు ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,నాయకులు నారాయణ,పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కోరుట్ల జనవరి 12 ప్రజాజ్యోతి ప్రతినిధి:
కోరుట్ల పట్టణంలో మహాత్మ విద్యానికేతన్ హై స్కూల్ 2011- 12 పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు. ఈరోజు పట్టణ శివారులోని మామిడి తోట లో



ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఇప్పటి స్మృతులను అల్లరి చేష్టలను చిలిపి గుర్తులను చేసుకున్నారు. అలాగే ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ కొట్టే అశోక్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ,జనవరి 12 (ప్రజా జ్యోతి):
చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో మున్సిపల్ కౌన్సిలర్ కొట్టె అశోక్ జన్మదిన వేడుకలను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు



మహేష్, నాయకులు గన్ను సంతోష్ రెడ్డి, ఎం డి రజాక్, బొడిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

చొప్పదండి,జనవరి12(ప్రజా జ్యోతి):
స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా వివేకానంద యూత్ క్లబ్ అద్యక్షులు దండె శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి గా మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మిసాంబయ్య విచ్చేసి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేషారు. స్వామి వివేకానంద చెప్పిన మాటలు అందరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లు నలుమాచు రామక్రిష్ణ, మాదూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్, కొట్టె అశోక్, క్లబ్ కార్యదర్శి వలుస లక్ష్మణ్, కోశాధికారి మంచాల మోహన్, కస్తూరి వెంకటేష్, దూస రాము, గుండ్ల శంకర్, మామిడాల నిరంజన్, సామల రమేష్,గోవులకొండ ప్రదీప్,అంజిబాబు, తెలుకుంట సత్యం తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఇల్లందు, జనవరి 12, ప్రజాజ్యోతి:
ఇల్లందు నుండి మహబూబాబాద్ వెళ్తున్న మార్గ మధ్యలో జెండాల వాగు సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి





చెందిన ఘటన ఆదివారం జరిగింది. ద్విచక్ర వాహనం అతివేగంతో వచ్చి భారీ వాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడు మండలంలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన ఎట్టి నరేష్ గా గుర్తించారు.

## ఫిబ్రవరి11న ప్రారంభమయ్యే రెక్కల రామక్క జాతరను జయప్రదం చేయండి

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జెడ్పిటిసి హనుమంతరావు

ఆళ్ళపల్లి, జనవరి12(ప్రజా జ్యోతి) :
మండల పరిధిలోని మర్కోడు గ్రామంలో రెక్కల రామక్క వేల్పు జాతర సన్నిధిలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులతో ఆదివారం కొమరం రాంబాబు ప్రభుత్వ టీచర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు. తొలుత గర్భగుడిలో కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య, మాజీ జెడ్పిటిసి



హనుమంతరావు, ఏఈఓ లక్ష్మణరావు, సత్యనారాయణ, కొమరం వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఫిబ్రవరి నెల 11 నుండి 15 రోజులపాటుగా రెక్కల రామక్క జాతరను నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి రాష్ట్రాలలోని కొమరం వంశీయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రెక్కల రామక్క ఫిబ్రవరి 11న మండ మెలుగుట, ఒక్క పొద్దుల ఆచారం, నిండు జాతర వనం దేవతను ప్రవేశించడం, మొక్కులు చెల్లించుట, అమ్మవారిని వన ప్రదేశానికి పంపించడం పలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11న జరుగు జాతరలోపు, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో క్షేత్ర పరిశోధన చేసి పుస్తకం రాసి చరిత్ర నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామ్మూర్తి, మాజీ సర్పంచులు శంకర్ నరసింహారావు, అబ్బయ్య, కాంతారావు, నరసింహరావు పిసి రామారావు, రామ్మూర్తి, వెంకటకృష్ణ, లక్ష్మయ్య, రఘుపతి, వెంకటేశ్వర్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు, మానసిక, శరీరక ఆరోగ్యానికి పెంపొందిస్తాయి

పి ఆర్ డి యు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
క్రీడలు మానసిక ,శారీరక, ఉల్లాసన్ని ఉత్సాహాన్ని ,ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు.
సంక్రాంతి పండుగ సందర్భంగా స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఎన్ ఎస్ సి గ్రౌండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్స్ ట్రోఫీ షటిల్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి



బహుమతి ప్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా చిన్న, పెద్ద ఆడ, మగ తేడా లేకుండా అందరూ ఆటల పోటీలలో పాల్గొని ఆటలు ఆడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి పొందిన హుస్సేన్ ,కిన్నర లక్ష్మణ్, రఘు ద్వితీయ బహుమతి పొందిన సుభహాన్, రాజేందర్ ,వహీద్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట కుమార్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, క్రీడాకారులు గోపి, ఉపేందర్, ఆర్టీసీ సంపత్, భాస్కర్, సతీష్, రమేష్ ,చిన్న లక్ష్మణ్ ,మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్ చల్లగుళ్ల కు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం.

సత్తుపల్లి జనవరి12 ప్రజా జ్యోతి.
లయన్ చల్లగుళ్ళ అప్పారావుకు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం అవార్డును, శనివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ వేదికగా జరిగిన కార్యక్రమంలో,ఆయనకు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న



చల్లగుండ్ల అప్పారావు,రెండు తెలుగు రాష్ట్రాలలో,వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిగా గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతి కృష్ణ మాట్లాడుతూ స్వామీజీ ఆదర్శ అయిన త్యాగము,సేవా,మానవసేవే మాధవసేవ,వ్యక్తినిర్మాణ విద్య,భారతీయ సంస్కృతి, పరిరక్షణతో పాటు, సర్వమత సమానత్వం, అన్ని వర్గాలకు ఉచిత గుణాత్మక విద్య,యోగా, సాధన మొదలైన విషయాలను నేటి యువతకు అవగాహన చేసుకుని,తమ జీవితాలలో అనుసరించాలని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అప్పారావు విరివిగా పాల్గొనడం వల్ల అతని గుర్తించి,ఈ పురస్కారాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు. అలాగే సరస్వతి మాత ఉపాసకులు దైవజ్ఞ శర్మ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెగంటి వెంకటరమణ, ప్రఖ్యాతి చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు,తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘ సభ్యులు డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

# మాంజా "మహా" డేంజర్!!

**చైనా మాంజాతో పొంచి ఉన్న ముప్పు**
**మార్కెట్లో విచ్చలవిడిగా అమ్మకాలు**
**ప్రభుత్వం నిషేధించిన ఆగని జోరు**
**ఏటేటా సంక్రాంతికి మాయమవుతున్న పక్షులు**
**మాంజాతో పక్షులతో పాటు మనుషులకు ప్రమాదమే**
**సాదా మాంజానే వాడాలంటున్న నిపుణులు**
**చిన్నారులపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి**
**గాలిపటం ఎగురవేసే క్రమంలో జాగ్రత్తలు మస్ట్**
**చైనా మాంజాను ఉపయోగిస్తే చర్యలు తప్పవంటున్న పోలీసులు**

ఇల్లందు, జనవరి 12, ప్రజాజ్యోతి:
సంక్రాంతి పండుగకు పది రోజుల ముందునుంచే పతంగులు జోరు జోరుగా ఎగరేస్తుంటారు. పండగ కూడా రానే వచ్చింది... కైట్స్ సందడి మొదలైంది.. చిన్నా, పెద్దా అంతా కలిసి పతంగులు ఎగురవేస్తూ చేసే హంగామా అంతా ఇంతా కాదు. పతంగి పైపైకి ఎగురుతుంటే... యువత తెగ ఎంజాయ్ చేస్తుంది. గాలిపటాల్లా గాల్లో తేలిపోతారు. ఇక పక్కవాడి కైట్ ను పేంచ్ వేసి గిలి చేస్తే ఆ కిక్కే వేరంటూ కాలర్ ఎగరేస్తారు. కానీ ఆ పతంగులకు ఉపయోగించే చైనా మాంజా ప్రాణాలను హరిస్తుందన్న విషయం తెలుసుకోవాల్సి ఉంటుంది. రసాయనాలు పూసిన చైనా మాంజాలతో పక్షులతో పాటు మనుషులకు కూడా ముప్పు వాటిల్లుతుంది. సాదా మాంజానే వాడాలని నిపుణులు, ప్రభుత్వం సూచిస్తున్నా..మనం పెడచెవిన పెడతాం. వాటివల్ల జరిగే అనర్థాలు గ్రహించి చైనా మంజాను ఎవరికి వారే స్వయం ప్రకటితంగా నిషేదిస్తే ఈ రంగుల పండుగను మరింత కలర్ ఫుల్ గా మార్చుకోవచ్చు . వీటి విక్రయాలపై జిల్లా పోలీస్ యంత్రాంగం నిఘా ఉంచిన అమ్మకాలు మాత్రం జరుగుతూనే ఉన్నాయి.



### పదిరోజుల ముందు నుంచే పతంగుల సందడి..

సంక్రాంతి పండుగ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది రోజుల ముందు నుండే పతంగుల సందడి మొదలైంది. దీనికి తోడు పాఠశాలలకు సెలవులు రావడం ఓవైపు.... మరోవైపు సంక్రాంతి పండుగ కావడంతో పిల్లలు బాగా ఎంజాయ్ చేస్తుంటారు. పిల్లల ఇష్టాలకు అనుగుణంగా మార్కెట్లో కూడా వివిధ రకాల పతంగులను దుకాణదారులు అందుబాటులో ఉంచారు. డాబాలు, వీధులు, స్టేడియాలు, వివిధ ప్రాంతాల్లో పతంగులను సంతోషంగా ఎగురవేస్తున్నారు. పిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తే మంచిదని పలువురు సూచిస్తున్నారు. బంగ్లాపై ఎగరవేసేటప్పుడు పెద్దల సమక్షంలో ఎగురవేయడం మంచిది. డాబాలపై కాకుండా ఖాళీ ప్రదేశాల్లో ఎగుర వేస్తే ఇంకా మంచిదని పలువురు సూచిస్తున్నారు. గతంలో ఈ పతంగులను ఎగురవేసేందుకు కాటన్ మాంజాను వాడేవారు. కాని ఎగురవేసే సమయంలో కీంచ్ కొట్టి గిలి చేయడం ఓ పోటీతత్వంలా ఏర్పడడంతో గాజులా ఉండే మాంజ దారానికి డిమాండ్ పెరిగింది. దీంతో ప్రస్తుతం మార్కెట్లో ప్రమాదకరమైన చైనా మాంజా రాజ్యమేలుతుంది. రసాయనాలు పూసిన ఈ మాంజాతో మనుషులతో పాటు పక్షులకు కూడా ప్రాణాపాయం కలుగుతుంది.

### చైనాకు పతంగుల పండుగ..

సంక్రాంతి సందర్భంగా చైనాలో తయారవుతున్నప్రమాదభరితమైన మాంజ్యాను స్వదేశంలో గాలిపటాలు ఎగురవేసేందుకు అమితంగా వాడడంతో ఈ దారం వెల్లువలా దిగుమతి అవుతుంది. దీంతో మన దేశంలోని సంక్రాంతి పండుగ చైనాకు ఓ ఆర్థిక పండుగగా మారుతుంది. అయితే ఈ దారం తయారీలో ప్రమాదభరితమైన రసయానాలు వాడడంతో మాంజ్యా తగిలి గాయపడిన బాల బాలికలకు నెలల తరబడి ఆ పుండ్లు మానడం లేదని ఓ సర్వేలో తేలింది. ఈ ప్లాస్టిక్ చైనా దారంలో గాజు ముక్కలను ఇతర రసాయన విషాలను కలుపుతుంటారు. అందువల్ల ఈ దారం కత్తిలాగా మారుతుంది. చైనా మాంజాను ప్లాస్టిక్ దారానికి గాజుపొడి అది తయారు చేయడంతో గాలిపటం ఎగురవేసే వారికి, పక్కనున్న వారి చేతులకు గాయాలవడంతో పాటు చెట్లకు, కరెంటు పోల్స్ కు చిక్కుకోవడంతో మాంజాకు తగిలే పక్షులు, జంతువులు కూడా మృత్యువాత పడుతున్నాయి. అంతేకాదు రోడ్లపై బైకులపై వెళ్లేవారికి గాల్లో వేలాడుతూ వచ్చిన ఈ మాంజాతో గొంతుకలు కట్ అయిన సందర్భాలు కూడా జిల్లాలో చాలానే ఉన్నాయి. దీన్ని గ్రహించిన తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా వాడకాన్ని, అమ్మకాన్ని , నిల్వ ఉంచడాన్ని నిషేధించింది. 2017 జూలైలో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ - ఎన్జీటీ దేశవ్యాప్తంగా చైనా మాంజాను నిషేధించింది. కానీ ప్రతి ఏడాది మకర సంక్రాంతికి



ముందు చైనా మాంజాతో పాటు గాలిపటాలు కూడా చైనా నుండి వస్తూనే ఉన్నాయి. వ్యవస్థలు పూర్తిస్థాయిలో పని చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### సాదా మాంజానే వాడాలి..

పతంగులు ఎగురవేసేటప్పుడు చైనా మాంజాను కాకుండా సాదా మాంజానే వాడాలని నిపుణులు పేర్కొంటున్నారు. సాదా మాంజాతో పక్షులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవంటున్నారు. జీవరాశుల రేపటి శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరూ సాధారణ దారాలతోనే పతంగులు ఎగుర వేయాలన్న వాదన పలువురి నుంచి బలంగా వినిపిస్తుంది. ధర విషయంలోనూ సాధారణ మాంజా చైనా మంజా కంటే తక్కువే. ప్రతీ ఒక్కరూ ఎవరికి వారు స్వతహాగా దీనిని పాటిస్తే రేపటి జీవరాశుల సంక్షేమంతో పాటు ప్రస్తుత ముప్పును కూడా మనం అధిగమించవచ్చు . దీనితో పాటు స్వదేశి తయారీ వాడకాన్ని వినియోగించినవారమవుతాము.

పతంగులు ఎగుర వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు
- పతంగులు ఎగురవేసే చిన్నారులు డాబాల పైన ఎగురవేయవద్దు
- చుట్టూ గొడవలు లేని ఇండ్లపై ఎగరవేయడం మంచిది కాదు
- తప్పనిసరి అయితే పెద్ద సమక్షంలో చుట్టూ గోడలు ఉన్న డాబాలపైనే ఎగురవేయాలి
- కొందరు ఏకంగా రద్దీ ప్రాంతాల్లో గాలిపటాలను ఎగురవేస్తూ ఉంటారు.
-అలా చేయడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కావడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది
- అతి ఎత్తయిన ప్రదేశాల్లో పతంగులు ఎగురవేయడం మానుకోవాలి.
- పతంగులు తెగిపోయినప్పుడు చిన్నారులు వాటికోసం పరుగులు తీసే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి.
- పతంగులను ఉపయోగించే దారం, మాంజాను సీసం వివిధ రసాయనాల రంగులతో తయారు చేయడంతో కోసుకునే అవకాశం ఎక్కువగా ఉంది.
- దారం తెగి విద్యుత్ తీగలు, చెట్టు కొమ్మలకు గాని చుట్టుకున్నప్పుడు వాటిని తీసే సాహసం చేయవద్దు
- దగ్గర లోని ఖాళీ ప్రదేశాలు మైదానాలను ఎంచుకొని ఎగురవేస్తే పండుగ మరింత ఆనందంగా ఉంటుంది.
- పతంగులను ఎగురవేసేటప్పుడు చిన్నారులను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి.
- అత్యంత ప్రమాదకరమైన చైనా మాంజాలను ఉపయోగించి పతంగులను ఎగుర వేయరాదు.

### చైనా మాంజా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు ఇల్లందు సిఐ . బత్తుల సత్యనారాయణ



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గాలిపటాలు ఎగురవేసేందుకు చైనా మాంజాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. గాలిపటాలు విక్రయాలు జరిపే వారు వాటిని నిలిపివేయాలి. ప్రభుత్వం చైనా మాంజాల విక్రయాలను నిషేదించడం జరిగింది. చైనా మాంజా వల్ల ప్రజల ప్రాణాలు, పక్షులకు హాని జరిగే ప్రమాదం ఉంది. ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలి. చిన్నారులు, యువత గాలిపటాలు ఎగురవేసేందుకు డాబాలు ఎక్కే క్రమంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి.

## అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దు

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హెచ్చరిక

జూలూరుపాడు, జనవరి 12 (ప్రజా జ్యోతి) :
జూలూరుపాడులో సబ్ మార్కెట్ యార్డ్ సమస్యలతో ఉన్న విషయం విధితమే అటు బయ్యర్లకు ఇటు హమాలీలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆదివారం బయ్యర్లు ఎమ్మెల్యే రామదాసు నాయక్ కు వివరించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజుల క్రితం కొందరు మార్కెట్ యార్డ్ కి వచ్చి ప్రతి కొనుగోలు చేయవద్దని ఇక్కడ కొన్ని చట్టాలు ఉన్నాయని విద్యుత్ సౌకర్యం ఎట్లా కల్పించారు అనే విషయాలపై ప్రశ్నిస్తున్నారని, ఆ సమయంలోనే యార్డుకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అటు బయ్యర్లు ఇటు హమాలీలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే రామదాసు నాయక్ బయర్ల ఎదుట విద్యుత్ అధికారులతో మాట్లాడి విద్యుత్తును పునరుద్ధరించాలని ఆదేశించారు. బయ్యర్లు, హమాలీలు వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకి సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1/70యాక్ట్ ను అడ్డుపెట్టుకొని ఎవరు ప్రవర్తించరాదని అభివృద్ధి జరగడమే ముఖ్యమని అన్నారు. కొందరు కుల సంఘాల పేరుతో అటు బయ్యర్లను విద్యుత్ అధికారులను ఇబ్బందులు పెట్టకూడదని గిరిజనులు, గిరిజనేతరులు అనే భావన తీసుకురావాల్సిన అవసరం లేదని ఇందిరమ్మ రాజ్యంలో అందరూ కలిసిమెలసి వ్యవహరించాలని అన్నారు. జూలూరుపాడు లో పూర్తి శాశ్వత మార్కెట్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నానని, త్వరలోనే ప్రతి మార్కెట్ యార్డును అందుబాటులోకి తీసుకువస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోపక్క వందలాది మంది హమాలీలు మార్కెట్



యార్డుని నమ్ముకొని పని చేస్తున్నారని వారందరి భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, దుద్దుకూరు మధుసూదన్ రావు, బయ్యర్లు అన్వర్, తొండెపు నవీన్, పెండ్యాల రాము, హమాలీల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రియాంక గాంధీ వాద్ర జన్మదిన వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి
ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం



జరిగినది.ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీ వాద్రా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లతో కలిసి మాట్లాడుతూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ లోక్ సభ సభ్యురాలు, మన ప్రియతమ నేత ప్రియాంక గాంధీ వాద్రా కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఈ దేశానికి ఎంత అవసరమని తన అన్న రాహుల్ గాంధీ తో భారత్ జోడో యాత్ర, భారత్ న్యాయ యాత్రతో దేశం అంతా పర్యటించి ప్రజా సమస్యలపై ఉక్కు పాదం మోపిన ముందుచూపు ఉన్న నాయకత్వం కలిగిన నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ని పార్లమెంట్ సభ్యులుగా సభలో అధికారపక్ష పార్టీని ప్రశ్నల వర్షంతో ఇరుకులు పెట్టే విధానం ప్రజలకు అది చాలా అవసరమని అట్లాంటి నాయకత్వం కలిగిన నాయకురాలు ఈరోజు మన పార్లమెంట్లో ఉండటం మన దేశ ప్రజలకు అంత అవసరమని ముందు ముందు ఇంకా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి చేదోడు వాదోడుగా ఉండి మరిన్ని సేవలు అందించాలని వారు ఉన్నతమైన స్థాయిలో మరెన్నో పదవులు చేపట్టాలని కోరుకుంటున్నాను..
ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ కాంప్ ఆఫీసు ఇన్చార్జి కొప్పుల చంద్రశేఖర్,మహిళా, ఐ ఎన్ టి యు సి ,సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతిచంద్రం, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,మద్దినేని రమేష్, మాజి ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా ఓబీసీ సెల్ ఉపా గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యానారాయణ,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, బెజ్జం గంగాధర్,నగర కాంగ్రెస్ నాయకులు తూములూరి లక్ష్మీనరసింహారావు,కల్వకుంట్ల గోపాల్,బండి నాగేశ్వరరావు, భిక్షపతి రాథోడ్,సురేష్ నాయక్,న్యాకారపు వేంకటేశ్వరరావు, బోజేడ్ల సత్యనారాయణ,బచ్చలికూర నాగరాజు,కందుల శ్రీను, బడేమియా,జాని,పాషా, భవాని, రమాదేవి, చల్లా ప్రతీభరెడ్డి,జ్యోతి,చంద్రకళ, శ్రీలేఖ,లక్ష్మి, సమీరా,శ్రీశైలం, సాదే శంకర్, ఆలె సాయి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కూడార్రై మహెూత్సవం.

సత్తుపల్లి జనవరి12 ప్రజా జ్యోతి.
మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గల సీతారామచంద్రస్వామి వారి ఆలయంలోకూడార్రై మహెూత్సవాన్ని,ప్రముఖ ప్రవచనకర్త ఉపన్యాసరత్న



శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య ఆధ్వర్యంలో శనివారం రాత్రి కూడాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భక్తులందరూ కూడా శ్రద్ధగా పగలంతా ఉపవాసం ఉండి,రాత్రికి ఆనాడు గోదామ్మ తల్లి సుందర బాహు స్వామికి మొక్కిన మ్రొక్కును చేర్చకుండానే స్వామి లో ఐక్యమైందని,మూడు వేల సంవత్సరాలు గడిచిన తరువాత వచ్చినటువంటి భగవద్ రామానుజాచార్య స్వామి చరిత్ర చదివి గోదాదేవి మ్రొక్కింది అని, తెలుసుకొని ఆమె తరఫున భగవద్ రామానుజాచార్య స్వామి108 గంగాలములతో దివ్య పాయస నివేదన సుందర బాబు స్వామికి సమర్పించారని,ఈ రోజున మనమందరం మన అమ్మ గోదాదేవి తరఫున పెరుమాళ్ళకి 108 గంగాలముల తో పాయసాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్నామని తెలిపారు. ప్రేమ ఉన్నవారు ఈ రోజా,ఆ రోజా అది కాకుండా ఎప్పుడైనా,మన పెద్దల,యొక్క కోరికలు నెరవేర్చుట మన బాధ్యత అని,గోదాదేవి మనకు చేసిన ఉపకారాన్ని తలుచుకుని ఆ తల్లిన మ్రొక్కులు మనం తీర్చుట కనీసం మన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు పుల్లారెడ్డి,వసంత లక్ష్మి, భీమిరెడ్డి నరసింహారెడ్డి,గొర్ల శ్రీనివాసరెడ్డి,చింతల వెంకటరామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి కృష్ణస్వామి,రామారావు బాబురావు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తల్లాడలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

తల్లాడ, జనవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్):
తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. ఆనాటి గురువులు, పూర్వ



విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఆనాటి గురువులను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అందరూ కలిసి భోజనాలు చేసి రోజంతా సరదాగా గడిపారు. కార్యక్రమంలో ఆనాటి హెచ్ఎం హేమలత, రామకృష్ణంరాజు, పూర్వ విద్యార్థుల పాల్గొన్నారు.

## కేటీఆర్ కు తాను క్లీన్ చిట్ ఇవ్వలేదు

మొదటిపేజీ తరువాయి..

దానం నాగేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అదేసమయంలో ఈ రేస్ లో అవినీతి జరగలేదని తాను చెప్పడంలేదని, మాజీ మంత్రి కేటీఆర్ కు తానేమీ క్లీన్ చిట్ ఇవ్వలేదనే విషయం గుర్తించాలని చెప్పారు. తాను ఏం మాట్లాడినా సంచలనమే అవుతోందని అన్నారు. హైడ్రాతో కాంగ్రెస్ ప్రభుత్వానికి డ్యామేజ్ జరిగిందనేది వాస్తవమని వివరించారు. హైడ్రా విషయంలో పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని, ఈ విషయంలో తన అభిప్రాయం మారదని చెప్పారు. తాను ఓ ఫైటర్ అని, ఉప ఎన్నికలకు భయపడనని తేల్చిచెప్పారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మూసీ వ్యవహారంపై కంటి తుడుపు చర్యలుగా బీజేపీ నేతలు ఒక్కరోజు నిద్ర చేశారని, అక్కడికి వెళ్లే ముందే ఏసీలు పెట్టించుకున్నారని విమర్శించారు. స్థానికులు చేసిన జొన్న రొట్టెలు కాకుండా కిషన్ రెడ్డి బయటి నుంచి ఇడ్లీలు తెప్పించుకుని తిన్నారని ఆరోపించారు. ఓ ఇంటర్వ్యూలో హైడ్రాపై తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి వీడియోలో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని దానం నాగేందర్ మండిపడ్డారు. ఫార్ములా కార్ రేస్ నిర్వహించేందుకు అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ తనను కూడా సలహా అడిగారని దానం నాగేందర్ చెప్పారు. ఈ కార్ రేస్ వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరుగుతుందని తన అభిప్రాయం చెప్పానని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారానికి సంబంధించి కోర్టులో కేసు నడుస్తున్నందున ఎక్కువగా మాట్లాడబోనని వివరించారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని, రైతు రుణ భరోసా అమలు చేసిన రోజు సంబరాలు జరపాల్సిందని దానం అభిప్రాయపడ్డారు.

## భూముల్లో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా భూభారతి

మొదటిపేజీ తరువాయి..

విధివిధానాలు రూపొందించే పనులో అధికారులు నిమగ్నమయ్యారన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఫిబ్రవరిలో భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని అన్నారు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగా తప్పులు జరగకుండా సమగ్రమైన, రైతులకు మేలుచేకూర్చే కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ భూముల కబ్జాపై భూభారతి ద్వారా ఫిర్యాదు చేసే అవకాశముందని మంత్రి అన్నారు. ఫార్ములా ఈ కార్ కేసు వ్యవహారంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని మంత్రి పొంగులేటి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అంటున్నారని అలా అనుకుంటే కేటీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. దీని విషయంలో ఏసీబీ విచారణ చేపట్టిన తర్వాత చర్యలు తీసుకుంటుందన్నారు. కర్ణాటకలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తూ భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామని తెలిపారు.

## ఢిల్లీలో ముక్కోణపు సిరీస్..!

:దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్టేటీవ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హెూంమంత్రి కట్జూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి ఆమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులుతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకి 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యదికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది. అయితే 2025 ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది వీడని చిక్కుముడిగా మిగిలిపోయింది. ఎందుకుంటే ఇప్పుడు 2024 గత రెండేళ్లుగా ఆప్‌పార్టీకి అవినీతి మరకలు అంటుకొని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోపాటు హెూంమంత్రి కూడా జైలు ఊసలు లెక్కించారు. ఇంకా ఆ కేసుపై విచారణ కూడా నడుస్తునే ఉంది. అందుకే ఈ ఎన్నికలు ఆప్‌పార్టీకి చాలా కీలకంగా మారాయి. ఒకవేళ ఈ ఎన్నికల్లో ఓడిపోతే బీజేపీ నుంచి మరింత ఒత్తిడి పెరిగి ఇంకా అనేక కేసులు బనాయించే అవకాశం ఉంది. ఇక బీజేపీకి విషయానికొస్తే అసెంబ్లీ ఎన్నికలు జరిగిన సమయాల్లో కేవలం ఒకేసారి ఒక్కసారి అధికారంలోకి రావటం, ఢిల్లీ దేశ రాజధాని కావడం దానికి పరువు ప్రతిష్టకు సవాల్‌గా మారింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి రాకున్నా అటు ఆప్ పార్టీని, బీజేపీ ఓట్ల పరంగా ఏ మేరకు దెబ్బతిస్తుందో వేచి చూడాలి. అయితే 2024 జరిగిన లోక్‌సభ ఫలితాలను బట్టి చూస్తే 52 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ ఆధిక్యంలో ఉండగా, 10 స్థానాల్లోనే ఆప్‌పార్టీ ఆధిక్యత కనపిస్తుంది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

భద్రతాబలగాలు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనా స్థలంలో ఐదు మృతదేహాలతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. మృతుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు జరిగిన వివిధ ఎన్‌కౌంటర్‌లలో 14 మంది మావోయిస్టులు మృతిచెందారని తెలిపారు. అటు నారాయణ్ పూర్ జిల్లాలో కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలు సోన్ పూర్ పీఎస్ పరిధి హిర్గేనార్ అటవీ ప్రాంతంలో ఆయుధాల భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## రణరంగంగా మారిన భువనగిరి

మొదటిపేజీ తరువాయి..

మొహరించిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే ను అతడి అనుచరులను,కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ రెడ్డి



సంస్మరణ సభకు విగ్రహ ఆవిష్కరణ ను వెళ్తానన్న పోలీసులతో అక్రమంగా అరెస్ట్ చేసి ప్రభుత్వం జైల్లో పెట్టించడం సిగ్గు చేటైనా



విషయమని అన్నారు.కాంగ్రెస్ ఆటలు ఇక సాగవని భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని కల్లి బొల్లి మాటలు చెప్పి,గెలిచిన గెలిచిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేడు,బి ఆర్ ఎస్ పార్టీ తరఫున అభివృద్ధి పై ప్రశ్నించినందుకు దాడులు చేయిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నాడని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ లో ఇది చీకటి రోజుగా మిగిలిపోతుందని భువనగిరి నియోజకవర్గం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ రెడ్డి ఇక కాస్కో అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ప్రజాస్వామ్యం లో ప్రతి ఒక్కరికి నిరసన తెలపడానికి హక్కు ఉందని అటువంటి హక్కును కాలరాసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు.ఇకపై దాడులు చేస్తే ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ 6గ్యారంటీ లపై ప్రశ్నించడానికి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ప్రెస్ మీట్ నిర్వహించుకోగ అక్కడికి,యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులను కార్యకర్తలను పంపించి దాడులు చేయించడం ఎమ్మెల్యే అసమర్థత కు నిదర్శనమని అన్నారు. ఇకపై దాడులు నీకు దమ్ము ఉంటే భువనగిరి నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేసి చూపట్టాలని డిమాండ్ చేసారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేసి మునుపెన్నడూ లేని విధంగా పోలీస్ పహారాన్ని పెట్టి భువనగిరి పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని.జరగరాని సంఘటన ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత కుంభం అనిల్ కుమార్ రెడ్డి వహించాలని అన్నారు. దాడులు చేయడం కరెక్ట్ కాదని చెప్పాల్సింది పోయి ఇంకా దాడులు చేయండి అని



సమర్థించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.. ఇకనైనా దాడులు ఆపకపోతే ప్రతి దాడులకు దిగుతామని తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర



నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయాలకుపాల్పడుతోందని భువనగిరి చరిత్రలోనే ఎన్నడు జరగని విధంగా ఎమర్జెన్సీని తలపించేలా గుర్రాలపై కవాతు నిర్వహించి భువనగిరి పట్టణ భయ భ్రాంతులకు గురి చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఖబర్దార్ గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భువనగిరి పట్టణంలో పోలీసుల పహారా పెట్టించి పోలీసుల మధ్యలో తిరుగుతూ రాక్షసానందం పొందుతున్నాడని ఘాటుగా విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల,కార్యకర్తల జోలికి వస్తే నేటి నుండి దాడులకు ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు.

## మంత్రుల సమక్షంలోనే రచ్చరచ్చ..

మొదటిపేజీ తరువాయి..

సైతం ఆక్షేపించారు. కౌశిక్ రెడ్డి తీరును కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తప్పుబట్టారు. ఏదో రకంగా గొడవ చేయాలనే ఉద్దేశంతో కౌశిక్ రెడ్డి ఇలా చేశారన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయరమణారావు. చాలా మంది నాయకులు గతంలో పార్టీలు మారారని.. కౌశిక్ రెడ్డి కూడా కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లిన నాయకుడేన్నారు. ఆయన తీరును ప్రజలు గమనిస్తున్నారని.. హుజూరాబాద్ ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారన్నారు. కౌశిక్ రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు మరో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ..ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై మండిపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. కౌశిక్ రెడ్డి ఒక రౌడీ, గుండాలాగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ఆయన ఇలాగే ప్రవర్తిస్తే గుడ్డులూడదీసి కొట్టే రోజు వస్తుందని హెచ్చరించారు.కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించారు మంత్రి



ఉత్తమ్ కుమార్ రెడ్డి. తాను ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని.. కానీ ఓ ఎమ్మెల్యే ఈ రకంగా వ్యవహరించడం ఎప్పుడూ చూడలేదన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. మరోవైపు కౌశిక్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ నాయకత్వం స్పందించాలని డిమాండ్ చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్.. తనను ఏ పార్టీ అని ప్రశ్నించే హక్కు కౌశిక్ రెడ్డికి, బీఆర్ఎస్‌కు లేదన్నారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీ గతంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుందని తెలిపారు.మొత్తానికి కొంతకాలంగా తనదైన దూకుడు స్వభావంతో వార్తల్లో నిలుస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో జరిగిన గొడవ ద్వారా మరోసారి పొలిటికల్‌గా హాట్ టాపిక్ అయ్యారు. మరి కౌశిక్ రెడ్డి వ్యవహారంపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

## సాధన చేయు నరుడా సాధ్యం కానిది ఏది లేదు.

- యువత మంచి మార్గంలో నడవాలి.
- ప్రభుత్వ ఉద్యోగమే ఉద్యోగం కాదు ప్రవేట్ రంగంలో పనిచేయడం ఉద్యోగమే.
- యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.
- ధర్మాన్ని స్థాపించాలంటే ఒక అబద్ధం ఆడిన పర్వాలేదు.
- తల్లిదండ్రుల నడవడిక బాగుంటే పిల్లల నడవడిక బాగుంటుంది.
- సాధన వల్ల అన్ని సాధ్యమే.
- జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైదుపల్లి హనుమంత్ రెడ్డి.

ధారూర్ జనవరి 12(ప్రజా జ్యోతి)
సాధన చేయు నరుడా సాధ్యం కానిది ఏది లేదు.యువత మంచి మార్గంలో నడవాలి ప్రభుత్వ ఉద్యోగమే కాదు ఉద్యోగం ప్రవేటు రంగంలో పనిచేయడం కూడా ఉద్యోగమే అని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ధర్మాన్ని స్థాపించాలంటే ఒక అబద్ధం ఆడిన పరవాలేదని తల్లిదండ్రుల నడవాడిక బాగుంటే పిల్లల నడవడికలు బాగుంటాయని సాధన చేయడం వల్ల అన్ని సాధ్యమే అని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైదుపల్లి హనుమంత్ రెడ్డి అన్నారు.ఆదివారం నాడు మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో 162 వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి మాల వేశారు.అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగామాట్లాడుతూ.....యువత స్వామి వివేకానందుడి బాటలో నడవాలి.భారతదేశ



సాంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన స్వామి వివేకానందుడి బాటలో యువత ముందుకు సాగాలని లేవండి మేల్కోండి..గమ్యం చేరేవరకూ ఆగకండి.ప్రపంచంలోని యువతకు స్వామి వివేకానంద ఇచ్చిన మహెూన్నతమైన సందేశం ఇది.అనేక రకాల వైఫల్యాలు, వైకల్యాల నడుమ బందీ అయిన జీవితాన్ని సమున్నతమైన లక్ష్యం, ఆశయం దిశగా ముందుకు నడిపించేందుకు యువతకు ఆయన ఒకే ఒక ఆయుధాన్ని అందజేశాడు.అదే ధైర్యం.. సాహసం..నిస్వార్థంగా నిర్భయంగా జీవించడం.భయపడకుండా బతకడమే దైవత్వమని చెప్పారు.తమను తాము తెలుసుకోవడం ద్వారా మాత్రమే ఆ దైవత్వాన్ని ఆవిష్కరించడం సాధ్యమవుతుంది.గొర్రెల గుంపులో పెరిగితే సింహమైనా సరే తన సహజ లక్షణమైన ధీరత్వాన్ని కోల్పోతుంది.పిరికితనంతో బతుకుతుందని తమ నిజస్వరూపాన్ని మరిచిపోతే యువత కూడా అలాగే భీరువులా బతకాల్సి వస్తుంది అని అన్నారు. జననీ జన్మ భూమిశ్చ - స్వర్గాదపి గరీయసీ''లక్ష్మణా!లంకా నగరం స్వర్ణమయమై శోభించినా, నన్నాకర్షించుట లేదు.అది మన మాతృభూమి కాదు.''జనని,జన్మభూమీ స్వర్గము కంటె ప్రియమైనవి కదా!'' గ్రామము మనకేమి చేసిందని కాకుండా మనం ఏం చేస్తున్నామనేదే ముఖ్యమని మార్పు మన అని పదం మరచి నా తోటి మార్పు ప్రారంభించాలని ఎవరో వస్తారు ఏం చేస్తారో అని కాకుండా ఆశయం లేనోడు బీదవాడు పదును పెట్టి ప్రయత్నం చేసి చూడు జీవితం ఎలా ఉంటుందో అని అన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు లోను కాకూడదని డాక్టర్ చేతిలో కత్తిలా తయారు కావాలని అన్నారు.162 వ వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని గ్రామంలో కబడ్డీ పోటీలు గత ఐదు రోజులుగా నిర్వహించడంతోపాటు మహిళలకు రంగోలి కార్యక్రమం వివేకానందుని విగ్రహ సమీపంలో నిర్వహించారు.కబడ్డీ పోటీలలో వివిధ గ్రామాల నుండి 10 జట్టులు పోటీ పడగా అందులో మొదటి విజేతగా మండల పరిధిలోని రాంపూర్ తాండ జట్టు నిలిచింది రెండవ ధారూర్ జట్టు నిలిచాయి.మొదటి బహుమతి 5000 రూపాయలు రెండవ బహుమతి 2000 రూపాయలు ట్రోఫీ అందజేశారు.గ్రామం నుండి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సేవ కార్యక్రమాలు చేసిన వారికి ముఖ్య అతిథులు చేతులు మీదుగా శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది వివేకానంద జయంతి సందర్భంగా గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 22 మంది యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ అధ్యక్షులు కే.వేణుగోపాల్ రెడ్డి. వికారాబాద్ రూరల్ సీఐ రఘు రాములు.ధారూర్ ఎస్ఐ పి. వేణుగోపాల్ గౌడ్.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాల్ మొహమ్మద్.రిటైర్డ్ ఎస్ఐ శివకుమార్.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ప్రభు లింగం. మండల ఎంపిటిసిల పోరం మాజీ అధ్యక్షులు బసప్ప.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి. దొంగ్రంపల్లి బసవరాజ్.బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కానేంగారి అనంతయ్య. గ్రామ అధ్యక్షులు వెంకటేశం. వివేకానంద కమిటీ గౌరవ అధ్యక్షులు వగ్గని శ్రీశైలం.అధ్యక్షులు బి. మణికంఠ రెడ్డి.కమిటీ సభ్యులు కానేంగారి శ్రీనివాస్.నరేష్. వీరన్న.నరేష్. నాగరాజు.వీరు. నవీన్.చారి.మహేష్.ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు

### ప్రభుత్వ పథకాలు చరిత్రలో నిలిచిపోతున్నాయి... అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తాం...
### వచ్చే నెల నుండి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్నబియ్యాన్ని అందజేస్తాము
### కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో,జనవరి 12, (ప్రజాజ్యోతి)
రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక, సమీక్ష



సమావేశం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని తెలిపారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలు మునుపెన్నడూ చూడలేదని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయానికి యోగ్యమైన భూమికి పంట వేసినా, వేయకపోయినా సంవత్సరానికి రూ.12000 రైతు భరోసా ఇవ్వనున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ. 7500 కోట్ల రైతు భరోసా సొమ్ము రైతుల అకౌంట్లో వేసామని తెలిపారు. రైతు భరోసా పథకం అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీ వేసి అన్ని జిల్లాలు పర్యటించి రైతు భరోసా విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రోడ్లు, రియల్ ఎస్టేట్ స్థలాలు, సాగుకు యోగ్యంలేని భూములకు రైతు భరోసా ఇవ్వబోమని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12,000 ఇస్తామని తెలిపారు. వ్యవసాయ కూలీలు గత సంవత్సరంలో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీ పథకం పని చేసి ఉండాలని తెలిపారు. వ్యవసాయ కూలీలకు ఈ స్థాయిలో ఆర్థిక సాయం స్వతంత్ర భారత చరిత్రలో ఎన్నడూ, ఎక్కడా అందలేదని వివరించారు.పది సంవత్సరాలపాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వడానికి ముందుకు వెళ్లలేదని అన్నారు. తెలంగాణలో గత ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు 90 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఉండేవని, అధికారంలోకి వచ్చాక కేవలం 4 9వేల కొత్త కార్డులు మాత్రమే ఇచ్చారని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామని, ఇంతమంది అర్హులు అయితే అంతమందికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. కొత్తగా కుటుంబ సభ్యులను కూడా రేషన్ కార్డులలో చేరుస్తామని అన్నారు. ఈనెల 26 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ మొదలవుతుందని తెలిపారు.తినడానికి యోగ్యం లేని బియ్యాన్ని ఇవ్వడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల రేషన్ బియ్యం పంపిణీలో విప్లవాత్మక మార్పును తీసుకొస్తున్నామని తెలిపారు. వచ్చే నెల నుండి రేషన్ కార్డు ద్వారా 6 కిలోల సన్నబియ్యాన్ని అందజేస్తామని వివరించారు.

రూ. 22,500 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. మొదటగా ఇంటి స్థలం ఉండి ఇండ్లు లేనివారికి ఈ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్లు మంజూరు చేయబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మధ్యలో వదిలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీరు వాడకుండానే



రాష్ట్రవ్యాప్తంగా ఈ వానాకాలంలో 66.7 లక్షల ఎకరాల్లో 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందన్నారు. ఎటువంటి కటింగు, కోత లేకుండా పౌరసరఫరాల శాఖ ద్వారా విజయవంతంగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని వివరించారు. దొడ్డు వడ్లు విక్రయించిన రైతులకు మూడు రోజుల్లోనే ధాన్యం సొమ్ము చెల్లించామని తెలిపారు. సన్న వడ్లకు మరో రూ. 500 బోనస్ అందజేశామని వివరించారు.

ఏడాది కాలంలో 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రొండ్లవాగు, పత్తిపాక, పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. నీటి లభ్యత ఉన్న ఏ సాగునీటి పథకాన్ని అయినా ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి పథకాలు అందేలా చూస్తామని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఎటువంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేస్తామని వివరించారు. పథకాల అమలుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశం లో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీలు టీ.జీవన్ రెడ్డి, టీ.భాను ప్రసాదరావు, ఎల్.రమణ ఎమ్మెల్యేలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గంగుల కమలాకర్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, పాడి కౌశిక్ రెడ్డి, విజయ రమణారావు, మక్కాన్ సింగ్, సంజయ్ కుమార్, కరీంనగర్ నగర మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్, పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, అరుణ శ్రీ, అఖిల్ మహజన్, లక్ష్మీ కిరణ్, అబ్దుల్ అజీజ్, భీమా నాయక్, వేణు, బి.ఎస్.లత పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967